www.prajadarbar.net

31 YEARS

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు

ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040 - 27201814, 9440391525
Email: prajadarbar94@gmail.com

సంపుటి : 31, సంచిక : 287 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | THURSDAY, 29 JANUARY 2026 | పేజీలు : 12+8, వెల : రూ.4.00

# గద్దెలకు అమ్మవార్లు చేరుకునే సమయం ఆసన్నం



- మేడారం జాతరలో జనసందడి
- గద్దెలకు అమ్మవార్లు చేరుకునే సమయం ఆసన్నం
- భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం
- తక్కువ సమయంలో దర్శనం
- క్యూ లైన్ ఇబ్బందులు లేవు
- జాతర ఏర్పాట్లు అభినందనీయం: భక్తుల హర్షం

## మేడారంలో ఫస్ట్ రెస్పాండర్ 108 బైక్ అంబులెన్స్‌లు

### భక్తుల భద్రతకు 40 మొబైల్ అంబులెన్స్‌ల ఏర్పాటు

ములుగు, ప్రజాదర్బార్ :

శ్రీ సమ్మక్క-సారలమ్మ మేడారం మహాజాతర సందర్భంగా భక్తులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఫస్ట్ రెస్పాండర్ 108 బైక్ అంబులెన్స్ సేవలను విస్తృతంగా ఏర్పాటు చేసింది. ÷ిడారం జాతర ప్రాంతమంతటా మొత్తం 40 ఫస్ట్ రెస్పాండర్ 108 బైక్ అంబులెన్స్‌లను వివిధ కీలక ప్రాంతాల్లో మోహరించారు. భారీ రద్దీ ఉన్న ప్రాంతాల్లోనూ వేగంగా చేరుకుని వైద్య సహాయం అందించేందుకు వీలుగా ఈ బైక్ అంబులెన్స్‌లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ మొబైల్ 108 సేవల ద్వారా జ్వరం, తలనొప్పి, వాంతులు, అలసట వంటి స్వల్ప ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న భక్తులకు తక్షణ ఫస్ట్ ఎయిడ్‌తో పాటు అవసరమైన ప్రాథమిక మందులు అందిస్తున్నారు. అలాగే, పరిస్థితి విషమంగా ఉన్న సందర్భాల్లో భక్తులను వెంటనే సమీప ఆసుపత్రులకు తరలించే ఏర్పాట్లు కూడా చేసినట్లు తెలిపారు. జాతర కాలమంతా ఈ సేవలు నిరంతరంగా అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. భక్తుల భద్రత, ఆరోగ్య పరిరక్షణెలి లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పగడ్బందీ చర్యలు చేపట్టింది.

ములుగు, ప్రజాదర్బార్ :

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క - సారలమ్మ మహా జాతర మొదలయ్యింది. లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. సాయంత్రం కన్నెపల్లి నుంచి సారలమ్మ అమ్మవారు మేడారం గద్దెపైకి రానున్నారు. కన్నెపల్లిలోని సారలమ్మ మందిరంలో కోయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం భారీ భద్రత మధ్య సారలమ్మ గద్దెకు చేరుకుంటారు. గోవింద రాజు, పగిడిద్ద రాజులు కూడా గద్దెలకు చేరుకుంటారు. అలాగే గురువారం సాయంత్రం చిలకలగుట్ట నుంచి సమ్మక్క అమ్మవారు గద్దెపైకి వస్తారు. సమ్మక్క రాకతో జాతర పరిపూర్ణం కానుంది. మరుసటి రోజు అనగా శుక్రవారం(జనవరి 30) భక్తులు సమ్మక్క - సారలమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. చివరి రోజైన శనివారంసాయంత్రం సమ్మక్క, సారలమ్మ, గోవింద రాజు, పగిడిద్ద రాజులు వన ప్రవేశం చేస్తారు. దీంతో జాతర పరిపూర్ణంగా ముగుస్తుంది. మేడారం మహా జాతర తెలంగాణ సంస్కృతి, గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. మేడారంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి, వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నారు భక్తులు. జనాల గుడారాలతో మేడారం కిటకిటలాడుతోంది. భక్తులు బెల్లం(బంగారం) సమర్పిస్తూ ఆచారాలు పాటిస్తున్నారు. మహాజాతరకు ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా. ప్రభుత్వం తాజాగా గ్దదెలను పునర్నిర్మాణం చేసింది. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రవాణా, నీరు, వైద్యం, భద్రతా ఏర్పాట్లు చేశారు. మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ప్రారంభం కావడంతో ములుగు జిల్లాలోని అడవులన్నీ భక్తజనసంద్రంగా మారాయి. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండగగా పేరొందిన ఈ జాతరలో అత్యంత కీలకమైన ఘట్టం జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించడం. సారలమ్మ గద్దెపైకి వస్తున్న తరుణంలో వేలాది మంది భక్తులు జంపన్న వాగు

మిగతా 2లో

## ఆదివాసలు అస్తిత్వం దెబ్బతినకుండా మార్పులు : సీతక్క




సమక్క సారలమ్మ జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క) అన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లో బుధవారం జాతరను ప్రెస్ కవరేజ్ చేస్తున్న వివిధ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టు లకు, మీడియా ప్రతినిధులకు మంత్రి సీతక్క టీ షర్ట్ లను పంపిణీ చేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తుల కొంగు బంగారంమైన సమక్క సారలమ్మ జాతర కు భక్తుల రాక విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు.

# మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం



### విమాన ప్రమాదంతో డిప్యూటి సిఎం అజిత్ పవార్ దుర్మరణం

### పవార్‌తో పాటు ఇద్దరు సహాయకులు, ఇద్దరు పైలెట్లు మృతి

ముంబై, ప్రజాదర్బార్ :

మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాద ఘటన చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ అనంతరావు పవార్ బుధవారం బారామతి దగ్గర చార్టర్డ్ విమానం కూలిపోవడంతో దుర్మరణం చెందారు. ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉదయం 8:45 గంటల సమయంలో క్రాష్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అజిత్ పవార్ వయసు 66 సంవత్సరాలు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తోన్న విమానం బారామతిలో ల్యాండ్ అయ్యే సమయంలో కుప్పకూలినట్టు తెలుస్తోంది. కూలిన వెంటనే విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో విమానం రెండు ముక్కలైంది. అందులోని వారంత కాలి బూడిదయ్యారు. అజిత్ పవార్.. బారామతిలో బహిరంగ సభకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయి అగ్నికి ఆహుతైన విమానంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోపాటు, మరో ఇద్దరు సిబ్బంది ఒక పీఎస్ఓ, ఒక సహాయకుడు మరో ఇద్దరు పైలట్, కో-పైలట్ మొత్తం ఐదుగురు ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడలేదని డీజీసీఏ అధికారికంగా ప్రకటించింది.

# దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్




### రూ.100 కోట్లతో అత్యాధునిక పరికరాలు

### రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ శిక్షణా కేంద్రం

### క్షేత్రస్థాయి వరకు అడ్వాన్స్‌డ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు

### రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, ప్రజాదర్బార్ :

ప్రకృతి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంతవరకూ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా రాష్ట్రంలో ప్రకృతి విపత్తుల నిర్వహణా సంస్థ విభాగాన్ని బలోపేతం చేసి దేశానికి ఒక రోల్ మోడల్‌గా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా వంద కోట్ల రూపాయిలతో అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి బుధవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, ÷ర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో సమావేశం నిర్వహించి ఎలాంటి పరికరాలను కొనుగోలు చేయాలన్న విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి ఖచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్‌టైమ్ మానిటరింగ్ సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్లు, శాటిలైట్ ఆధారిత కమ్యూనికేషన్, ఆధునిక రెస్క్యూ పరికరాలు, అత్యాధునిక / సెర్చ్ ఆపరేషన్ల సాంకేతికతను రెవెన్యూ విపత్తు నిర్వహణ విభాగాలకు

తరువాయి 2లో..

# బోధనలో నాణ్యత పెరగాలి

### ప్రతి విద్యాసంస్థలో మెరుగైన బోధన

### విద్యాశాఖ పై ఉన్నతాధికారులతో సిఎస్ సమీక్ష



హైదరాబాద్, ప్రజాదర్బార్ :

ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థలలో బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాల స్థాయి వరకు ప్రతి విద్యా సంస్థలోను మెరుగైన బోధన సాగాలని, విద్యా బోధనలలో నాణ్యత ప్రమాణాలు పెంచే దిశగా కార్యాచరణ రూపొందించుకోవాలని సి.ఎస్ ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విద్యాశాఖ పై సంబంధిత ఉన్నతాధికారులతో బుధవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాఠశాల విద్య, ఉన్నత విద్య, డిజిటల్ విద్య, ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజీల్లో పనితీరు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం, తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఉన్నత విద్యా సంస్థలు, కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో బోధన చేసి రిటైర్డ్ అయిన మంచి అనుభవం కలిగిన ప్రొపెసర్స్, లెక్చరర్స్, టీచర్స్ తో విద్యార్థులకు తరుచుగా మూఖాముఖి

తరువాయి 2లో..

# వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది

- పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్ల నిర్మాణం
- జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు
- వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు
- ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యం
- వరిధాన్యం ఉత్పత్తిలో ప్రపంచంలో నంబర్ వన్
- అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజ
- గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి
- జిఎస్‌టి శ్లాబుల తగ్గింపుతో పెరిగిన కొనుగోలు శక్తి
- పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతున్న భారత్
- గ్రీన్ ఎనర్జీ రంగంలో పవర్ హౌస్‌గా భారత్
- పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం



న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :

దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. 'పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. సామాజిక న్యాయం ప్రాతిపదికన కేంద్రం పనిచేస్తోందన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజైన బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ...వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు విస్తరించాం. ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యసేవలందిస్తున్నాం. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెం1 స్థానంలో నిలిచింది. అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజలో ఉందని రాష్ట్రపతి వెల్లడించారు. దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని రాష్ట్రపతి అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని, జమ్మూకశ్మీర్‌లో అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందిందని రాష్ట్రపతి చెప్పారు. అవినీతి కట్టడితో ప్రభుత్వ ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తోంది. జిఎస్‌టి స్లాబ్‌ల తగ్గింపుతో దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. యూరోపియన్

తరువాయి 2లో..

# సరికొత్త ఆధార్ యాప్ లాంచ్

### సరళంగా,సురక్షితంగా ఉండేలా చర్యలు




న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :

కేంద్ర ప్రభుత్వం సరికొత్త ఆధార్ యాప్‌ను లాంచ్ చేసింది. దేశ డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే లక్ష్యంతో దీనిని తీసుకొచ్చింది. ఈ కొత్త యాప్‌తో ఆధార్ సర్వీసులు మరింత సరళంగా, సురక్షితంగా, యూజర్ ఫ్రెండ్లీగా మారనున్నాయి. బుధవారం దిల్లీలో డాక్టర్.అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ యాప్‌ను జాతికి అంకితం చేశారు. 2009లో ఇదే రోజున అంటే జనవరి 28న ఆధార్‌ను లాంచ్ చేశారు. ఈ యాప్ ద్వారా వెంటనే ఆధార్ వెరిఫికేషన్ చేసుకోవచ్చు. చిరునామా, మొబైల్‌నంబర్‌ను అప్‌డేట్ చేసుకునే సౌలభ్యం ఉంది. ఆధార్ కాంటాక్ట్ కార్డ్ ద్వారా అత్యంత గోప్యంగా కాంటాక్ట్ వివరాలను పంచుకోవచ్చు. ఎవరికైనా షేర్ చేసినప్పుడు మొత్తం వివరాలు కాకుండా అవసరమైనవి మాత్రమే కనిపించేలా ఏర్పాటు చేసుకోవచ్చు.

## ప్రేక్షకులను అలరించిన సినీ సంగీత విభావరి

### ఘనంగా 'సమాజ దర్పణం' పుస్తకావిష్కరణ



**హైదరాబాద్, జనవరి 27 (ప్రజా దర్బార్) :**
శ్రీ జ్యోతి మిస్ కలకాడమీ ఇస్కాకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి, పుస్తకావిష్కరణ కార్యక్రమం కళాభిమానులకు మరపురాని అనుభూతిని మిగిల్చింది. కళ, సాహిత్యం, నృత్యం, సంగీతం ఈ నాలుగు విభాగాలు ఒకే వేదికపై సమన్వయంగా సాగిన ఈ కార్యక్రమం ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంది. సుమారు 75 అద్భుతమైన సినీ గీతాలతో సాగిన సంగీత విభావరి ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. కుమారి సింధుజ ప్రదర్శించిన సుమారు 45 నిమిషాల భరతనాట్య ప్రదర్శన ప్రేక్షకులను స్థిరంగా కట్టిపడేసింది. యువ కళాకారుల్లో ఇంత పరిపక్వత చూడటం గర్వకారణం అని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. విశ్లేషకులు, ప్రముఖ గాయకులు పేరు నాగేశ్వరరావు రచించిన విశ్లేషణాత్మక సాహిత్యానికి నిదర్శమైన సమాజ దర్పణం పుస్తకాన్ని ముఖ్య అతిథిగా థియేటర్స్ అధినేత ఆర్.కే వంశీ ఆవిష్కరించారు, ప్రముఖ కళారంగ వ్యక్తి వంశీ రామరాజు, నంది అవార్డు గ్రహీత సింహపురి శ్రీరామమూర్తి, గానసభ అధ్యక్షులు కళా జనార్ధన్ మూర్తి, ప్రముఖ రచయిత శ్రీహరి శ్రీనివాస్, సిండికేట్ బ్యాంక్ మాజీ జీఎం పేరి కామేశ్వరరావు, రచయిత డా.కే.సి.హెచ్. ఏ.వి.ఎస్.మూర్తి, ఆంధ్రా బ్యాంక్ మాజీ అసిస్టెంట్ మేనేజర్ కర్ర శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల సుందరీకరణ కార్యక్రమం పనులపై సమీక్ష నిర్వహించిన MLA సబితా





**ఇంద్రారెడ్డి ప్రజా దర్బార్ మహేశ్వరం జనవరి 28**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల చెరువులపై సమీక్ష నిర్వహించి చెరువుల సుందరీకరణ పనులపై సమీక్ష నిర్వహించిన. మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజకవర్గంలోని చెరువుల సుందరీకరణ పనులపై.బిగౌరవ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి బి.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈరోజు హెచ్ఎండిఏ, ఇరిగేషన్,డిపార్టుమెంటు. జిహెచ్ఎంసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.మీూా సభిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.నియోజకవర్గం చెరువులన్నీటిని ఈ సమావేశంలో చెరువుల్లోకి విలీనం అవుతున్న మురుగు నీటిని ముందుగా నాళాలు నిర్మించి డైవర్ట్ చేసి, ఆ తర్వాత సుందరీకరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా చందనం చెరువు, పెద్ద చెరువు, జల్పల్లి చెరువు, రావిర్యాల చెరువుల సుందరీకరణ పనుల కోసం హెచ్ఎండిఏ నిధుల నుండి ఒక్కో చెరువుకు రూ.3 కోట్ల చొప్పున నిధులు మంజూరైనట్లు తెలిపారు. పనులు చేపట్టే ప్రాంతాల్లో నాణ్యతకు పూర్తి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, పనులను త్వరితగతిన ప్రారంభించి నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఎమ్మెల్యే గారు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

## సమాజ సేవలో జర్నలిస్టుల పాత్ర గొప్పది

### ప్రజాదర్బార్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ తహసీల్దార్ వేముల రాజ్ కుమార్

**నెక్కొండ ప్రజాదర్బార్ జనవరి 28**
సమాజ సేవలో జర్నలిస్టుల పాత్ర గొప్పదిని తహసీల్దార్ వేముల రాజ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాదర్బార్ మండల జర్నలిస్ట్ పొనకంటి రమేష్, తహసీల్దార్ వేముల రాజ్ కుమార్ చేతుల మీదుగా ప్రజాదర్బార్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ 2026 ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతు సమాజ సేవలో జర్నలిస్టుల పాత్రను వెలకట్టలేమని, వారి పదజాలంతో ప్రతి అక్షరాన్ని ఒక కూర్పుగా చేర్చి, ఒక వార్తను సేకరించడంలో వారి పాత్ర గొప్పదని అన్నారు. వారి వెంట ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము కార్తీక్, భూభారతి కంప్యూటర్ ఆపరేటర్ మణి, సీనియర్ అసిస్టెంట్ శ్యామ్, గ్రామ పరిపాలన అధికారులు రజిత, రాధిక, జూనియర్ అసిస్టెంట్ జ్యోస్నా, వీరలక్ష్మి, ఖాసీం తదితర కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



# ప్రపంచానికి పెద్దన్న దిశగా భారత్



### సుస్థిర, సమర్ధ ప్రభుత్వం
### వ్యూహాత్మక విదేశాంగ విధానం
### ఆర్థిక సంస్కరణలు

నేడు ప్రపంచం అంతా యుద్ధాలు, అనిశ్చితి, ద్రవ్యోల్బణం పేదరికం లాంటి సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే, భారత్ మాత్రం నిశ్శబ్దంగా ఒక్కో మైలురాయిని దాటుకుంటూ వెళ్తోంది. పటిష్టమైన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున పథకాలు, అందిస్తున్న మౌలిక వసతులు భారత దేశాన్ని మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిదాయి.ఈ మధ్య జరిగిన లావోస్ ఎకనామిక్ ఫోరంలో జరిగిన యూరోప్ భారత ఖీూా మరియు యూఏఈ తోజరిగిన జరిగిన అగ్రిమెంట్లతో భారత ఆర్థిక వ్యవస్థ మరింత ఊపు అందుకోనఉంది. భారత ఫారెక్స్ రిజర్వ్ నుండి డాలర్కి బదులుగా బంగారంను కొంటోంది. అమెరికా ఒత్తిడి లకు బయపడకుండా రూపాఈ మరియు రూబెల్ మారకం లో రష్యా దగర తకువ ధరకు ముడి చమురును దిగుమతి చేసుకుంటోంది. Gst తగ్గించడం, బ్యాంకుల ద్వారా సబ్సిడిలతో కూడిన రుణాలను ఇవ్వడం, దేశంలో రోడ్లను విస్తరించడం, వందే భారత్ లాంటి రైలును దేశంలో తయారు చేయడం, విద్యా విద్య సదుపాయాలను మెరుగుపరచడం లాంటివి కేంద్రంలోని సుస్థిర మరియు అవినీతి లేని ప్రభుత్వం ద్వారానే సాధ్యం అవుతున్నది. హిందూ మహాసుద్రం మీద పట్టు, ఇతర దేశాలతో వ్యూహాత్మక ఒప్పందాలు, వర్తక వాణిజ్య ఒప్పందాలు, యుద్ధాలకు దూరంగా ఉండడం, పెద్ద నోట్ల రద్దుతో ఉగ్రవాదాని నియంత్రణలో ఉంచడం,అపరిచిత వ్యక్తులు ఉగ్రవాదులను హతమార్చడం, దేశాని అస్థిర పరిచే విదేశీ కుట్రలను భగ్నం చేయడం యువతలో దేశ భక్తి నీ పెంచడం, అర్బన్ నక్సలైట్లను దేశంలో ఉంటూ దేశ భక్తి లేని సంగ విద్రోహ శక్తులను సమర్థగా ఎదుర్కోవడం, ఇతర దేశాలతో , ఐక్యరాజ్య సమితిలో దేశ ప్రయోజనాలు లను ముందు వరుసలో ఉంచడం, మేక్ ఇన్ ఇండియాతో తయారీ రంగాని బలోపేతం చేయడం, చంద్రయాన్ విజయవంతం మరియు అంతరిక్షం లో డాకింగ్ చేయడం ,డిజిటల్ పేమెంట్ (UPI) ,స్వచ్ఛ భారత్ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం రైతులకు పెద్ద పీట వేస్తూ పెట్టుబడి సాయం అందించడం,పంటలకు మద్దతు ధర కల్పించడం ఉపాధి హామీ పథకాన్ని వంద రోజుల నుండి 125 రోజులకు పెంచడం ద్వారా అని వర్గాల ను సమన్వయం చేసుకుంటూ నరేంద్ర మోడీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం దేశాని ప్రపంచానికి పెద్దన్న ల తయారు చేస్తోంది.

# ఫార్మర్ రిజిస్టర్తో రైతుకు డిజిటల్ గుర్తింపు

### డిజిటల్ వ్యవసాయం వైపు అడుగులు
### ఫార్మర్ రిజిస్టర్ అమలు
### రిజిస్టర్ లేకపోతే పథకాలు లేవు: సర్పంచ్ అశోక్
### ప్రతి రైతుకు ప్రత్యేక సంఖ్య
### ఫార్మర్ రిజిస్టర్తోనే లాభాలు
### ఎరువులు, పథకాలు, మద్దతు ధర... అన్నింటికీ ఫార్మర్ రిజిస్టర్ వ్యవసాయ రంగం
### డిజిటలైజేషన్కు పర్వతపూర్లో శ్రీకారం



**కొందుర్గు జనవరి 28(ప్రజాదర్బార్):-**
కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను సకాలంలో పొందాలంటే ఫార్మర్ రిజిస్టర్ తప్పనిసరి అని గ్రామ సర్పంచ్ బోయ అశోక్ అన్నారు. పర్వతపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫార్మర్ రిజిస్టర్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బోయ అశోక్ మాట్లాడుతూ... రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్టర్ నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి కిసాన్ సన్మానిధి పథకం కింద అందే ఆర్థిక సహాయం పొందాలన్నా, పంటలను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలన్నా ఫార్మర్ రిజిస్టర్ ఎంతో కీలకమని తెలిపారు. ఫార్మర్ రిజిస్టర్లో రైతు పేరు నమోదు లేకపోతే పంట కొనుగోలు జరగదని స్పష్టం చేశారు. అలాగే ఎరువుల పంపిణీ పూర్తిగా ఆన్లైన్ విధానంలోకి మారుతున్నందున, ఎరువులు పొందేందుకు కూడా ఫార్మర్ రిజిస్టర్ తప్పనిసరిగా మారిందని రైతులకు వివరించారు. అందువల్ల పర్వతపూర్ గ్రామానికి చెందిన ప్రతి రైతు ఆలస్యం చేయకుండా ఫార్మర్ రిజిస్టర్ నమోదు పూర్తి చేసుకోవాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి వాసవి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే లక్ష్యంతో ఈ ఫార్మర్ రిజిస్టర్ ప్రాజెక్టును అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆధార్ కార్డు ద్వారా ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్టే, ప్రతి రైతుకు ప్రత్యేకంగా 14 అంకెలతో కూడిన విశిష్ట సంఖ్యను కేటాయించనున్నట్లు చెప్పారు. ఈ విశిష్ట సంఖ్య ద్వారా రైతుకు సంబంధించిన భూమి వివరాలు, పంటలు, పథకాల సమాచారం మొత్తం ఒకే చోట నమోదు అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయ అశోక్, మండల వ్యవసాయ అధికారి వాసవి, వార్డు సభ్యులు మరాఠీ సురేష్, కాశ యాదయ్య, రైతులు దేవునిపల్లి మల్లేష్, మరాఠీ రవీందర్, దర్గా వెంకటయ్య, బాల్ రెడ్డి, గడ్డ రాములు, వడ్ల కాలప్ప, కావలి వెంకటయ్య తదితర గ్రామ రైతులు పాల్గొన్నారు. రైతుల సంక్షేమం, పథకాల సులభ లభ్యత కోసం ఫార్మర్ రిజిస్టర్ ప్రతి రైతుకు ఉపయోగపడుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు.

# చదువు అనేది ఆయుధం

### ఉపాధ్యాయులు మంచి విద్యాబోధన అందించాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**ధారూర్,జనవరి 28(ప్రజాదర్బార్)**
చదువు అనేది ఆయుధం లాంటిదని గుర్తించి విద్యార్థులకు విద్యాబోధన చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. బుధవారం దారూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కాంప్లెక్స్ సమావేశానికి కలెక్టర్ ఆకస్మికంగా వెళ్లి సందర్శించారు. కాంప్లెక్స్ సమావేశంలో పాఠశాలల్లో విద్యా బోధనపై ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... విద్య ద్వారా మాత్రమే సామాజిక మార్పు వస్తుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జవాబు దారితనంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహనీయుల స్ఫూర్తిని విద్యార్థుల్లో కల్పించి విద్య యొక్క ఆవశ్యకత తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఆంగ్ల భాష పైన పట్టు సాధించేందుకు సరళంగా అర్థమయ్యే విధంగా విద్యా బోధన చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల్లో భయాన్ని తొలగించి గట్టి నమ్మకాన్ని కలిగించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు చదవడం రాయడమే కాకుండా ఇంగ్లీష్ పదాలను అర్థం చేసుకునే విధంగా తర్ఫీదు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాలల్లో కుటుంబ పెద్దగా వ్యవహరిస్తూ ఉపాధ్యాయులందరినీ సమన్వయంతో నడిపిస్తూ ముందుకు సాగాలని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలల్లో పారిశుద్ధ్యంకు ప్రాధాన్యత కల్పిస్తూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా సౌకర్యవంతంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు ఇంకా మిగిలిపోయిన మరమ్మత్తు పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుందామని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు వేయించే పెయింటింగ్ దీర్ఘకాలం ఉండే విధంగానాణ్యవంతంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 28 (ప్రజాదర్బార్)**
నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా విచ్చేసి తనిఖీ చేశారు. నామినేషన్ల ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏఏ ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే స్వంత నిర్ణయాలు తీసుకోకుండా పై అధికారులను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ నామినేషన్ల ప్రక్రియను సందర్శించినప్పుడు మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, రిటర్నింగ్, అసిస్టెంట్, వార్డు అధికారులు, ఉన్నారు.



## వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

యూనియన్తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాం. రూ.12లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను లేకుండా చేశాం. స్మార్ట్ఫోన్ల ఎగుమతుల్లోనూ భారత్ దూసుకెళ్తోంది. భారత్ పవర్ టెక్నాలజీ హబ్గా రూపొందుతోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్ను పవర్ హౌస్గా తయారు చేస్తున్నాం. భవిష్యత్లో 100 గిగావాట్ల న్యూక్లియర్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి చర్యలు. వికసిత్ భారత్లో రైతుకు అధిక ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్రపతి స్పష్టం చేశారు. గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్ జీ చట్టం తీసుకొచ్చాం. దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర కల్పించాం. ఆపరేషన్ సిందూర్.. మన సైనికుల సత్తా చాటింది. భారత్పై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం చూసింది. రక్షణరంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో పెరిగింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. నానో చిప్ల తయారీపైనా భారత్ దృష్టి సారించింది. మైక్రో చిప్ల తయారీలో స్వయంసమృద్ధి సాధించాలి. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో 15లక్షల ఉద్యోగాలు సృష్టించగలిగాం. ముద్ర యోజన ద్వారా చిరువ్యాపారులకు భారీగా రుణాలు అందించాం. వంటి ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాల్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో వెల్లడించారు. పీఎం విశ్వకర్మ యోజనతో 20లక్షల మందికి శిక్షణ ఇస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. ఎన్డీఏ పదేళ్ల పాలనలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పించినట్లు తెలిపారు. 100 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించామని.. ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్ల మందికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వికసిత్ భారత్లో రైతులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చామన్నారు. వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని దేశం సంస్కరణల పథంలో దూసుకెళ్తోందన్నారు. పీఎల్ఐ పథకం కింద పారిశ్రామికోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. సముద్ర వ్యాపారాన్ని మరింత పెంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు వెల్లడించారు. అంతకుముందు పార్లమెంట్కు చేరిన రాష్ట్రపతికి స్పీకర్ ఓం బిర్లా, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని మోడీ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమెను సాదరంగా పార్లమెంట్ భవనంలోకి తోడ్కొని వెళ్లారు.

## బోధనలో నాణ్యత పెరగాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బోధన చేయిస్తే విద్యార్థులలో సృజనాత్మకత, మోటీవేషన్, మంచి ఆలోచనలు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. తద్వారా విద్యార్థుల భవిష్యత్ కు సంబంధించి ప్రణాళికలు ఏర్పరచుకొనే అవకాశం ఉంటుందని అన్నారు. అదే విధంగా కేజిబివి, వివిధ సంక్షేమ వసతి గృహాలలో ఒక వసతి గృహాన్ని ఎంపిక చేసుకొని అందులో సోలార్ మోడల్ తరహా కిచెన్, స్టోరేజ్ రూమ్స్, మౌలిక వసతులు, త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్, ఇంటర్నెట్ అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి దానిని ఒక మోడల్ హాస్టల్ గా రూపొందించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. దానిని ఆదర్శంగా తీసుకోని భవిష్యత్ లో మిగితా వసతి గృహాలలో కూడా ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. కళాశాలల స్థాయిలో కెరీర్ గైడెన్స్ తరగతులు నిర్వహించాలని, ః.ఇట కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులతో ఇంటర్న్షిప్ కార్యక్రమం క్రింద ప్రభుత్వ పాఠశాలలో బోధన చేయించాలని, విద్యార్థులలో ఆసక్తి, నైపుణ్యాలు పెంచే విధంగా అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, మార్గదర్శకులతో తరగతులు నిర్వహిస్తే విద్యార్థులకు మంచి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఐటి ప్రత్యేక కార్యదర్శి భవేష్ మిశ్రా , పాఠశాల విద్యా సంచాలకులు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే రోల్మోడల్గా డిజాస్టర్ మేనేజిమెంట్

(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులోకి తెస్తామని మంత్రి వెల్లడించారు. విపత్తు విభాగంలో పనిచేసేవారికి శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్థాయిలో డిజాస్టర్ మేనేజిమెంట్ ఆధ్వర్యంలో అత్యుత్తమ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే వాతావరణ పరిస్థితులు క్షేత్రస్థాయి వరకు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేలా ఆయా స్థానిక పరిస్థితులను బట్టి మండల స్థాయి వరకు అడ్వాన్సుడ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. భారీ వర్షాలు వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్లిఫ్ట్ మెకానిజం తయారు చేసుకోవాలని ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని తరలించడానికి 70 నుంచి 80 కిలోల బరువును ఎత్తే డ్రోన్లను కొనుగోలు చేయాలని సూచించారు. ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగాలేకపోవడం వల్ల 2024 సంవత్సరంలో నా పాలేరు నియోజవకర్గంలో వాగుల్లో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేక పోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి రాష్ట్రంలో ఏ మారుమూల ప్రాంతంలోనైనా మాట్లాడడానికి వీలుగా సిమ్ ఆధారిత విహెచ్ ఎఫ్ రేడియో సిస్టమ్స్ అందుబాటులోకి తేవాలని సూచించారు. ఇప్పటికే ఈ వ్యవస్థ అందుబాటు లో ఉంది. వ్యవస్టను క్షేత్రస్థాయి వరకు తీసుకువెళ్లాలని సూచించారు. అలాగే హైదరాబాద్ నగరంలో హైరైజ్డ్ భవనాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేలా అవసరమైన పరికరాలను కొనుగోలు చేయాలని హైడ్రా కమిషనర్కు సూచించారు. 77 హైస్పీడ్ బోట్లను కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్రంలో 12 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయని, ఒక్కో బృందంలో వెయ్యిమంది వరకు ఉన్నారని వీరందరికీ ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వాలని సూచించారు.

## గద్దెలకు అమ్మవార్లు చేరుకునే సమయం ఆసన్నం

(మొదటి పేజీ తరువాయి)

వద్దకు పోటెత్తడంతో ఆ ప్రాంతమంతా కిటకిటలాడుతోంది. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా భక్తులందరూ బస్సుల ద్వారా, సొంత వాహనాల ద్వారా నేరుగా వాగు వద్దకు చేరుకుని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. మేడారం వచ్చే ప్రతి భక్తుడు ముందుగా జంపన్న వాగును సందర్శించడం ఒక ఆచారంగా వస్తోంది. ఇక్కడ పుణ్యస్నానం ఆచరించిన తర్వాతే అమ్మవార్ల గద్దెల దర్శనానికి వెళ్లడం సంప్రదాయం. భక్తులు తమ వెంట తెచ్చుకున్న అమ్మవారి ప్రతిమలను వాగులో పవిత్రంగా కడిగి, పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భక్తులు తమ ఇళ్ల వద్ద ప్రతిష్టించుకున్న గద్దెలను మేడారం తీసుకువచ్చి, ఇక్కడ జంపన్నకు మొక్కులు అప్పగిస్తారు. తాము కోరుకున్న కోరికలు నెరవేరినందుకు కృతజ్ఞతగా 'ఎత్తు బంగారం' అంటే తమ బరువుకు సమానమైన బెల్లాన్ని అమ్మవార్లకు సమర్పించేందుకు సిద్ధమవుతారు. ముఖ్యంగా అమ్మవారికి ఎంతో ప్రీతిపాత్రమైన వెదురు లంకలను (ఎదురు కర్రలు) పట్టుకుని భక్తిపాటలు పాడుతూ భక్తులు చేసే సందడి జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

# సంపాదకీయం

## బహుళ ప్రయోజనాల ఒప్పందం!

ట్రంప్ టారిఫ్‌లతో ప్రపంచం అల్లకల్లోలం అవుతున్నది. అంతేగాకుండా సామ్రాజ్య విస్తరణ కాంక్ష పెరుగు తోంది. సొంతదేశం అమెరికాలోనే ట్రంప్ పట్ల తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఓ వైపు టారిఫ్‌లు మరోవైపు వీసాల కట్టడితో భారత్ లక్ష్యంగా ట్రంప్ పరోక్ష యుద్ధం మొదలు పెట్టాడు. ఒకవైపు ట్రంప్ టారిఫ్‌ల దూకుడు, మరోవైపు చైనా ఆధిపత్యం, కీలక ఉత్పత్తుల సరఫరాలపై నియంత్రణలతో ప్రపంచ వాణిజ్యంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఈయూ–భారత్ ఒప్పందంతో అటు అమెరికా దూకుడుకు అడ్డుకట్ట వేయడం, ఇటు చైనా ఆధిపత్యానికి చెక్ పెట్టడం సాధ్యమవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య ఒప్పందంపై 2007లో చర్చలు మొదలయ్యాయి. వివిధ కారణాలతో మధ్యలో నిలిచిపోయాయి. అంటే గత యూపిఎ హయాంలోనే ఈ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని చెప్పుకోవాలి. తిరిగి 2022లో చర్చలు ప్రారంభమయ్యాయి. మొత్తంగా రెండు దశాబ్దాల అనంతరం ఒప్పందం కుదిరింది. గ్రీన్‌లాండ్ అంశంలో ట్రంప్ వ్యవహారశైలి, అమెరికా లేకుంటే యూర్‌పను ఎవరూ పట్టించుకోబోరన్న వ్యాఖ్యలు, టారిఫ్ విధిస్తానంటూ బెదిరించడం తో.. ఆగ్రహంతో ఉన్న ఈయూ భారత్‌తో ఒప్పందంపై చర్చలను వేగవంతం చేసింది. ఈక్రమంలో భారత్ ఆచితూచి మసలు కుంటోంది. ప్రపంచ దేశాలతో సయోధ్యకు యత్నిస్తోంది. కొందు చెప్పినట్లుగా అమెరికాను ఎదరించడం ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యం కాదు. ఎందుకంటే మన వాణిజ్యానికి తోడు, మన దేశీయులు లక్షల్లో అక్కడ ఉన్నారు. వారి ప్రయోజనాలు కూడా ముఖ్యం. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు మోడీని విమర్శించడమే లక్ష్యంగా మన విదేశాంగ విధానంపై దుమ్ము పోస్తున్నారు. కానీ ఇది సరైన విషయం కాదు. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎడారిలో ఒయాసిస్సు లాంటిది. వాణిజ్యం కోసం అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడం, ఇతర మార్కెట్లను అందిపుచ్చు కోవడం దిశగా భారత్ ముందడుగు వేస్తున్న క్రమంలో కొత్త వాణిజ్య ఒప్పందం ఓ పెద్ద ముందడుగా భావించాలి. యూరప్ దేశాలకు ఎగుమతి చేసే చాలా రకాల ఉత్పత్తులపై సుంకాలు పూర్తిగా తొలగి పోనున్నాయి. దీనితో భారత వ్యాపారులు, ఎగుమతిదారులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలగనుంది. యూరప్ దేశాల నుంచి భారత్‌కు దిగుమతి అయ్యే కార్లు, వైన్స్, అత్యవసర ఔషధాలు వంటి వాటి ధరలు కూడా తగ్గనున్నాయి. యూరోపియన్ యూనియన్, భారత్ మధ్య భారీ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. దీన్ని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' గా అభివర్ణించవచ్చు. ఇటు భారత్‌లోని 140 కోట్ల మంది, ఈయూలోని కోట్లాది మంది ప్రజలకు అద్భుతమైన అవకాశాలు లభిస్తాయి. భారత్, ఈయూ ఉమ్మడి జీడీపీ ప్రపంచ జీడీపీలో 25శాతం. ఇది ప్రపంచ వాణిజ్యంలో మూడో వంతుతో సమానం అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్‌లో భాగమైన 27 దేశాల్లో ఈ ఒప్పందంపై చట్టాలు చేసిన త ర్వాత పూర్తిస్థాయిలో అమల్లోకి రానుంది. ఇందుకోసం ఆరు నెలల నుంచి ఏడాది సమయం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు. కాగా, భారత్–ఈయూ సదస్సులో భాగంగా యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్, యూ రోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియా కోస్టాలతో ప్రధాని మోదీ భేటీ అయి.. వాణిజ్యంతోపాటు ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత పరిణామాలపై చర్చించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం తోపాటు మొత్తం 13 అంశాలపై ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వచ్చే ఐదేళ్లకు సంబంధించిన ఉమ్మడి వ్యూహాత్మక ఎజెండాను ఆమోదించారు. నిజానికి ఇదో పెద్ద ముందడుగుగా భావించాలి. భారత్ వేస్తున్న అడుగులను ట్రంప్ కూడా గమనిస్తున్నారు. బెదరింపు ధోరణులతో భారత్‌ను కట్టడి చేయడం సాధ్యంకాదని ఈ ఒప్పందంతో అర్థం కానుంది. ముఖ్యంగా భారత్ వస్తువులకు మార్కెట్ అవసరం. అది ఇప్పుడు కొంత తీరనుంది. 2030 నాటికి భారత్, ఈయూ మధ్య వాణి జ్యం, పెట్టుబడులు, డిజటల్ కనెక్టివిటీ బలోపేతం చేసేందుకు.. ఉమ్మడి సమగ్ర, వ్యూహాత్మక ఎజెండాను అనుసరించాలని నిర్ణయించారు. ఇది యూరప్ దేశాల్లో భారత యువత ఉద్యోగాలు, విద్య, పరిశోధన రంగాల్లో మంచి అవకాశాలు పొందేందుకు కూడా తోడ్పడనుందని విశ్లేషణలు వస్తున్నాయి. శాస్త్ర సాంకేతిక భాగస్వామ్య ఒప్పందం పొడిగింపు, గ్రీన్ హైడ్రోజన్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు, రహస్య సమాచారం పరస్పర మార్పిడి ఒప్పందంపై చర్చలు చేపట్టడంపైనా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా కార్ల దిగుమతిపై భారత్ యూరోపియన్ యూనియన్‌పై ఆధారపడుతోంది. యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై ప్రస్తుతం 125శాతం వరకు సుంకాలు ఉన్నాయి. తాజా ఒప్పందం ప్రకారం కార్లపై సుంకాలు 40శాతానికి తగ్గుతాయి. తర్వాత దశలవారీగా 10శాతానికి తగ్గిస్తారు. దీనితో యూర్‌పకు చెందిన బీఎండబ్ల్యూ, ఆడి, మెర్సిడెజ్, లాంబోర్గిని, పోర్షే వంటి కార్ల ధరలు భారీగా తగ్గుతాయి. మరోవైపు భారత్ నుంచి యూరప్ దేశాలకు ఎగుమతి చేసే కార్లపైనా అక్కడి సుంకాలను 10శాతానికి తగ్గిస్తారు. ఇది భారత కంపెనీలకు ప్రయోజనం కలిగిస్తుంది. ఇలా పరస్పరం సుంకాల మినహాయింపు వల్ల మన ఉత్పత్తుకు కూడా ఎగుమతి మార్కెట్ లభిస్తుంది. ఇకపోతే యూరప్ దేశాల నుంచి భారత్‌కు వచ్చే వైన్, విస్కీ, వోడ్కా, బీర్ వంటివాటిపై 150శాతం వరకు దిగుమతి సుంకాలు ఉన్నాయి. క్యాన్సర్ ఔషధాలు, బరువు తగ్గించే మందులు సహా కీలక ఫార్మా ఉత్పత్తుల ధరలు 11 శాతం వరకు, వైద్య పరికరాలు ధరలు 25శాతం వరకు తగ్గుతాయి. మందుల తయారీకి వాడే ముడి పదార్థాల ధరలు తగ్గడం వల్ల దేశంలో ఫార్మా కంపెనీలకు ప్రయోజనం కలగనుంది. విమానాలు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై భారత సుంకాలు తగ్గుతాయి. దీనితో యూరప్ నుంచి వచ్చే సంబంధిత ఉత్పత్తుల ధరలు తగ్గుతాయి. ఇక భారత్ నుంచి యూరప్ దేశాలకు వస్త్రాలు, తోలు ఉత్పత్తులు, ఆభరణాల ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయి. బిస్కట్లు, పాస్తా, చాకోలెట్లు, పండ్ల రసాలు వంటి ప్రాసెస్డ్ ఉత్పత్తులు, ఆలివ్ ఆయిల్, ఇతర నూనెలపై సుంకాలు ఎత్తివేయడం వల్ల ధరలు తగ్గే అవకాశం ఉంటుంది. నిజానికి ఇదో పెద్ద విజయంగా, కీలక పరిణామంగా చూడాలి. ప్రపంచంతో పోటీపడి మన ఉత్పత్తులను అమ్ముకోవడానికి అవకాశం ఏర్పడింది. అమెరికా విధిస్తున్న టారిఫ్‌ల బెడద నుంచి ఉపశమనానికి ఈ ఒప్పందం కీలకం కానుందనడంలో సందేహం లేదు.

## మహాశివరాత్రి, రంజాన్ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం



**వరంగల్ ప్రజాదర్బార్ జనవరి 27**

వరంగల్ జిల్లా కలెక్టరేట్లో మంగళవారం ఉదయం మహాశివరాత్రి, రంజాన్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై వేద పండితులు, ముస్లిం పెద్దలు, జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, జిల్లా అధికారులు హాజరై మహాశివరాత్రి, రంజాన్ పర్వదినాల సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 15న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పిబ్రవరిలో నెలలో ప్రారంభమయ్యే రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటిస్తారని, అందుకు అవసరమైన ఏర్పాట్లలో భాగంగా దేవాలయాలు, మసీదుల వద్ద కలరింగ్, లైటింగ్, క్లీనింగ్, తాగునీటి సౌకర్యాలు, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు బందోబస్తు వంటి ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే మహాశివరాత్రి సందర్భంగా శివాలయాల పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు, విద్యుత్ దీపాల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రాధాన్యత ప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పష్టం చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ బల్దియా తరఫున చేయవలసిన ఏర్పాట్లను చేపడతామని మున్సిపల్ వాటర్ సప్లై ను సమయానుకూలంగా విడుదల చేయుటకు ప్రయత్నం చేస్తామని, అవే కాకుండా మున్సిపల్ పరిధిలో చేయవలసిన అన్ని ఏర్పాట్లను చేయుటకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డిసిపి ధారా కవిత మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా బందోబస్తు ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకుంటామని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రాంరెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా మైనారిటీ అధికారి రమేష్, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, సంబంధిత జిల్లా అధికారులు, వేద పండితులు, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులకు విషమిచ్చి చంపిన కసాయి కూతురు

### ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రేమ.. నిరాకరించిన తల్లిదండ్రులు

**వికారాబాద్ జిల్లాప్రతినిధి, జనవరి 28 (ప్రజాదర్బార్)**

ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రేమ..తల్లిదండ్రులు ప్రేమ పెళ్లిని నిరకరించారనే కారణంతో తల్లిదండ్రులకు విష ప్రయోగం చేసి కూతురు చంపిన సంఘటన బంటారం మండలం యాచారం గ్రామంలో చోటు చేసుకుందని వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం ఈ కేసుకు సంబంధించిన వివరాలు మీడియా సమక్షంలో వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ...బంటారం మండలం యాచారం గ్రామానికి చెందిన నక్కలి అశోక్ ఈ నెల 25న తన తండ్రి దశరథ్,తల్లి లక్ష్మిలు అనుమానాస్పదంగా అసహజ మరణానికి గురి కావడం జరిగిందని బంటారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడని తెలిపారు. ఈ కేసును విచారణ చేయగా వారి కూతురే విష ప్రయోగం చేసి చంపిందని విచారణ లో తేలిందన్నారు. నిందితురాలు మృతులకు చిన్న కూతురు సురేఖ(25) అని, సురేఖ బి ఎస్ సి నర్సింగ్ చేసి ప్రస్తుతం సంగారెడ్డి లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తుందన్నారు. గత సంవత్సరం నుంచి ఇన్‌స్టాగ్రామ్ లో పరిచయమైన ఒక వ్యక్తిని ప్రేమిస్తుందన్నారు. వారి ప్రేమ విషయమై తల్లిదండ్రులకు చెప్పడంతో అబ్బాయి వేరే కులానికి చెందిన వాడు కావడంతో వారి ప్రేమను తల్లిదండ్రులు ఒప్పుకోలేకపోయారన్నారు. తల్లిదండ్రులను ఎలాగైనా హత్య చేసి ప్రేమించిన అబ్బాయిని పెళ్లి చేసుకుందామని ఉద్దేశంతో ముందుగా పథకం రచించినట్లు విచారణలో తేలిందన్నారు. నిందితురాలు సురేఖ పనిచేస్తున్న హాస్పిటల్లో నుండి పేషెంట్స్ కి ఎమర్జెన్సీలో ఇవ్వడానికి పెట్టిన మత్తు ఇంజక్షన్లు (అట్రాక్యురియం) అర్టాసిల్ 2.5 ఎం.ఎల్ ఇంజక్షన్లను నాలుగు బాటిల్లను దొంగతనంగా సేకరించింది. పథకం ప్రకారం 24న ఆసుపత్రిలో వీక్లీ ఆఫ్ సెలవు పెట్టి సంగారెడ్డి నుండి మోమిన్ పెట్ కు వచ్చి



అక్కడ మెడికల్ షాప్‌లో మూడు సిరంజిలను తీసుకొని తన సొంత గ్రామమైన యాచారం కు వెళ్లిందన్నారు. రాత్రి సమయంలో తల్లిదండ్రుల ముందు మరోసారి వారి ప్రేమ విషయాన్ని తీసుకురాగా తల్లిదండ్రులు నిరాకరించారని తెలిపారు. తల్లిదండ్రులు చస్తేనే తన పెళ్లి అవుతుందని సురేఖ భావించి తెచ్చిన మత్తుమందులను మోతాదుకు మించి తల్లిదండ్రులకు ఇవ్వడంతో అక్కడికక్కడే ఇద్దరు చనిపోయారని, తనకేమీ తెలియదు అన్నట్లుగా వారి అన్నకు కాల్ చేసి అమ్మ నాన్నలు చనిపోయారు నాకు భయం వేస్తుంది తొందరగా రా అంటూ విలపించిందన్నారు. ఇద్దరు ఒకేసారి చనిపోవడంతో అనుమానం వచ్చిన పోలీసులు విచారణ చేయగా సంఘటన స్థలంలో నాలుగు ఇంజక్షన్ ఖాళీ బాటిల్లు,2 వాడిన సిరంజిలు లభించడంతో కూతురే చంపిందని విచారణలో తేలిందని డిఎస్పీ తెలిపారు. ఎవ్వరు కూడా హత్యలు చేసి తప్పించుకుందామనే ధీమాలో ఉండవద్దని, ఎక్కడో ఒకచోట దొరికిపోతారని డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సిఐ రఘు రాము ,ఎస్ ఐ విమల తదితరులు ఉన్నారు.

### ఆకస్మికంగా తనిఖీ చేసిన

## డాక్టర్ తుకారాం రాథోడ్ డీఎంహెచ్వో




**అన్నపురెడ్డిపల్లి, జనవరి 28 (ప్రజాదర్బార్)**

అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో ఎర్రగుంట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్ తుకారం రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా వైద్య సేవలపై డాక్టర్ ప్రియాంక వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు, సిబ్బంది సమయపాలన పాటించాలని, అత్యవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, గర్భిణీల నమోదు, వారిని పరీక్షించి మెరుగైన వైద్యసదుపాయం కోసం ఎం సి హెచ్ సెంటర్ రామవరం కు రిఫర్ చేయాలని, బీపీ, షుగర్ మందులు ప్రజలకు పంపిణి చేయాలని తెలియచేసారు, అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో గల అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో హాస్టల్లో ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని , హాస్టల్లో చదివే పిల్లలలో రక్త హీనతను తగ్గించాలని,పిల్లలో ఆరోగ్యంపై శ్రద్ధ వహించలాగా ఆరోగ్య విద్య బోధ చేయాలని తెలియచేశారు చేతులు శుభ్రం గా కడుక్కోవాలని, పిల్లలకు మంచి ఆహారపు అలవాట్లు చేయాలని, తెలియచేసారు ఆరోగ్య కరమైన అలవాట్లు వలన జబ్బు పడే అవకాశాలు తగ్గుముఖం పట్టి ఆరోగ్యంగా జీవించవచ్చావుని తెలియచేసారు జనవరి 30వ తేదీ నుండి ప్రారంభమయ్యే కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం అనే విజయవంతం చేయాలని ప్రతి గ్రామంలో కుష్టి (స్లాక్) వ్యాధిపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించాలని తెలియజేశారు , పీహెచ్ సి లో ఉన్న మంచినీటి సమస్య గురించి స్థానిక సర్పంచ్ తో మాట్లాడి మంచినీటి సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో ప్రియాంక సిహెచ్ఓ వాణి,ఎస్తేరు రాణి పీహెచ్ఎన్ , మోహన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధి హామీ గాంధీ పేరును ప్రకటించేంతవరకు కాంగ్రెస్ పార్టీ ఉద్యమం ఆగదు



**ప్రజాదర్బార్ మహేశ్వరం జనవరి 28**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం.ఉపాధి హామీ చట్టంపై కాంగ్రెస్ పోరుబాట కొనసాగించాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పేరును తీయటం చాలాభాధ కరంగా వుంది.మోడీ ప్రభుత్వం పైగత కొద్దీ రోజుల క్రిందే నిరసనలు ఉల్లిపాము ఈరోజు నుంచి 31 వరకు ఘజజ/ ఘాxజజ నేతల పర్యటన మహాత్ముడి పేరు పెట్టే వరకు ఉద్యమం ఆగదని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు ఉపాధి కూలీలతో పంక్తి భోజనం చేయనున్న కాంగ్రెస్ నేతలు అందరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని వస్తారని ఆయన చెప్పారు ఉపాధి హామీ చట్ట సవరణపై ఫిబ్రవరి 25 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు కొనసాగుతాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈరోజు నుంచి 31 వరకు పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మెదక్, మానకొండూరు, వేములవాడ, ఎల్లారెడ్డి, ఆలేరు, నకిరేకల్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో పర్యటించి ఉపాధి హామీ కూలీలతో సహపంక్తి భోజనం చేస్తారని కాంగ్రెస్ నేత ఖూ= తెలిపారు. మహేశ్వరం, కందుకూరు మండలాల్లో ఇంటింటి ప్రచారం ఉధృతం చేయాలని కిచ్చెన్నగారు కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక నాయకులు ఉపాధి హామీ కూలీలతో పంక్తి భోజనాలు చేయాలని లక్ష్మారెడ్డి సూచించారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ నేతృత్వంలో మహాత్మాగాంధీ పేరు మార్చి... ఉపాధి హామీని క్రమంగా నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నారని మరోసారి ఆరోపించారు. లిగ్రామ పంచాయతీ తీర్మానాలు ఢిల్లీకి పంపాలిలి ఉపాధి హామీ చట్టంలో గాంధీజీ పేరు తొలగించి... కేంద్రం వాటా తగ్గించటంపై కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ పేదల పొట్టకొడుతున్న వీబీ జీరామ్ జీ పథకాన్ని వెంటనే రద్దు చేసి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రజలు, రైతులకు ఉపయోగపడే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని గ్రామపంచాయతీలు తీర్మానం చేసి తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయానికి, ఘజజ, ఘాxజజ కి పంపాలని ఖూ= కోరారు. గాంధీజీ కుటుంబం అంటేనే మోడీ సర్కార్ కు భయం పట్టుకుందని... అందువల్లే గాంధీల పేరు లేకుండా చట్టాలని మార్చుతున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ





**సూర్యాపేట జిల్లా, ప్రజాదర్బార్ :**

గరిడేపల్లి మండలంలో ఎమ్మార్వో కార్యాలయం మరియు పొనుగోడు గ్రామపంచాయతీ కార్యాలయం పట్టణ, గ్రామీణ ప్రజా దర్బార్ పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ని ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధాన కర్తగా పత్రికలు పనిచేయాలి ప్రజలకు కనీస అవసరాలను తీర్చడానికి ప్రభుత్వ అధికారులకు సూచనలు సలహాలు ఇవ్వాలి మరియు ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించే విధంగా పత్రికలు నిర్భయంగా నిజాయితీగా వార్తలు ప్రతిబింబించాలి మరియు ప్రజా దర్బార్ పత్రిక రంగంలో నిర్భయంగా నిక్కచ్చిగా ప్రత్యేకతను చాటుకుంటూ తనదైన శైలిలో అగ్ర పత్రికల సరసన నిలిచిన అభినందించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎన్. స్రవంతి, డిటి .శివదీప్, సీనియర్ అసిస్టెంట్ తాబెజ్ హమ్మిద్, జూనియర్ అసిస్టెంట్ జాన్ ఖాన్, ఏ ఎస్ ఓ గోపి మరియు పొనుగోడు సర్పంచ్ కటకం వేణు, ఉపసర్పంచ్ జోగు అరవింద్ , పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ, మరియు జూనియర్ అసిస్టెంట్ గోపగాని సత్యం, సిబ్బంది మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎం. కప్ మండల స్థాయి క్రీడలను ప్రారంభించి ఎంపీడీవో



**ప్రజాదర్బార్, మోతె, జనవరి 28**

బుధవారం మండల పరిధిలోని నామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సి.ఎం.కప్ మండల స్థాయి క్రీడలను మండల అభివృద్ధి అధికారి ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు యువకులలో దాగివున్న నైపుణ్యాలను వెలికితీయడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. గ్రామాలలో మరుగున పడిపోయిన క్రీడలను మెరుగు పరచడానికి గాను గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పోటీలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పోటీలు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో నిర్వహించబడుతాయని అన్నారు. మోతె మండల స్థాయి క్రీడలలో మండలం లోని వివిధ గ్రామాల క్రీడల జట్టులు పాల్గొన్నాయి. కబడ్డీ, వాలీబాల్, కో కో పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ దైద శ్రవణ్,మండల ఎం. పి. ఓ. కృష్ణవంశీ,మండల విద్యాధికారి గోపాల్ రావు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ఎల్. ఎన్. చారీ,మండల వ్యాయామ ఉపాధ్యాయులు కోటేశ్వర్ రావు, నాగేశ్వర్ రావు, రేణుక, గురులక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మన గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

### - సర్పంచ్ భూక్య జానకి రాముడు నాయక్




**మరిపెడ ప్రజా దర్బార్ జనవరి 28:-**

మరిపెడ మండలంలోని మూలమర్రి తండ గ్రామాన్ని అన్ని రంగాలుగా అభివృద్ధి పరచడమే నా లక్ష్యం అని ఆ గ్రామ సర్పంచ్ భూక్య జానకి రాములు నాయక్ అన్నారు. బుధవారం గ్రామ సభలో వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు నాపై నమ్మకం ఉంచి నన్ను సర్పంచ్ గా గెలిపించిన ప్రతి ఒకరికి పేరుపేరునా కృతజ్ఞతలు అని అన్నారు. వారి రుణం తీర్చుకోవాలంటే గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచడమే అని అన్నారు. నా నియమకానికి నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు అని అన్నారు. గ్రామంలోని సమస్యలను గుర్తించి ముందుగా ఏది అవసరమో దాన్ని సత్వరమే పరిష్కార మార్గంగా కృషి చేస్తానని అన్నారు. అవసరమైతే ఎమ్మెల్యే మరియు ఎంపీ వద్దకు వెళ్లి ప్రత్యేక నిధులు మన మూల మర్రి తండా గ్రామపంచాయతీ లోని 5 తండాలను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని ప్రత్యేక నిధులు తీసుకొచ్చి గ్రామంలోని మౌలిక వసతులు అన్ని రంగాలుగా ఉండే విధంగా అభివృద్ధి చేసేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా గ్రామ ప్రజలకు త్రాగునీరు వీధిలైట్లు సీసీ రోడ్లు సైడ్ కాలువలు ఇలా అన్ని రకాల పనులు చేసేందుకు నా శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రణయ్,గ్రామ ఉప సర్పంచ్ భూక్యా కిషన్ వార్డు సభ్యులు బుక్య సునీత భూక్య హరి సింగ్ తేజవత్ శంకర్ బానోత్ ఆరుణ ధరావత్ సోమని వాంకుడోత్ సోంలి దారావత్ నీలా మండల, గ్రామ నాయకులు తేజవత్ నెహ్రూ, భూక్యా వెంకన్న తేజవత్ భరత్ భూక్యా వీరన్న, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తండ పెద్దలు వంకుడిత్ బిచ్చ,కాలియా,సీతారాం భూక్యా మంచ,వచ్య రాములు బిచ్చ నరేష్, భాసింగ్ వాల్య పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులకు మెరుగైన వైద్య సేవలందించాలి

## - డి ఎచ్ డాక్టర్ బి.రవీంద్ర నాయక్

**హన్మకొండ ప్రజాదర్బార్ జనవరి 28:**

శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర, అగ్రం పహాడ్ జాతర వెళ్లే భక్తులకు ఎలాంటి వైద్య పరమైన సహాయం అవసరమైనా అందించడం మన బాధ్యత అని , చికిత్సకు అవసరమైన అన్ని మందులు అందుబాటులో ఉంచుకోవడంతో పాటు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ బి.రవీంద్ర నాయక్ సూచించారు. హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మినీ మేడారం అగ్రా పాడు జాతరకు వెళ్లే భక్తుల కోసం ప్రత్యేకంగా బుదవారం కటాక్ష పూర్ లోలఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరమును సందర్శించినారు. ఆత్మకూరు వైద్యాధికారి డాక్టర్ స్పందనతో క్యాంపుల వివరాలను అడిగగ స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి , జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచన లకు అనుగుణంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆదేశాలను అనుసరించి వైద్య సేవలు అందించడం లో అన్ని చర్యలు తీసుకున్నట్లు డిహెచ్ కు డాక్టర్ స్పందన తెలియజేశారు. డిఎంహెచ్ఓ అగ్రం పహాడ్ జాతరను సందర్శించి తగు సూచనలు అందించినట్లు అలాగే డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రదీప్ రెడ్డి ఆత్మకూరు మండలంలోని (6) వైద్య శిబిరాలను సందర్శించినట్లు డైరెక్టర్ కి తెలియజేయడం జరిగింది. డి ఎం హెచ్ ఓ ఆదేశాల మేరకు జాతరలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి భక్తులకు సూచనలు ఫ్లెక్సీల ద్వారా ప్రదర్శించినట్లు అలాగే అగ్రంపాడు ప్రధాన వైద్యశాలలో (10) పడకలు అన్ని అత్యవసర మందులతో పాటు ప్రజలకు అవగాహన కలిగించేం దుకు ఆరోగ్య ప్రదర్శనశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ మేడారం జాతరకు వెళ్లే భక్తులకు వైద్య సేవలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అన్నారు. మేడారం ప్రధాన రహదారిలో ఉన్న ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24/7 సేవలు అందించాలని ,108 ఇతర లైన్ డిపార్ట్మెంట్స్‌తో సమన్వయంతో పనిచేయా లన్నారు. హనుమకొండ జిల్లాలోని మినీ సమ్మక్క సారలమ్మ జాతరతో పాటు బస్ స్టేషన్ రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన (22) వైద్య శిబిరాలలో భక్తులకు మెరుగైన సేవలందించాలన్నారు. ఆయనతో పాటు డాక్టర్ నర్సింగరావు, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ టీ మాధవరెడ్డి ,జునేడి, హెచ్ ఈ ఓ కే.సంపత్‌లు కావలసిన ఏర్పాట్లలో పాల్గొన్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**

మమ్మల్ని అనుసరించండి X @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల యొక్క వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**ఇ-టెండరు నెం.ఇ.29సిటిఆర్‌డిఎస్‌సి_12-2025-26, తేది: 27.01.2026 ఆహ్వానిస్తూ ప్రకటన** PUB/1819/26

భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్మాణం, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు టెండరింగ్ యొక్క రెండు ప్యాకెట్ సిస్టంలో దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

**క్ర.సం.: 1 ఎన్ఐటి నెం.:** ఇ29సిటిఆర్‌డిఎస్‌సి_12-2025-26, తేది: 22.01.2026, **పని పేరు:** టెండరు నెం. ఇ29సిటిఆర్‌డిఎస్‌సి_12-2025-26, తేది: 22.01.2026. దక్షిణ మధ్య రైల్వే యొక్క నాందేడ్ డివిజన్‌లో 1) పర్భనీ-పర్లివైజ్యనాథ్ సెక్షన్ మధ్య డబ్లింగ్ కు సంబంధించి గంగాకేర్ యార్డు వద్ద ప్రతిపాదిత యార్డు ఏర్పాట్లు మరియు 2) సికింద్రాబాద్ ఎండ్‌పై బైపాస్ టేకాఫ్ వరకు ముద్ఖేడ్ యార్డు నుండి డబుల్ లైన్‌తో సహా ముద్ఖేడ్-ఆదిలాబాద్ మరియు ముద్ఖేడ్- సికింద్రాబాద్ లైన్లు అనుసంధానిస్తూ ముద్ఖేడ్ జంక్షన్ వద్ద ముద్ఖేడ్ బైపాస్ లైన్ దృష్ట్యా ప్రస్తుతమున్న ఓహెచ్ఇ నకు మార్పులతో సహా 65 చ.మి.మీ కాటినరీ మరియు 107/150 చ.మి.మీ హెచ్‌డిజి కాపర్ కాంటాక్ట్ వైర్ తో సింగిల్ ఫేజ్ ఎసి ట్రాక్షన్ ఓవర్‌హెడ్ ఎక్విప్‌మెంట్ 2x25కెవి, 50హెచ్‌జడ్, ఎల్‌టి సరఫరా ట్రాన్స్‌ఫార్మర్ స్టేషన్ల యొక్క డిజైన్, సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పనిచేయించుట. **వివరాలు - అంచనా విలువ:** రూ. 15,12,09,525.76, ఇఎండి/బిడ్ సెక్యూరిటీ రూ.: 9,06,100.00/-, డాక్యుమెంట్ ధర: ఆన్‌లైన్ టెండరు డాక్యుమెంట్‌ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకొనగలరు. పూర్తిచేయు కాలం: 09 నెలలు. ముగింపు తేది: 19.02.2026న 15.00 గం.లకు.

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ http://ireps.gov.in నకు లాగిన్ కండి.
2) బిడ్డరు IREPS.gov.in ద్వారా బిడ్ సెక్యూరిటీ ఏర్పాటు చేయాలి లేదా భారతదేశములోని షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకు నుండి బ్యాంకు గ్యారంటీ బాండ్‌గా సమర్పించాలి. బ్యాంకు గ్యారంటీ బాండ్ అనుబంధం-VII ప్రకారం ఉండాలి మరియు అది బిడ్ చెల్లుబాటయ్యే కాల వ్యవధి తరువాత 90 రోజులు కాల వ్యవధి కొరకు చెల్లుబాటవ్వాలి. డిమాండ్ డ్రాఫ్ట్, బ్యాంకర్స్ చెక్, డిపాజిట్ రసీదులు, ఎఫ్‌డిఆర్ మొదలగు వాటి ద్వారా స్వయంగా చెల్లింపులు అనుమతించబడవు.
3) టెండరుదారు టెండరు ముగింపునకు 15 రోజుల కాలవ్యవధి అయిన టెండరు సమర్పించు కాలంలో వారి ఆఫరును ఆన్‌లైన్‌లో సమర్పించాలి.
4) టెండరుదారు టెండరు సమర్పించు కాల వ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును) కొరకు దయచేసి గమనించగలరు.

**చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/నిర్మాణం/సికింద్రాబాద్**

**బహిరంగ ఇ-టెండరు ప్రకటన నెం.లు సి/ఇ.29/ఇఎల్ఇసి/ఎం/ ఎస్‌సి/35 &36/ఓఇడబ్ల్యు/ఓటి/2025-26 తేది: 24.01.2026** PUB/1820/26

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు దిగువ సంతకందారు 16.02.2026న 15.00 గం.ల వరకు దిగువ పని కొరకు ఇ-టెండరు ఆహ్వానిస్తున్నారు.

**క్ర.సం.: 1 ఇ-టెండరు నెం.:** ఇ-టెండరు నెం. సి/ఇ.29/ఇఎల్ఇసి/ఎం/ఎస్‌సి/35/ఓఇడబ్ల్యు/ఓటి/2025-2026, ఇ-టెండరు నెం. ఇ-ఎం-ఎస్‌సి-35-ఓటి-2025-26, **పనిపేరు:** సికింద్రాబాద్ డివిజన్ - విద్యుత్ నిర్వహణ విభాగం - విద్యుత్ సరఫరా ఏర్పాట్లు యొక్క విశ్వసనీయత మెరుగుపర్చుటకు ఎంఎల్‌వై- కెజడ్‌జె సెక్షన్, ఎస్ఎస్ఎఫ్-వికెబి సెక్షన్ మరియు బిబిడిఆర్-పిఆర్ఎల్ఐ సెక్షన్ క్రిందకు వచ్చే సర్వీసు భవనాలు/కాలనీలు మొదలగు వాటికి యుజి కేబుల్స్‌లోకి ఓహెచ్ లైన్స్ మార్పుట. **టెండరు విలువ (రూ.):** 7,07,17,503.20, **ఇఎండి (రూ.):** 5,03,600.00, **సిటిఎఫ్ (రూ.):** 0.00. పూర్తి చేయు కాలం: 06 నెలలు.

**క్ర.సం.: 2 ఇ-టెండరు నెం.:** ఇ-టెండరు నెం. సి/ఇ.29/ఇఎల్ఇసి/ఎం/ఎస్‌సి/36/ఓఇడబ్ల్యు/ఓటి/2025-2026, ఇ-టెండరు నెం. ఇ-ఎం-ఎస్‌సి-36-ఓటి-2025-2026, **పనిపేరు:** సికింద్రాబాద్ డివిజన్ - విద్యుత్ నిర్వహణ విభాగం: షెడ్యూలు-ఎ - ఎస్ఎస్ఎఫ్ & హెచ్‌వైబి డిపోల పరిధిలో సిబ్బంది క్వార్టర్లు మరియు సర్వీసు భవనాలలో కాలం చెల్లిన ఆర్‌సిసి బిలు / ఎంసిబిలు / ఎంసిసిబిలు / ఎల్‌టి ప్యానల్స్ మెరుగుపర్చుట. షెడ్యూలు-బి - ఎస్‌సి డివిజన్‌లో ఎనర్జీ ఎఫీషియంట్ ఫ్యాన్స్ (బిఎల్‌డిసి) తో కన్వెన్షనల్ సీలింగ్ / వాల్ మౌంటెడ్ / పెడస్టల్ ఫ్యాన్స్ మెరుగుపర్చుట - విద్యుత్ ఏర్పాట్లు. **టెండరు విలువ (రూ.):** 3,58,51,761.80, **ఇఎండి (రూ.):** 3,29,300.00, **సిటిఎఫ్ (రూ.):** 0.00. పూర్తి చేయు కాలం: 06 నెలలు.

1) టెండరు నిబంధనలు / ఇతర వివరాలు ఐఆర్ఇపిఎస్ వెబ్‌సైట్ www.ireps.gov.in లో టెండరు డాక్యుమెంట్లలో అందుబాటులో కలవు. వాటిని డౌన్‌లోడ్ చేసుకొని పాల్గొనగలరు మరియు ఏవేని మార్పుల కొరకు వీక్షించగలరు.
2) టెండరు ప్రకటన సీనియర్ డిఇఇ (నిర్వహణ), సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారి కార్యాలయములో ఉన్న నోటీసు బోర్డులో కూడా ఉంచబడినది. అన్ని పనిరోజులలో చూడగలరు.
3) ఏ కారణం చూపకుండానే టెండరును రద్దు చేయు హక్కు రైల్వే వారు కలిగి ఉన్నారు.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (నిర్వహణ)/సికింద్రాబాద్.**

**బహిరంగ టెండరు ప్రకటన నెం.బి-ఇ29-టిఆర్‌డి-టిఎస్‌డిఆర్-37-2025-26 తేది:22.01.2026** PUB/1821/26

**టెండరు నెం.:** బి-ఇ29-టిఆర్‌డి- టిఎస్‌డిఆర్-37-2025-26 **పనిపేరు:** విజయవాడ డివిజన్ - తుని, ఎకెపి వద్ద సిఓపి షెల్టర్లు ఏర్పాటు చేయుట మరియు ప్లాట్‌ఫారంనకు మెరుగుపర్చుట మరియు తుని & ఎకెపి స్టేషన్ల వద్ద ఇతర ప్రయాణీకుల సదుపాయాలతో సహా వైఎల్ఎం స్టేషన్ల వద్ద ప్లాట్‌ఫారం యొక్క మిగిలిన పొడవుకు సంబంధించి ఓహెచ్ఇ నకు చేర్పులు మరియు మార్పులు. **సుమారు విలువ (రూ.):** 3,36,76,389.28. **పూర్తి చేయు కాలం:** 12 నెలలు. **బిడ్ సెక్యూరిటీ (ఇఎండి) (రూ.):** 3,18,400.00. **ముగింపు తేది:** 13/02/2026, **టెండరు ఫారం ధర(రూ.):** లేదు.

పూర్తి వివరాలు మరియు నిబంధనల కొరకు www.ireps.gov.in వద్ద మా సైట్ దర్శించండి.
**గమనిక:** ఒకవేళ తెరచు తేదీ సెలవుదినమైతే టెండరు మరుసటి పని దినమున తెరువబడును.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/టిఆర్‌డి/విజయవాడ**

**బహిరంగ టెండరు ప్రకటన నెం.బి-ఇ29-టిఆర్‌డి-టిఎస్‌డిఆర్-38-2025-26 తేది:22.01.2026** PUB/1822/26

**టెండరు నెం.:** బి-ఇ29-టిఆర్‌డి- టిఎస్‌డిఆర్-38-2025-26 **పనిపేరు:** విజయవాడ డివిజన్ - జిడివి-ఎంటిఎం సెక్షన్: గుడివాడ మరియు మచిలీపట్నం రైల్వే స్టేషన్ మధ్య రైల్వే కి.మీ. 2/8-10 వద్ద ఇపిసి లో ఎన్‌హెచ్(ఓ) పరిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో పట్టణం పొడవునా పోతున్న గుడివాడ ఒకసారి మెరుగుపరిచే విధంగా 9+660 నుండి రోడ్డు మెరుగుపర్చుటతో సహా ఎన్‌హెచ్ 165 యొక్క కి.మీ. 231+700 వద్ద జిడివి-ఎంటిఎం సెక్షనులో ఎల్‌సి నెం.3ఇ/ఎస్‌పిఎల్3 పునఃస్థాపనలో స్పాన్ యొక్క రెండు లేన్ రోడ్డు ఓవర్ బ్రిడ్జి యొక్క నిర్మాణ ప్రతిపాదనకు సంబంధించి ఓహెచ్ఇ నకు చేర్పులు మరియు మార్పులు. **సుమారు విలువ (రూ.):** 66,21,525.48. **పూర్తి చేయు కాలం:** 12 నెలలు. **బిడ్ సెక్యూరిటీ (ఇఎండి) (రూ.):** 1,32,400.00. **ముగింపు తేది:** 19/02/2026, **టెండరు ఫారం ధర (రూ.):** లేదు.

పూర్తి వివరాలు మరియు నిబంధనల కొరకు www.ireps.gov.in వద్ద మా సైట్ దర్శించండి.
**గమనిక:** ఒకవేళ తెరచు తేదీ సెలవుదినమైతే టెండరు మరుసటి పని దినమున తెరువబడును.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/టిఆర్‌డి/విజయవాడ**

A2303

తదుపరి టెండరు షరతులు/వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దయచేసి వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.


# ముంచుకొచ్చిన మున్సిపల్ ఎన్నికలు

- ఖరారు కానీ అభ్యర్థుల జాబితా
- పార్టీ కోసం పనిచేసిన వారికి దక్కని అవకాశం
- మొదలైన నామినేషన్ల ప్రక్రియ
- జాడ లేని పార్టీల అధ్యక్షులు




**నిర్మల్, జనవరి 28(ప్రజాదర్బార్, ప్రతినిధి)**

అదిగో వచ్చే...ఇదిగో వచ్చే... అంటూ ఉండగానే మున్సిపల్ ఎన్నికలు ముంచుకొచ్చాయి...నోటిఫికేషన్ వచ్చిన మరుసటి రోజు నుండే నామినేషన్ల స్వీకరణకు తేదీ ఖరారు చేయడంతో అభ్యర్థులు అయోమయంలో పడ్డారు... అన్ని రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను ఖరారు చేయకపోవడంతో ఆశావాహుల్లో అయోమయం నెలకొంది. ఖరారు కానీ అభ్యర్థుల జాబితా... నిర్మల్ జిల్లాలోని నిర్మల్, ఖానాపూర్, బైంసా మున్సిపాలిటీలలో ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో ఏ ఒక్క రాజకీయ పార్టీ తమ అభ్యర్థుల జాబితాను ప్రకటించలేదు. దీంతో పార్టీ టికెట్లను ఆశిస్తున్న ఆశావాహులు అయోమయంలో పడ్డారు. ఎవరికివారు టికెట్లు వస్తాయనే ధీమాతో ఆయా వార్డుల్లో కలియ తిరుగుతూ ప్రచారం చేసుకుంటున్నారు. మూడు మున్సిపాలిటీలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. తలరాతను మార్చిన రిజర్వేషన్లు... మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆశావాహుల తలరాతలను మార్చేశాయి. ఎన్నికల్లో పోటీ చేయాలనే దృఢ సంకల్పంతో కొందరు ఆయా వార్డుల్లో వివిధ రకాల సేవ, సామాజిక కార్యక్రమాలను చేపట్టడం, ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలను ఇప్పించడంలో కృషి చేశారు. అయితే రిజర్వేషన్ల వల్ల ఆయా వార్డుల్లో పనిచేసిన వారికి పోటీ చేసే







అవకాశం దక్కకుండా పోయింది. రిజర్వేషన్ల ప్రక్రియ సక్రమంగా జరగలేదని పలువురు అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. పోటీ చేయాలనుకున్న వార్డుల్లో రిజర్వేషన్లు అనుకూలంగా రాకపోవడంతో పక్కవార్డులకు వలస పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు అభ్యర్థులు వాపోయారు. దీంతో పార్టీ కోసం ఏళ్లుగా కష్టపడి పని చేసినవారికి పోటీ చేసే అవకాశం దక్కకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాడ లేని పార్టీల అధ్యక్షులు... మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ అభ్యర్థుల ఎంపిక ప్రారంభం కాలేదు. వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షుల జాడ కనిపించడం లేదు. ప్రధాన పార్టీలైన బిజెపి,కాంగ్రెస్ పార్టీల అధ్యక్షుల జాడ కనిపించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అభ్యర్థుల ఎంపిక విషయాన్ని ఆయా మునిసిపాలిటీలలో తాజా మాజీ ఎమ్మెల్యేలే అభ్యర్థుల ఎంపికలను నిర్వహిస్తున్నారు. వారికి అనుకూలంగా ఉన్నవారికి టికెట్లు ఇప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. పార్టీ కోసం పనిచేసిన వారి కన్నా వారికి అనుకూలంగా ఉన్న వారికే టికెట్లు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయని పలువురు ఆశావాహులు బాహాటంగానే ఆరోపిస్తున్నారు. మొదలైన నామినేషన్ల ప్రక్రియ... మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆశావాహులకు తీపి కవరు రానే వచ్చింది. దీంతో ఎన్నికల్లో పోటీ చేసేందుకు పెద్ద సంఖ్యలో ముందుకు వస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీల నుండి అభ్యర్థులు బరిలోకి దిగేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. బుధవారం నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో మున్సిపల్ కార్యాలయం ఆవరణ ఆశావాహులు, అనుచరులతో కిటకిటలాడుతోంది.

# నామినేషన్ల స్వీకరణ పారదర్శకంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**బాన్సువాడ ప్రతినిధి ప్రజాదర్బార్ :**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల స్వీకరణ పారదర్శకంగా నిర్వహించాలని నిజామాబాద్ కలెక్టర్, కామారెడ్డి ఇంఛార్జి కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం బాన్సువాడ మండలంలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను బుధవారం సందర్శించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల పరిశీలించి సిబ్బందికి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్నికల విధుల పట్ల పూర్తి జాగ్రత్తతో వ్యవహరించాలని జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయాల్లో నామినేషన్ స్వీకరణ ప్రక్రియను, నామినేషన్ ఫారాలు, రిజిస్టర్లను పరిశీలించారు. మొదటి రోజు ఆయా డివిజన్లు, వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన తదితర అన్ని ప్రక్రియలు ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రోజువారీగా వెంటనే టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను సక్రమంగా దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుబడి పాటిస్తూ, ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 30వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని తెలిపారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు సంబంధిత మున్సిపాలిటీ పరిధిలోని ఏదైనా డివిజన్, వార్డులో ఓటరుగా నమోదై ఉండవచ్చని తెలిపారు. అయితే ప్రతిపాదకులు (ప్రపోజర్స్) మాత్రం అదే డివిజన్ వార్డుకు చెందిన ఓటరై ఉండాలని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో అన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో ఓటర్ల జాబితాలను అందుబాటులో ఉంచామని, నామినేషన్ పత్రాల పరిశీలన కోసం అవసరమైన సిబ్బందిని నియమించామని తెలిపారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించబడతాయని, ఎవరూ కూడా ఎలాంటి అపోహలు లేదా సందేహాలకు గురికావద్దని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి,బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు, మేనేజర్ మల్లికార్జున్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ దత్తరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలు

- ప్రభుత్వంపై భారం లేకుండా సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణం
- భూభారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ ఊ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**పటాన్ చెరు, జనవరి 28, (ప్రజాదర్బార్):**

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను పూర్తిగా పారదర్శకంగా, అవినీతి రహితంగా ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక సంస్కరణలు అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పటాన్చెరు మండలం కర్ధనూర్ గ్రామంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల కాంప్లెక్స్కు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ ఊ స్టాంప్స్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు సౌకర్యవంతంగా, అత్యాధునిక సదుపాయాలతో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా నిర్మిస్తున్నామన్నారు. మొదటి విడతగా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోపల ఉన్న 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఇంటిగ్రేటెడ్ కార్యాలయములో 11 క్లస్టర్లుగా ఏర్పాటు చేస్తున్నట్లు నిర్ణయించామని తెలిపారు . అందులో భాగంగా నేడు సంగారెడ్డి జిల్లా కర్దనూర్లో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. దీనికి సుమారు మూడు ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. 20వేల ఎస్ఎఫ్టీలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వంపై భారం పడకుండా ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో రాజ్ పుష్ప ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఎక్స్టెన్ ప్రైవేట్ లిమిటెడ్కు నిర్మాణ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రాబోయే ఆరు నెలల్లో అధునాతన హంగులతో భవన నిర్మాణం పూర్తి చేయాలని సూచించినట్లు చెప్పారు. అలాగే కనీసం ఐదేళ్ల పాటు ఆయా భవనాల నిర్వహణ బాధ్యత కూడా నిర్మాణ సంస్థలదే ఉండేలా నిబంధనలు పొందుపరిచామని మంత్రి స్పష్టం చేశారు. అధునాతన హంగులతో..... ఈ సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో కొత్తగా పెళ్లి రిజిస్ట్రేషన్కు వచ్చే జంటలకు, చిన్న పిల్లలతో వచ్చే తల్లులకు, దివ్యాంగులకు వయోవృద్ధులకు, పేద ప్రజలకు అవసరమైన అన్ని అధునాతన హంగులతో ఫైవ్ స్టార్ వసతులతో, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా సామాన్య ప్రజలకు అందుబాటులో తేనున్నామని తెలిపారు. భవిష్యత్తులో అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు శంకుస్థాపనలు చేసి, పూర్తి హంగులతో భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. రాజ్ పుష్ప సంస్థ తమ స్వస్థలమైన కరీంనగర్ జిల్లాలో కూడా ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మించేందుకు ముందుకు రావడాన్ని అభినందించారు. రాజ్ పుష్పతో పాటు అపర్ణ వంటి ఇతర సంస్థలు కూడా ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లే, భూమికి భూధార్ మ్యాప్ను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. భూభారతి కార్యక్రమం ద్వారా ఎక్కడ రిజిస్ట్రేషన్ జరిగినా ఒకే ప్లాట్ఫారంలో భూమి వివరాలు, సరిహద్దులు, నిషేధిత సర్వే నెంబర్ల వివరాలు లభించే విధంగా వ్యవస్థను రూపొందిస్తున్నట్లు చెప్పారు. కొత్త యాప్ ద్వారా డబుల్, ట్రిపుల్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ భూములు అక్రమ రిజిస్ట్రేషన్లను జరుగకుండా ఉంటుందని స్పష్టం చేశారు. భూధార్ కార్డు పూర్తయ్యాక పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. అధునాతన టెక్నాలజీతో భూములు సర్వే చేపడుతున్నామని అందుకు 5500 మంది లైసెన్స్ కలిగిన సర్వేయర్లను నియమించామన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సర్వేలు నిర్వహించేందుకు ఆధునిక పరికరాలు



కొనుగోలు చేశామని చెప్పారు. భూ సమస్యలు తగ్గితే జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులు రాష్ట్రానికి మరింతగా వస్తాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రానికి పటాన్చెరు పారిశ్రామిక హబ్గా మారిందని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి గారు దావోస్ పర్యటనలో 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. దేశాన్ని ప్రపంచంలో మూడో స్థానానికి తీసుకురావాలంటే భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల ప్రజలకు అనేక భూ సమస్యలు వచ్చాయని, దాని కారణంగా ప్రజలు ఆందోళనలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా ఆ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్లు ఊ స్టాంప్స్ శాఖ కమిషనర్ రాజీవగాంధీ హనుమంతు మాట్లాడుతూ... రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం సుమారు రూ.14,500 కోట్ల ఆదాయం సమకూరుతోందని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 144 సబ్ రిజిస్టర్ కార్యాలయాలు పనిచేస్తున్నాయని, ఓఆర్ఆర్ పరిధిలోని మరియు వెలుపల ఉన్న కార్యాలయాలను క్లస్టర్లుగా ఏర్పాటు చేసి సమీకృత భవనాలు నిర్మించాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుందని చెప్పారు. పటాన్చెరు పరిధిలో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం మంజూరుతో పాటు సమీకృత సబ్ రిజిస్టర్ కార్యాలయ భవన నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ప్రతిరోజూ రిజిస్ట్రేషన్లు, స్టాంపు కొనుగోలు తదితర సేవల కోసం అధిక సంఖ్యలో ప్రజలు వస్తుంటారని, వారి సౌకర్యార్థం ఒకే భవనంలో అన్ని సేవలు అందించే విధంగా ఈ సమీకృత కార్యాలయాలను అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫయీమ్, జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్లు , ఆర్డీఓ, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి , రాజ పుష్ప ఇంఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల



అధికారులు, డాక్యుమెంట్ రైటర్లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న హుస్నాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్..!

**మంత్రులు తుమ్మల, పొన్నం సమక్షంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరిక హుస్నాబాద్ పట్టణ అభివృద్ధి మరింత ముందుకు తీసుకెళ్తా.. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**






**హుస్నాబాద్ జనవరి 28 ప్రజా దర్బార్**

హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో టిఆర్ఎస్ కు గట్టి ఎదురుదెబ్బ తలిగింది హుస్నాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న వైస్ చైర్మన్ ఐలేని అనితా శ్రీనివాస్ రెడ్డి,మరియు హుస్నాబాద్ మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న తన అనుచరులతో బుధవారం బిఆర్ఎస్ పార్టీ కి గుడ్ బై చెప్పి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు , పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల సన్నహక సమావేశం స్థానిక పట్టణం కేసీఆర్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పట్టణ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతోటి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆమె మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత ప్రకటించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణాన్ని అన్ని విధాలుగా విద్య, వైద్యం, వ్యవసాయ టూరిజం ఇలా అనేక రంగాలలో అభివృద్ధి చేయాలనే సంకల్పంతోటి ముందుకు తీసుకు వెళు తున్నానని ఇంకా అందరి సహకారం కావాలనే ఉద్దేశంతోటి మున్సిపల్ ఎన్నికల్లో ముందుకెళ్లి 20 వార్డులలో కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపించడానికి ప్రజలందరి సహకారం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, సింగిల్ విండో మాజీ చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిత్తారి రవీందర్, అక్కు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు సీనియర్ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా ఎన్నికల అధారిటీ ఆదర్శ్ సురభి**



**వనపర్తి జిల్లా ప్రతినిధి 28 జనవరి ( ప్రజా దర్బార్ )**

వనపర్తి జిల్లా మున్సిపల్ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో, ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని రాజకీయ పార్టీలు నియమావళి, నిబంధనలకు కట్టుబడి ఉండాలని జిల్లా ఎన్నికల అధారిటీ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల నిబంధనల పై అవగాహన కల్పించేందుకు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీల పరిధిలో 80 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థులు జనవరి 28 నుండి 30వ తేదీ వరకు నామినేషన్లు వేసుకోవచ్చని, ఉదయం 10-30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్దేశించిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు వేసుకోవాల్సిందిగా సూచించారు. నామినేషన్లు వేయడానికి చివరి తేదీ జనవరి 30, సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే అని తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో రిటర్నింగ్ అధికారి (=ఉ) గదిలోకి అభ్యర్థితో పాటు గరిష్టంగా ముగ్గురు సభ్యులకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. అభ్యర్థిని ప్రతిపాదించే వ్యక్తి తప్పనిసరిగా అదే వార్డుకు చెందిన ఓటరై ఉండాలని, పోటీ చేసే అభ్యర్థి సదరు మున్సిపాలిటీ పరిధిలోని ఏ వార్డు ఓటరైనా అయి ఉండవచ్చని తెలిపారు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన (గాఖతీబ్అఅ) ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరుగుతుందని, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు నిర్వహించబడుతుందని తెలియజేసారు.వార్డు స్థానాలకు పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ వేయడానికి జనరల్ అభ్యర్థి కి రూ.2500, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.1,250 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. పోటీ చేసే అభ్యర్థులు ఏదైనా రిజిస్టర్డ్ బ్యాంకులో కొత్తగా బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి ఆ ఖాతా నుంచి మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు రాజకీయ పార్టీలన్నీ సహకరించాలని కలెక్టర్ కోరారు.

ఎన్నికల ప్రచారం కోసం సంబంధిత పార్టీల అభ్యర్థులు ముందస్తుగా తహసిల్దార్ నుంచి అనుమతులు తీసుకోవాలని సూచించారు. సంబంధిత రాజకీయ పార్టీల అభ్యర్థులు నామినేషన్ విత్ డ్రా చేసుకునే నాటి కల్లా ఫామ్ బి సమర్పించేలా చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల్లో చైర్మన్ పదవులలో ఎస్టీలకు తీవ్ర అన్యాయం

**రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్**




**మరిపెడ ప్రజాదర్బార్ జనవరి 28:-**

రాష్ట్రంలో 123 మున్సిపాలిటీలు ఉండగా, ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 14 తేదీ: 13-01-2026 ప్రకారం ఎస్టి లకు కేవలం 5 చైర్మన్ పోస్టులు మాత్రమే కేటాయించడం జరిగింది కానీ రావాల్సినవి 7 చైర్మన్ లు అని తెలియజేసారు మున్సిపాలిటీల్లో మొత్తం 2,996 వార్డులు ఉండగా, అధికారిక అనేక్సురే ప్రకారం ఎస్టి లకు 180 వార్డులు కేటాయించారు ఇది 6 శాతం. 2011 జనగణన ప్రకారం ఎస్టి జనాభా వార్డుల్లో 5.8% శాతం, చైర్మన్ పోస్టుల్లో కేవలం 4.13 శాతం మాత్రమే ఇవ్వడం సరి అయినది కాదు రావాల్సిన వాట ప్రకారం 7 చైర్మన్ లు రావాల్సిన అవసరం ఉంది అని తెలియ చేశారు ఈ ప్రభుత్వం లో ఉన్న గిరిజన నాయకులు కాంగ్రెస్ లో ఉన్న నాయకులు దీని కి బాధ్యత వహించాలి లేకుంటే జాతి ద్రోహులు గా మిగులుతారు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గూడెంలో జాతీయ క్షయ నిర్మూలన శిబిరం



**దండేపల్లి, జనవరి 28(ప్రజా దర్బార్) :**

దండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో దండేపల్లి మండలం గూడెం గ్రామంలో జాతీయ క్షయ నివారణ వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సతీష్ ఆధ్వర్యంలో 85 మందికి ఎక్సరే,15 మంది నుండి నమునాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు జి రామ్ జి ఉపాధి హామీ నిధులు : రాజన్న సిరిసిల్ల జిల్లా




**ఎల్లారెడ్డిపేట, ప్రజాదర్బార్ :**

ఎల్లారెడ్డిపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్లకు జి రాం జి ఉపాధి హామీ నిధుల నుండి 60 వేల రూపాయల చొప్పున మంజూరయ్యాయని మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య బుధవారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో మొదటి దశ బేస్మెంట్ కు లక్ష రూపాయలు రెండవ దశ గోడలకు లక్ష రూపాయలు మూడవ దశ స్లాబ్ వేసిన తర్వాత రెండు లక్షలు కాగా ఇందులో 60 వేల రూపాయలు ఉపాధి హామీ నిధుల నుండి సంబంధిత లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు దీనిలో భాగంగానే నారాయణపూర్ లో ఇందిరమ్మ లబ్ధిదారులైన లద్దునూరు జానవ్వ. దరిపెల్లి మంగ. పూదరి భవాని. భారతం సింధుజ. మానేపల్లి సుజాత. దొమ్మాటి దేవలక్ష్మి. తొగరి పుష్ప కమటం స్రవంతి లకు 60 వేల రూపాయల చొప్పున వారి ఖాతాల్లో జి రామ్ జి నిధుల నుండి జమ చేయడం జరిగిందన్నారు అలాగే మండలంలో అన్ని ఇందిరమ్మ ఇండ్లకు ఇదే పద్ధతి కొనసాగుతుందని తెలిపారు మొదటి దశ లో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకొని వారిని రద్దుచేసి వారి స్థానంలో వారం రోజుల వ్యవధిలో ఇతరులకు ఇవ్వడం జరుగుతుందన్నారు ఏప్రిల్ మాసంలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు నిరు పేదలకు మంజూరు అవుతాయని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నిష్పక్షపాతంగా నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే కాంగ్రెస్ పార్టీ నాయకులను కానీ కార్యకర్తలను గాని సంప్రదించవచ్చున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

## జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి నియామకం

**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పీఆర్ అతిథి గృహంలో అందుబాటులో ఉంటారు**



**రాజన్న సిరిసిల్ల, జనవరి - 28**

తెలంగాణ రెరా సెక్రటరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. జిల్లా కేంద్రంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహంలో అందుబాటులో ఉంటారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏమైనా ఫిర్యాదులు చేయాలనుకునే వారు వారిని సంప్రదించాలని డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

## సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా బియ్యని శివకుమార్ నియామకం



**ముత్తారం, జనవరి 28 (ప్రజాదర్బార్)**

ముత్తారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా మైదంబండ గ్రామ సర్పంచ్ బియ్యని శివకుమార్ను నియమించినట్లు రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రకటించారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన బియ్యని శివకుమార్ మాట్లాడుతూ,తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబుకు,అలాగే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ దుద్దిల్ల శ్రీను బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా తన నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజిద్ పాషా,బీసీ సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడవెన సంపత్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోవిందుల పద్మ,అలాగే సర్పంచ్లు చిలివేరి జ్యోతి-లక్ష్మణ్,మెంగని సమత-తిరుపతి,పెగుడ తిరుమల-కుమార్,రాపెల్లి రాజయ్య,బొంతల అన్నపూర్ణ-ఉపేందర్,గడ్డం రాజేశం,తాని ప్రభాకర్,ఇండ్ల కృష్ణవేణితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.సర్పంచ్ల సమస్యల పరిష్కారం,గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేస్తానని ఈ సందర్భంగా బియ్యని శివకుమార్ హామీ ఇచ్చారు.



## జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో ప్రారంభమైన ఎన్నికల నామినేషన్ ప్రక్రియ




**జగిత్యాల, జనవరి 28 ,(ప్రజాదర్బార్)**

మున్సిపాలిటీల ఎన్నికలలో భాగంగా జగిత్యాల పట్టణంలోని 50 వార్డులో నామినేషన్ల ప్రక్రియ బుధవారం రోజున ప్రారంభమైంది 2026 జనవరి 28వ తేదీ నుండి జనవరి 30వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ అలాగే జనవరి 31వ తేదీ న పరిశీలన ఫిబ్రవరి మూడవ తేదీ వరకు నామినేషన్ ఉపసంహరణ అదే రోజున తుది జాబితా ఖరారు. ఫిబ్రవరి 11వ తేదీన జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించ బడును ఫిబ్రవరి12వ తేదీన రీపోలింగ్ కోసం ముందు జాగ్రత్తగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు ఫిబ్రవరి13వ తేదీ ఫలితాలు వెల్లడి. ఈనెల 28 నుండి 13వ తేదీ




వరకు 17 రోజులు జగిత్యాల జిల్లాలోని మున్సిపల్ లలో ఎన్నికల వాతావరణం.జగిత్యాల పట్టణంలో గల 50 వార్డులకు గాను రెండు నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే17 కౌంటర్లును ఏర్పాటు చేశారు జగిత్యాల చైర్మన్ పదవి బీసీ మహిళకు రిజర్వ్ చేయబడింది.ఈ నామినేషన్ల ప్రక్రియ సంబంధించి జగిత్యాల మున్సిపల్ అధికారులు మరియు కమిషనర్ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు.ఇక జగిత్యాల నియోజకవర్గం పరిధిలోని రాయికల్ లో 12 వార్డులకు ఒక నామినేషన్ కేంద్రం చైర్మన్ పదవి జనరల్ గా కేటాయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్



స్పందన మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందనీ.ఒకటో వార్డు నుంచి 21 వ వార్డు వరకు నామినేషన్లు మున్సిపల్ కార్యాలయంలో స్వీకరించబడతాయని ఆర్వోలు కార్యాలయంలో ని మొదటి అంతస్తులో అందుబాటులో ఉంటారు అని తెలిపారు 22వ వార్డు నుండి 50 వ వార్డు వరకు పట్టణంలోని మెప్మా కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ జరుగుతుంది అందుకు సంబంధించి ఆర్వోలు అందుబాటులో ఉంటారు అని తెలిపారు హెల్ప్ డెస్క్ కూడా ఏర్పాటు చేశాం అని అన్నారు మున్సిపల్ కార్యాలయంలోని అన్ని విభాగాల సమన్వయంతో నామినేషన్లకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పటిష్టంగా ఏర్పాటు చేసారు భద్రతాపరమైన సమస్యలు తలెత్తకుండా పోలీసు వారు భద్రత చర్యలుతీసుకున్నారు.

## యథేచ్ఛగా మొరం దందా..

## కరిగిపోతున్న కొండలు- కాసులు కురిపిస్తున్న మట్టి





**దండేపల్లి, జనవరి 28(ప్రజా దర్బార్) :**

దండేపల్లి మండలం గూడెం గ్రామంలో ని సత్యనారాయణ స్వామి ఆలయ సమీపంలో ఉన్న గుట్టలను అక్రమంగా ప్రోక్లయనర్ తో రాత్రి వెలలో తవ్వుతూ ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్న వారి అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతున్న అధికారులు మాత్రం అటు వైపు కన్నేతి చూడటం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కళ్ళముందే కొండలు కరిగిపోతున్నా, అక్రమార్కుల జేబులు నిండుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని గ్రామస్థులు వాపోతున్నారు. మైనింగ్ చట్టాలను తుంగలో తొక్కి, రాత్రికి రాత్రే జేసీబీలతో భూమాత గర్భాన్ని చీల్చేస్తున్నారు. పగలు నిశ్శబ్దంగా ఉంటూ, రాత్రి 10 దాటిన తర్వాత వందలాది టిప్పర్లతో మొరం తరలిస్తున్నారు. నిర్ణీత లోతు కంటే ఎక్కువ తవ్వడం వల్ల భూగర్భ జలాలు అట్టడుగుకు పడిపోతున్నాయి,ఈ అక్రమ తవ్వకాల వల్ల కేవలం భూమి మాత్రమే కాదు, ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోంది, కొండల పైన, చుట్టుపక్కల ఉన్న పచ్చని చెట్లను యంత్రాలతో కూల్చేస్తున్నారు. టిప్పర్లు తిరగడం వల్ల రేగే ధూళి వల్ల స్థానిక గ్రామస్తులు శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీనరేజ్ రుసుము చెల్లించకుండా కోట్లాది రూపాయల ఖజానాను అక్రమార్కులు కొల్లగొడుతున్నారు. అధికారుల అండదండలతోనే ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇక్కడ అక్రమార్కులకు రెండు లాభాలు ఉన్నాయి. గుట్టలను యంత్రాలతో తవ్వడం వల్ల మొరంతో పాటుగా బెస్మెట్ రాయి కూడా రావడంతో వాటిని కూడా అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు.ఇంత జరుగుతున్న అధికారులు ఏమాత్రం పట్టనట్లుగా ఉండటం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదంతా వారికి తెలిసే జరుగుతుందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎది ఏమైనా అధికారులు స్పందించి ఎంతో విలువైన గుట్టలు మాయకాకుండా కాపాడాలని పలువురు కోరుతున్నారు.ఈ విషయం పై మైనింగ్ ఏడి జగన్మోహన్ ను వివరణ కోరగా మొరం తవ్వకాలకు ఎవరికీ అనుమతులు లేవని,ఎవరైనా అక్రమంగా మొరం తవ్వకాలు సాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## మచ్చబొల్లారంలో కార్మికులకు ఈ-శ్రమ్, లేబర్ ఇన్సూరెన్స్ కార్డులపై అవగాహన

అల్వాల్, జనవరి 28 (ప్రజాదర్బార్):

అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చబొల్లారంలో సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో కార్మికులకు ఈ-శ్రమ్, లేబర్ ఇన్సూరెన్స్ కార్డులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్?ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ, ఈ నెల 30న మచ్చబొల్లారం మార్కెట్?లో సూర్య టెంట్ హౌస్ వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు దరఖాస్తుల నమోదు జరుగుతుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని స్థానిక కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్?ఎస్ నాయకులు ఢిల్లీ పరమేష్, రాజేష్, సంతోష్, మహేష్‌తో పాటు కార్మికులు పాల్గొన్నారు.



## గౌరవెల్లి ప్రాజెక్టు మంత్రి పొన్నంతో పూర్తి అవుతుంది..!

**ప్రాజెక్టుకు ప్రత్యేక నిధులు కేటాయించిన మంత్రివర్గం హుస్నాబాద్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరేయాలి మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**హుస్నాబాద్ జనవరి 28 ప్రజా దర్బార్**

హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం బుధవారం స్థానిక కేజేఆర్ గార్డెన్లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్ట్ పొన్నం ప్రభాకర్ ద్వారానే పూర్తి అవుతుందని గత 2 సంవత్సరాలుగా ఎక్కడ కేబినెట్ సమావేశం జరిగిన ఏ సమావేశం జరిగిన గౌరవెల్లి ప్రాజెక్ట్ గురించి మాట్లాడతారని మేడారం లో జరిగిన సమ్మక్క సారలమ్మ అమ్మవారి సన్నిధిలో జరిగిన కేబినెట్ లో కూడా మీ గురించే మాట్లాడేవారిని గుర్తు చేశారు ముఖ్యమంత్రి ముందు గౌరవెల్లి ప్రాజెక్ట్ భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి దెబ్బలు తిన్న వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని ప్రశంసించారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నాయి.. అయిన సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని అప్పులు ,వడ్డీలు కట్టుకుంటూ పోయిన రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబడడానికి మేమంతా తెలంగాణ రాష్ట్రం కోసం రాష్ట్ర ప్రజల సాకారం కోసం పని చేస్తున్నావని మంత్రి తెలిపారు రైతులకు పెట్టుబడి సహాయం ,ఉద్యోగాల భర్తీ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని హుస్నాబాద్ కి పట్టుదల గల మొండి మనిషిని మీరు ఎన్నుకోనున్నారని మీ సమస్యల పట్ల జిల్లా ఇంచార్జి మంత్రిగా మీకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నానని తుమ్మల తెలిపారు.

## పటాన్ చెరు రిజిస్ట్రేషన్ కార్యాలయం

**- శంకుస్థాపనకు హాజరైన మంత్రులు పొంగులేటి, వివేక్**

**- ఘన స్వాగతం పలికిన నీలం మధు ముదిరాజ్**



**పటాన్ చెరు, జనవరి 28, (ప్రజాదర్బార్):**

పటాన్ చెరులోని కర్ధనూర్‌లో నూతనంగా నిర్మించతలపెట్టిన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ శంకుస్థాపన కార్యక్రమానికి రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి హాజరయ్యారు. మార్గమధ్యంలో ఔటర్ రింగ్ రోడ్డు వద్ద బుధవారం మంత్రులిద్దరికి మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ఘన స్వాగతం పలికారు. ఇద్దరికి పూల బొకేలు అందించి శాలువలు కప్పి సత్కరించారు. పటాన్ చెరు కు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మంజూరు చేయడంతో పాటు కర్ధనుర్ లో స్థల కేటాయింపు చేసి భవన నిర్మాణం పనులు మొదలు పెడుతున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సబ్ రిజిస్టర్ కార్యాలయ ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలకు ప్రయాణ భారం తగ్గడంతో పాటు రవాణా ఖర్చులు కలిసి వస్తాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధికి సహకరిస్తున్నందుకు నియోజకవర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ ప్రజలకు ఆపదలో అండగా 2 వేల సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులపై సంతకాలు చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ రూరల్, జనవరి 28**

**ప్రజా దర్బార్ ప్రతినిధి:**

రూరల్ నియోజకవర్గ ప్రజలు అనారోగ్యం పాలై హాస్పిటల్లలో చికిత్స పొందే సమయంలో డబ్బుల కోసం ఇబ్బందులు పడుతున్న తరుణంలో వారికి ఆర్థికంగా అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ముందువరుసలో ఉన్నారు. బుధవారం కంటేశ్వర్ బైపాస్లో గల నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్కు సంబంధించిన 2 వేల దరఖాస్తులపై ఎమ్మెల్యే భూపతి రెడ్డి సంతకాలు చేశారు. నియోజకవర్గంలో ఆర్థికంగా బలహీన వర్గాలు అధికంగా ఉన్న కారణంగా, వారు అనారోగ్యం కారణంగా ఆస్పత్రులలో చికిత్స సమయంలో అవసరమైన ఖర్చులను భరించలేకపోతున్నారని, అలాంటి కుటుంబాలకు ప్రభుత్వం పేరు మీద సీఎం రిలీఫ్ ఫండ్ అందించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిత్యం ప్రజల మధ్యే ఉంటూ, ప్రజలను దేవుళ్లుగా భావించి సేవ చేయడమే తన ధ్యేయమని ఆయన అన్నారు.

## శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, ప్రజాదర్బార్,**



**కుత్బుల్లాపూర్, జనవరి, 28**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గణేష్ నగర్ లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి అమృతాలయ ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సమృద్ధిగా ఉండాలని,ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని, దేవుడి దీవెనలతో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# 30వ తేదీన తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ ఎన్నికలు

**మొదటి ప్రాధాన్యత ఓటుతో మద్దతు ఇవ్వండి : రంగనాథ్.ఆర్**



**చందానగర్ జనవరి 29, (ప్రజా దర్బార్ ) :**

ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో రంగనాథ్.ఆర్ సభ్యుడిగా పోటీ చేస్తున్నారు. ఈయన 1998లో సీనియర్ న్యాయవాది, సంగారెడ్డి, వికారాబాద్, హైకోర్టులో రంగారెడ్డి జిల్లాలో ప్రాక్టీస్ చేశారు. న్యాయవాదుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, బార్ కౌన్సిల్ అభివృద్ధి కోసం పనిచేసే అవకాశం ఇవ్వాలని, మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేసి, తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకోవాలని అభ్యర్థించారు.

# పులితో జాగ్రత్త.. హాని చేస్తే కఠిన చర్యలు!

**- భయాందోళన వద్దు.. అప్రమత్తంగా ఉండాలి: డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు**



**యాదాద్రి(తుర్కపల్లి) జనవరి 28(ప్రజాదర్బార్)**

మండలంలోని దత్తాయిపల్లి, ఇబ్రహీంపూర్, దయ్యంబండ తండా పరిసరాల్లో గత పది రోజులుగా పులి సంచరిస్తుండటంతో గ్రామస్తులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని యాదగిరిగుట్ట డీఎస్పీ పి.శ్రీనివాస్ నాయుడు సూచించారు. బుధవారం ఆయన అటవీ శాఖ అధికారులతో కలిసి పులి సంచరించిన, పశువులపై దాడి చేసిన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామ పెద్దలతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ అటవీ ప్రాంతం నుంచి తప్పించుకున్న పులి, గత కొద్దిరోజులుగా ఈ ప్రాంతంలో సంచరిస్తూ పశువులపై దాడి చేస్తోందని తెలిపారు. అటవీ శాఖ అధికారులు డ్రోన్లు, బోనులు, ఎరలను ఏర్పాటు చేసి, సాంకేతిక పరిజ్ఞానంతో పులిని తిరిగి రిజర్వ్ ఫారెస్ట్‌కు పంపేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని వివరించారు. పులి సాధారణంగా మనుషులపై దాడి చేయదని, కేవలం పశువులనే వేటాడుతుందని.. కావున పశువుల కాపరులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పొలాల వద్దకు వెళ్లే వారు గుంపులుగా వెళ్లాలని, రాత్రి సమయాల్లో ఒంటరిగా బయట తిరగవద్దని హెచ్చరించారు. పులి జాతీయ జంతువు అని, దానికి ఎటువంటి హాని తలపెట్టినా వన్యప్రాణి సంరక్షణ చట్టం-1972 ప్రకారం జాతీయ స్థాయిలో అది తీవ్రమైన నేరమవుతుందని స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్తులు భయాందోళనలకు గురికాకుండా, పులి సురక్షితంగా అటవీ ప్రాంతానికి వెళ్లే వరకు ఓపికతో అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట రూరల్ సీఐ ఎం. శంకర్, తుర్కపల్లి ఎస్సై మహ్మద్ తఖియుద్దీన్, డీఎఫ్ఆర్ఓ రమేష్ నాయక్, అటవీ శాఖ సిబ్బంది గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన బీజేపీ నాయకులు



**పెంచికల్ పేట్, జనవరి 28 (ప్రజాదర్బార్):**

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులను అందిస్తున్నట్లు బిజెపి నాయకులు అన్నారు. ఎమ్మెల్యే పాల్వయారీష్ బాబు ఆదేశాల మేరకు బుధవారం పెంచికల్ పేట్ మండలం గోంట్లపేట గ్రామానికి చెందిన బోట్లకుంట సరిత శ్రీనివాస్, బోట్లకుంట పద్మ చంద్రయ్య, బోట్లకుంట సుజాత శ్రీనివాస్ లకు మంజూరైనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు నాయకులు తెలిపారు. అధికారులు చూపిన కొలతల ప్రకారం ఇంటి నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని, దశలవారీగా బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు దెబ్బటి మహేష్, బండి ప్రభాకర్, మొగిలి భీమయ్య, బోయిరే పెంటయ్య, గురుగుల మహేష్, మల్లేష్ మరియు నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ప్రొసీడింగ్స్ అందజేత

**ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొక్క వంశీధర్ రెడ్డి**

**తుర్కయంజాల్ డివిజన్ జనవరి 28(ప్రజాదర్బార్)**



తుర్కయంజాల్ డివిజన్ లో బుధవారం ఆరుగురికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొక్క వంశీధర్ రెడ్డి, కొర్ర నరేందర్ ఆధ్వర్యంలో ఇంజాపూర్ గ్రామానికి చెందిన ఎల్ వన్ లబ్ధిదారులు వంగడావత్ మంగమ్మ, జటావత్ విజయలక్ష్మి, ఇస్లావత్ లక్ష్మి, నేనావత్ శమంత, మల్లెల సులోచన, బి. కృష్ణకు అందజేశారు. వారు మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఎంతోమంది బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు, సిసి రోడ్లు కానీ డ్రైనేజీ పనులు గాని, గతంలో ఎన్నడూ లేనంతగా నియోజకవర్గంలో అభివృద్ధి పతంలో ముందుకు దూసుకుపోతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో గులాబీ జెండా ఎగురవేస్తాం



- కాంగ్రెస్ బెదిరింపు, బ్లాక్మెయిల్ రాజకీయాలకు భయపడం
- ఎన్నికలంటే భయంతో పనిచేస్తున్నారు తప్ప ప్రజల మీద ప్రేమతో కాదు
- కేసీఆర్ నాయకత్వంలోనే భూపాలపల్లి సమగ్రాభివృద్ధి జరిగింది
- మెడికల్ కాలేజీ తీసుకొచ్చినం
- అన్ని ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసుకున్నాం
- సింగరేణి కార్మికులకు అదనంగా 1000 క్వార్టర్స్ నిర్మించి ఇచ్చినం
- బైపాస్ రోడ్డు మంజూరు చేసినం
- నేడు వచ్చిన ప్రభుత్వం అభివృద్ధిని, సంక్షేమాన్ని విస్మరించింది
- భూపాలపల్లి జిల్లా చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం
- భూపాలపల్లి జిల్లా కావాలంటే బిఆర్ఎస్ కీ ఓటేయ్యండి
- జిల్లా వద్దు అనుకుంటే కాంగ్రెస్ కి ఓటేయ్యండి
- డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్

**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిది జనవరి 28.**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రానున్న మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పై విమర్శలు చేశారు. అనంతరం మీటింగ్ హాల్లో ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్ని మీ అందరి అభిప్రాయం మేరకు పార్టీ నిర్ణయించిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు.. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో భూపాలపల్లి మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుని భూపాలపల్లిలో గులాబీ జెండా ఎగురవేస్తామని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ 26 నెలల కాంగ్రెస్ పాలనలో భూపాలపల్లి అభివృద్ధి పూర్తిగా శూన్యమైందన్నారు. ఎన్నికలు దగ్గరపడుతున్నాయని రోజుకో మంత్రి వచ్చి మున్సిపాలిటీ వందకు పైగా శిలాఫలకాలు వేస్తూ, శిలాఫలకాలు వేసిన కాలనీల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించకపోతే నిధులు కట్ చేస్తామని ప్రజలను బెదిరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు ఆశావాహులు అధిక సంఖ్యలో ముందుకు వస్తుండడంతో ఓర్వలేని ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ అభ్యర్థులను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బెదిరింపు, బ్లాక్మెయిల్ రాజకీయాలే కాంగ్రెస్ లక్ష్యమని విమర్శించారు. అంబేద్కర్ సెంటర్ నుంచి కేటీకే--2 ఇంక్లైన్ వరకు వేసే రోడ్డుకు నిధులు తీసుకొచ్చింది తానేనని, అప్పట్లో కాంట్రాక్టర్లను బెదిరించి పనులు ఆపివేసిన కాంగ్రెస్ నాయకులు ఎన్నికలు ఉన్నాయనే కారణంతో ఇప్పుడు పనులు ప్రారంభిస్తున్నారని అన్నారు. భూపాలపల్లిలో మెడికల్ కాలేజ్తో పాటు జూనియర్, డిగ్రీ కళాశాలను తీసుకువచ్చి పట్టణాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దింది గుర్తు చేశారు. తాను ఓడిన తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భూపాలపల్లి అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని, ఎన్నికలు ఉన్నాయనే కారణంతో ఇప్పుడు పనులు మొదలుపెడుతున్నారని అన్నారు. ప్రారంభిస్తున్న పనులకు సంబంధించిన నిధుల వివరాలను ప్రజలకు చూపించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలోనే భూపాలపల్లి అత్యంత వేగంగా అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 50 శాతం మందికే రైతుబంధు ఇచ్చి మిగిలిన రైతులను మోసం చేసిందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఆశావాహులను బెదిరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఇలాంటి రాజకీయాలకు



భూపాలపల్లి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ బెదిరింపులకు భయపడకుండా గులాబీ జెండాను భూపాలపల్లిలో ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# నేటి నుంచి మున్సిపల్ ఎన్నికల నామినేషన్లు ప్రక్రియ ప్రారంభం

**-జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఐపిఎస్**



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జనవరి 28 (ప్రజా దర్బార్):**

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గద్వాల, అయిజ, వడ్డేపల్లి, అలంపూర్ మున్సిపాలిటీ లలో నామినేషన్స్ సెంటర్ వద్ద పాటించవలసిన సూచనలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియనేటి నుంచి మొదలు కాను న్న సందర్భంగా జోగుళాంబ గద్వా ల జిల్లాలోని మున్సిపాలిటీల నామినేషన్ ల వద్ద క్రింది సూచ నలు తప్పని సరిగా పాటించాలని జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి.శ్రీని వాసరావు, ఐపిఎస్. తెలిపి నారు. నామినేషన్ సెంటర్ వద్ద 100 మీటర్స్ రెడ్యూస్ లో 163 బి యన్ ఎస్ఎస్ ( 144 ) సెక్షన్ అమలులో ఉంటుంది. కావున ప్రజలు గుమ్మిగుడావద్దు. నామినేషన్ కేంద్రానికి అభ్యర్థి ఒకరు లేదా రెండు మంది ప్రతిపాదకులు ( ప్రపోజ్) మాత్రమే అనుమతించబడతారు. నామినేషన్ కేంద్రంలో శాంతి భద్రతలు పాటించాలి నినాదాలు, ప్రచారం నిషే ధం. అభ్యర్థి గుర్తింపు కోసం ఆధార్ / ఓటర్ ఐడి వంటి గుర్తింపు పత్రాలు తీసుకురావాలి. నామినేషన్ కేంద్రం బయట ఎన్ని కల ప్రచారం పూర్తిగా నిషేధం. నామినేషన్ కేంద్రం పరిసరాల్లో నినాదాలు, లౌడ్ స్పీకర్లు, బ్యాండ్లు వాడకూడదు. అభ్యర్థితో పాటు పరిమిత సంఖ్యలోనే అనుచరులు రావాలి. కేంద్రం బయట బ్యానర్లు, ఫ్లెక్సీ లు, జెండాలు ఏర్పాటు చేయరా దు. ట్రాఫిక్కు అంత రాయం కలగకుండా వాహనాలను దూరంగా పార్క్ చేయాలి. గుంపులుగా చేరడం, గందరగోళం సృష్టించడం నిషేధం. ఎన్నికల అధికారుల, పోలీసుల ఆదేశాలను తప్పని సరిగా పాటించాలి. కేంద్రం పరిసరాల్లో మద్యం సేవించడం లేదా పంపిణీ చేయడం నిషేధం. ఇతర అభ్యర్థులను బెదిరించడం, అడ్డుకోవడం వంటి అనైతిక చర్య లు చేయరా దు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ ను ఉల్లంఘిం చకూడ దు. గద్వాల, అయిజ, వడ్డేపల్లి, అలంపూర్ పట్టణలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ) ఉన్నదున ర్యాలీలు, ఇతర కార్యక్రామాలు చేయాలనుకొంటే సంబందిత అధికారుల వద్ద పర్మిషన్ తీసుకోవాలి. నామినేషన్ ప్రక్రియకు అంతరాయం కలిగించే విధంగా సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం ప్రచారం చేయరాదు. ఎన్నికల సమయంలో చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుం టామని జిల్లా పోలీస్ శాఖ హెచ్చరి స్తోంది. ప్రజలందరూ శాంతి యుత వాతావరణం నెలకొల్పేం దుకు పోలీసు శాఖకు సహక రించాలని విజ్ఞప్తి చేయబడింది.

# కళాకారుల మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

**షాద్ నగర్కు కళాక్షేత్రం మోక్షం**

**రూ.4.38 కోట్లతో అర్ధాంతర పనులకు పునర్జీవనం**

**'కళాకారుల వెంటే ఉంటా' -ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**రంగారెడ్డి జనవరి 28(ప్రజాదర్బార్):-**

షాద్ నగర్ పట్టణంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన కళాక్షేత్ర నిర్మాణానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. కళాకారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రూ.4.38 కోట్ల నిధులను మంజూరు చేయించడంతో కళాకారుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన కళాక్షేత్ర నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోవడంతో కళాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. కళాకారులు తనను కలిసి విన్నవించగా, వారి సమస్యకు పరిష్కారం చూపుతానని మాట ఇచ్చానని, ఆ మాటను ఇప్పుడు కార్యరూపం దాల్చిస్తున్నానని తెలిపారు. ఇప్పుడే కాదు భవిష్యత్తులో కూడా కళాకారుల వెంటే నిలబడి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కళాక్షేత్ర నిర్మాణం గతంలో మొదలై మధ్యలో ఆగిపోయింది. దీనిపై పలుమార్లు కళాకారులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంత్రి జూపల్లి కృష్ణారావుతో చర్చించి రూ.4.38 కోట్ల నిధులను మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ నిధులతో కళాక్షేత్ర నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించనున్నారు. ఎంతోకాలంగా ఒక వేదిక కోసం ఎదురుచూస్తున్న తమ కోరిక నెరవేరుతుండటంతో కళాకారులు ఎమ్మెల్యేను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. మూడు నెలల్లో కళాక్షేత్ర నిర్మాణాన్ని పూర్తిచేసి కళాకారుల చేతుల్లో పెట్టేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ప్రకటించడం విశేషం. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ కళా, సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. సంస్కారభారతికి చెందిన టీవీ రంగయ్య, సాహితీ కళాభారతి నుంచి హరీష్ కుమార్ శర్మ, కేపీ మ్యూజిక్ నుంచి ఖాజా పాషా,



శ్రీవాణి సాంస్కృతిక సంస్థ నుంచి కన్నా, శ్రీనివాస్ రెడ్డి, రంగ క్షేత్ర నట శిక్షణాలయం ప్రతినిధులు, కళాజ్యోతి సాంస్కృతిక సంస్థ, శివ డాన్స్ అకాడమీ, వెంకటేశ్వర సంగీత నృత్య అకాడమీ, వివిధ నాట్య, సంగీత, నాటక సంస్థల కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాకారులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా కళాక్షేత్రం కోసం చేసిన ప్రయత్నాలు ఫలించడంతో సంతోషంగా ఉందని టీవీ రంగయ్య తెలిపారు. కళాక్షేత్రం నిర్మాణం కోసం చేయని ప్రయత్నం లేదని హరీష్ శర్మ అన్నారు. షాద్ నగర్ కళలకు పుట్టిల్లు అని, అలాంటి పట్టణంలో కళాక్షేత్రం ఉండటం గర్వకారణమని కన్నా పేర్కొన్నారు. ఇప్పటి వరకు ప్రతి కార్యక్రమానికి దాతలపై ఆధారపడాల్సి వచ్చిందని, ఇప్పుడు శాశ్వత వేదిక కలగడం ఆనందంగా ఉందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అర్ధాంతరంగా నిలిచిన ఆడిటోరియానికి ఎమ్మెల్యే చొరవతో జీవం పోసినందుకు జర్నలిస్ట్ కేపీ హర్షం వ్యక్తం చేశారు. మొత్తానికి కళాకారుల కలను నిజం చేస్తూ షాద్ నగర్కు ఒక శాశ్వత సాంస్కృతిక వేదికను అందించడంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కీలక పాత్ర పోషించారని కళాకారులు ఏకగ్రీవంగా ప్రశంసించారు.

# పెంచికల్ పేట్‌లో సమ్మక్క సారక్క జాతర ఘనంగా ప్రారంభం





**పెంచికల్ పేట్,జనవరి 28(ప్రజాదర్బార్):**

బుధవారం పెంచికల్ పేట్ గ్రామంలో సమ్మక్క సారక్క జాతర ఘనంగా ప్రారంభమైంది. తొలి రోజు సారక్క గద్దెలపై కొలువుదిరింది. జాతర వ్యవస్థాపకులు కీ, శే, గణపురం శ్రీనివాస్ సోదరులు ప్రకాష్, పద్మ, రమేష్, స్వరూప తదితరులు భక్తులు అమ్మవార్లకు బంగారం సమర్పించిన మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం సమ్మక్క గద్దెలపై రాకతో మహా జాతర జరగనుందని నిర్వహణ కమిటీ అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు చప్పిడి రవీందర్, భక్తు రాంచంధర్, మాజీ జెడ్పిటీసీలు సరిత రాజన్న, చిలువేరు సత్యనారాయణ, కాఘజ్ నగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు మురలీ, మాజీ సర్పంచ్ రాజేష్, అరె సంఘం తాలూకా అధ్యక్షుడు సత్యనారాయణ, నిర్వహణ కమిటీ అధ్యక్షుడు నందు పలు సంఘాల సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుకా రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో మహారుద్ర సహిత సహస్ర చండీ మహాయాగ సమాహ్వానము



**తుర్కయంజల్ డివిజన్ జనవరి 28( ప్రజా దర్బార్)**

తుర్కయంజాల్ డివిజన్ ఆదిభట్ల సర్కిల్, సాగర్ రోడ్డు రాగన్నగూడ సబ్ స్టేషన్ ఎదురుగా, శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం శ్రీ విశ్వావసు నామ సంవత్సర మాగ శుద్ధ దశమి బుధవారం, శు" పూర్ణిమ ఆదివారం వరకు శ్రీ మెళ్లూరి నవీన్ శర్మ ఆధ్వర్యంలో, పంచాహనిక దీక్ష, ఏకోత్తర వృద్ధిగా, సహస్ర చండీయాగం లో భాగంగా విఘ్నేశ్వర పూజ, సుబ్రహ్మణ్య, అయ్యప్ప స్వామి, అర్చన జరిగాయి. మహారుద్ర సహిత సహస్ర చండి మహాయాగ సమాహ్వానము శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థానం పీఠాధీశ్వరులు జగద్గురు, శ్రీశ్రీశ్రీ మదబినవొద్ధండ విద్యా శంకర భారతి మహాస్వామి వారి ఆశీర్వానుగ్రహములతో, వేదమూర్తులు అభివనశుక పురాణ వాచస్పతి బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ, జగన్మాత సేవలో, ముఖ్య అతిథులుగా పాల్గొని, ప్రవచనాలు చెప్పడం జరిగింది. ఈ యాగంలో పాల్గొన్న వారికి దివ్య అనుగ్రహం లభిస్తుందని, దేవి శక్తి ద్వారా, ఆర్థిక స్థిరత్వం, గ్రహదోషాలు, శత్రుబాధలు, కర్మ బంధాలు తోలుగుతాయని, రుద్ర హోమం ద్వారా మనస్సు శుద్ధి అవుతుందని, అమ్మవారి కృపా కటాక్షాలను పొందుతారని, భూమి నీరు అగ్ని వాయువు ఆకాశం శుద్ధి అవుతుందని, వర్షాలు పడటం వలన పంటలు బాగా పండటం, ప్రకృతి విపత్తుల నివారణ వంటివి జరుగుతాయని తెలియజేశారు. భక్తులందరికీ ప్రతిరోజు అమ్మ సన్నిధిలో అన్న ప్రసాదం వితరణ కలదు.

# నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు**




**భువనగిరి ప్రజాదర్బార్ జనవరి 28**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హనుమంత రావు ఆదేశించారు. బుధవారం భువనగిరి, ఆలేరు,యాదగిరిగుట్ట,మోత్కూర్ పట్టణాలలోని మున్సిపల్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలని జిల్లా కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని మొత్తం ఆరు మున్సిపాలిటీలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు కల్పించామని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జనవరి 30వ తేదీ వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ దాఖలులో అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. శాంతియుత వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లు,సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# వేరుశనగ రైతులకు ఉచిత శిక్షణ కార్యక్రమం



**మునుగోడు జనవరి 28 (ప్రజా దర్బార్)**

మునుగోడు మండలంలోని కిష్టాపురం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వేరుశనగ పంట వేసిన రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ వేరుశనగ రైతులకు వేరుశనగ పంట లోని యాజమాన్య పద్ధతులు చీడపీడల నివారణ మరియు ఎరువుల యాజమాన్యం గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిల్ కుమార్ గ్రామ సర్పంచ్ మాల్గు శ్రీను. మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు. గ్రామ రైతులు భీమనపల్లి శంకరయ్య మహేశ్వరం శంకరయ్య జాజుల యాదయ్య జాజుల కృష్ణయ్య మునుకుంట్ల పరమేష్ నందిపాటి భూపాల్ లింగాల శేఖర్ నరసింహ ఏనుగుల రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి దివ్యాశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, జనవరి, 28,**

సుభాష్ నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్ లోని శ్రీ పెద్దమ్మ పోచమ్మ తల్లి దేవాలయం 21వ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దివ్యాశీస్సులు ప్రజలందరిపై ఉండాలనీ, అమ్మవారికి కృపా కటాక్షాలతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ సభ్యులు బొబ్బ రంగారావు, ఏవి. శేషాచారి, గోపాల్ రెడ్డి, బొబ్బ ప్రసాద్, కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, భాస్కర్ రెడ్డి,పూర్ణ చంద్రగుప్త, శ్రీనివాస చారి, టిటికె శ్రీనివాస్, ప్రభాకర్, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్ డైవర్స్ కు ఉచిత వైద్య శిబిరం



**వికారాబాద్ జిల్లాప్రతినిధి, జనవరి28(ప్రజాదర్బార్)**

స్కూల్ బస్ డ్రైవర్స్ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయరాదని జిల్లా రవాణాశాఖ అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు.వికారాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి పి.వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మహావీర్ హాస్పిటల్ వారిచే బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. రోడ్డు భద్రత మసోత్సవాల్లో భాగంగా జిల్లాలోని వివిధ స్కూల్లకు సంబంధించిన స్కూల్ బస్సు డ్రైవర్లకు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా రవాణాశాఖ అధికారి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యం మనకు సహకరించినప్పుడు ఏ పనైనా చేయగలము కాబట్టి ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. ముఖ్యంగా స్కూల్ బస్సు నడిపేవారు విద్యార్థులను వారి గమ్య స్థానాలకు సురక్షితంగా చేర్చాలని తెలిపారు .అలాగే రోడ్డు నియమా నిబంధనలను పాటించాలని వివరించారు. ఆర్టిఏ మేంబర్ ఎర్రవల్లి జాఫర్ మాట్లాడుతూ... రోడ్డు భద్రత మనందరి బాధ్యత.ప్రతి ఒక్కరూ రహదారి నియమాలు పాటించి భవిష్యత్తును బంగారమయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహావీర్ హాస్పిటల్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ గురురాజ్ వాలి ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరంలో వైద్య బృందంచే డ్రైవర్లకు హెల్త్ చెకప్ నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో ఏ ఎం వి ఐ వరుణ్ కుమార్ మరియు దాదాపు 150 మంది స్కూల్ బస్సు డ్రైవర్లు, మరియు వివిధ వాహనాల చోదకులు, , ఆర్టీఏ సిబ్బంది పాల్గొని కార్యాక్రమాన్ని విజయవంతం చేశారు.

# సర్పంచ్ ను పరామర్శించిన మాజీ నాపాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు

**ప్రజా దర్బార్ ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 28 :**

ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ సర్పంచ్ ఎలగందుల నరసింహులును మాజీ నాపాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు పరామర్శించారు, సర్పంచ్ ఎలగందుల నరసింహులు మాతృమూర్తి నరసవ్వ అనారోగ్యంతో సంవత్సర కాలంగా బాధపడుతూ మంగళవారం కన్నుమూశారు, ఈ విషయం తెలుసుకున్న నాస్కబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్రావు ఇంటికి వెళ్లి సర్పంచ్ ఎలగందుల నరసింహులును పరామర్శించారు, ఆయన వెంట సెస్ డైరెక్టర్ వరుస కృష్ణా హారి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, గంభీరావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాప గారి వెంకట స్వామి గౌడ్, పట్టణ మాజీ అధ్యక్షులు గందాడపు రాజు లున్నారు, పరమార్శ ఈ సందర్భంగా సర్పంచ్ ఎలగందుల నరసింహులను అతని తండ్రి పోచయ్య లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాలరెడ్డి, ప్రముఖ వ్యాపారి బచ్చు ఆంజనేయులు గుప్తా, దరువు కళాకారుడు పర్శరాములు బుధవారం పరామర్శించారు.

# ఎన్నికలు అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి



**నాగర్కర్నూల్ జిల్లా ప్రతినిధి జనవరి 28 (ప్రజా దర్బార్) నాగర్ కర్నూల్**

జిల్లాలో మూడు మున్సిపాలిటీలలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల జగనన్నయని జిల్లా కలెక్టర్ పదావత్ సంతోష్ తెలిపారు2026,జిల్లాకు మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సాధారణ పరిశీలకులుగా రాజ్యలక్ష్మి, వ్యయ పరిశీలకులుగా భీమ్లా నాయక్, నియమించినట్లు కలెక్టర్ తెలిపారు నాగర్ కర్నూల్ జిల్లాలో, నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, మూడు మున్సిపాలిటీల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం నాగర్ కర్నూల్ జిల్లాకు ఎన్నికల పరిశీలకులను నియమించిందని . ఇందులో భాగంగా జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా హైదరాబాద్ హెచ్ఎండిఏ జాయింట్ కలెక్టర్ రాజ్యలక్ష్మి ని, ఎన్నికల వ్యయ పరిశీలకులుగా గద్వాల జిల్లా ఆడిట్ అధికారి భీమ్లా నాయక్ ను నియమించినట్లు పేర్కొన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం ఎన్నికల పరిశీలకులు తో కలెక్టర్ సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. నాగర్ కర్నూలు జిల్లాలోని నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీలోని 65 వార్డులకు ఎన్నికలకు నేటి నుంచి మూడు మున్సిపాలిటీల్లో నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు 65 వార్డుల్లో 131 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, నామినేషన్ల ప్రక్రియతో పాటు ప్రతి పోలింగ్ కేంద్రంలో వీడియో చిత్రీకరణ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మునిసిపాలిటీల్లో లోని పోలింగ్ కేంద్రాలను, నామినేషన్ల ప్రక్రియలను ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, జిల్లాలో నోడల్ అధికారులను నియమించి, ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు సమన్వయ సమావేశాన్ని నిర్వహించి వారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారికి వివరించారు

# గ్రామ అభివృద్దే లక్ష్యం సర్పంచ్ అరిగె ధర్మతేజ



బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్

బీర్కూర్ గ్రామ అభివృద్దే లక్ష్యంగా, పారిశుద్ధ్య నిర్వహణ తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ పరిశుభ్రంగా ఉంచడమే నా లక్ష్యమని సర్పంచ్ అరిగె ధర్మతేజ అన్నారు. బీర్కూర్ పోచారం కాలనీ ముస్లిం కమ్యూనిటీ హాల్ ప్రాంతంలో గత కొంత కాలంగా చెత్తకుప్పలతో నిండిపోయింది. ఈ సందర్భంగా సర్పంచ్ ధర్మతేజ ముస్లిం కమ్యూనిటీ ప్రాంతం ను జేసీబీ తో చెత్తను తొలిగించారు. దీంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సదర్ ఖాన్ సాబ్, ఖాజా, సాధక్, చామకూర రాజు, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# వంట గదుల నిర్మాణాన్ని పరిశీలించిన సర్పంచ్



**పెంచికల్ పేట్, జనవరి 28(ప్రజాదర్బార్ ):**

పెంచికల్ పేట్ మండల కేంద్రం లోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న వంటగది నిర్మాణ పనులను ఎల్కపల్లి సర్పంచ్ భక్తు రాంచేందర్ బుధవారం పరిశీలించారు. నాణ్యతతోపాటు త్వరితగతిలో పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల, ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు ఘనపురం నాగేష్ పాల్గొన్నారు

# రసాయన శాస్త్రంలో ఎస్.డి.భవానీకి పీహెచ్.డీ



**పటాన్ చెరు, జనవరి 28, (ప్రజాదర్బార్):**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఎస్.డి.భవానీ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'గాడోలియనం-డోప్ చేయబడిన నికెల్ ఫెరైట్ నానోపార్టికల్స్ యొక్క లక్షణాలపై భస్మీకరణ ఉష్ణోగ్రత, కూర్పు యొక్క ప్రభావం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.పూర్ణచంద్రరావు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ భవానీ అధ్యయనం, సోల్-జెల్ ఆటో-దహన పద్ధతిని ఉపయోగించి జీడీ-డోప్డ నికెల్ ఫెరైట్ నానోపార్టికల్స్ యొక్క సంశ్లేషణ, లక్షణాలను అన్వేషించినట్టు తెలియజేశారు. వాటి నిర్మాణ, క్రియాత్మక లక్షణాలపై కాల్సినేషన్ ఉష్ణోగ్రత ప్రభావాన్ని పరిశీలించామన్నారు. ఈ పరిశోధన ఫలితాలు అధిక-ఫ్రీక్వెన్సీ ఎలక్ట్రానిక్స్, మాగ్నెటిక్ పరికరాలు, ఈఎంఐ షీల్డింగ్, మైక్రోవేవ్ టెక్నాలజీలలో అనువర్తనాల కోసం ఈ నానోమెటీరియల్ల సామర్థ్యాన్ని హైలైట్ చేస్తాయని తెలిపారు. డాక్టర్ భవానీ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గద్వాల్ జిల్లా హాస్పిటల్ లో ఆయుష్ ప్రకృతి వైద్య శిబిరం



**గద్వాల టౌన్ జనవరి 28 (ప్రజాదర్బార్ ):**

జోగులాంబ గద్వాల జిల్లా జనరల్ హాస్పిటల్ లో న్యాచురోపతి మరి యు యోగ వైద్య శిబిరాన్ని ( మెడికల్ క్యాంప్ ను) సందర్శిం చిన జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సంగాల అయ్యపు రెడ్డి రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.రమేష్ నేడు జోగు లాంబ జిల్లా కేంద్రంలోని గవర్న మెంట్ హాస్పిటల్ లో తెలంగాణ ప్రభుత్వం యోగ అధ్యయన పరిషత్ మరియు ఆయుష్ శాఖ డైరెక్టర్ అండ్ సెక్రటరీడాక్టర్ పెరుగు శ్రీకాంత్ బాబు మరియు కొనిజేటి రోషయ్య నేచర్ క్యూర్ హాస్పిటల్ డా. ఏ. మాలతీ శ్యామ ల సూపరిం టెడెంట్ ఏర్పాటు చేసిన ఆ యుష్ మెడికల్ క్యాంపు న్యాచురోపతి ప్రకృతి వైద్యము మరియు యోగ శిబి రంనిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సంగాల అయ్యపు రెడ్డి గారు, రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యనిర్వాక సభ్యులు జి.రమేష్ గారు పాల్గొని సంద ర్శించారు గద్వాల ప్రజలు భారి ఎత్తున పాత్రులై, వైద్య పరీక్షలు చేయిం చుకున్నారు. క్యాంపు కోర్డినేటర్ ఏ. నవీన్ జ్యోతి, డా. లక్ష్మీ సువర్ణ సీనియర్ మెడి కల్ ఆఫీసర్, డా. సులేఖ యోగ ఇంస్ట్రక్ట ర్లు మరియు జూనియర్ డాక్టర్లు పాలుగొ న్నారు.క్యాంపు విజయ వంతంగా నిర్వ హించుటకు సహకరించిన గద్వాల ప్రాంత ప్రజలకు మరియు ఎలకానిక్, మీడియా మిత్రులకు మా ధన్యవాదములు ఈ యొ క్క శిబిరం లో అక్యూపెంక్చర్, డైట్ కౌన్సిలింగ్, యోగ థెరపీ, ఫిజియో థెరపీ సేవలను అందించినరు. మొండి మరియు దీర్ఘకా లిక వ్యాధులకు చికిత్స నేచర్ క్యూ ర్ హాస్పిటల్, హైద్రా బాద్ ఐ పీ మరియు ఒ పీ సేవలను ఉపయోగించు కోవాలని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో ఇండి యన్ రెడ్ క్రాస్ సొసైటీ జోగులాంబ గద్వా ల జిల్లా కార్యనిర్వాక సభ్యులు అప్సర్ పాషా, పాల్ సుధాకర్, మహేష్ నాయు డు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో రాయల్ ఎలకానిక్స్ అండ్ మల్టీ స్టోర్ షాప్



పెంచికల్ పేట్, జనవరి 28(ప్రజాదర్బార్): పెంచికల్ పేట్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ ఎలకానిక్స్ అండ్ మల్టీ స్టోర్ షాప్ను ఎలకపల్లి సర్పంచ్ భక్తు రామ్ చందర్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ అనంతరం, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ భక్త రామచందర్ ని షాప్ యజమాన్యం సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిల్, నాయకులు సముద్రాల రాజన్న,ఘనపురం నాగన్న, పుల్లురు రామన్న, రాచకొండ కృష్ణ, జూనగరి ప్రభాకర్ మరియు మండల నాయకులు, యువకులు మొదలైనవారు పాల్గొన్నారు.

# 12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు




**కల్వకుర్తి జనవరి 28 (ప్రజాదర్బార్)**

కల్వకుర్తి మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికలకు నామినేషన్ స్వీకరణ ప్రారంభమైంది. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డుకు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా మిరియాల శ్రీనివాస్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం నామినేషన్ ఫామ్ ను ఎన్నికల అధికారికి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. శ్రీనివాస్ రెడ్డి తో పాటు 12వ వార్డుకు మిరియాల ప్రభావతి కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తన నామినేషన్ దాఖలు చేశారు.

# తొలి రోజు మున్సిపల్ నామినేషన్ల ప్రక్రియను పరిశీలన



**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జనవరి 28 (ప్రజాదర్బార్)**

జిల్లాలో మూడు మున్సిపాలిటీలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చిన సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ అన్నారు.బుధవారం నాగర్కర్నూల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నాగర్కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ కోసం ఆయా నియోజకవర్గాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియలో ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ పత్రాల్లో పై అభ్యర్థులకు ఎలాంటి సందేహాలు ఉన్నా హెల్ప్డెస్క్ను సంప్రదించేలా అవగాహన కల్పించాలని, నామినేషన్ దాఖలుకు అవసరమైన అన్ని పత్రాలపై ముందుగానే సూచనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా కృషి చేయాలని పలు సూచనలు చేశారు. నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, తాహసిల్దార్ తబితా , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలే ఇందిరమ్మ ఇండ్ల పథకం



**మల్దకల్ జనవరి 28 (ప్రజా దర్బార్):**

రాష్ట్రంలో పేదల సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో సర్పంచ్ శైలజ శ్రీనివాసరెడ్డి ఆధ్వరంలో బుధవారం పద్మ, వెంకటేష్ రెండవ వార్డ్ లో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లను స్థానిక నాయకులు, పంచాయతి కార్యదర్శి బసిరెడ్డి కలిసి ముగ్గు పోసి ప్రారంభించారు.ఈ సంద ర్భంగా సర్పంచ్ శైలజ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. సకాలంలో ఇల్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు. గ్రామానికి మొత్తం 30 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇప్పటికే 30 ఇళ్ల నిర్మాణ పనులు వివిధ దశలో కొనసాగుతున్నాయని, మిగతా వాళ్ళు పనులు కూడా శరవేగంగా ప్రారంభమయ్యాయని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభు త్వం పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ మాట నిలబెట్టుకుంటోదని వారు పేర్కొన్నారు. పేదలకు గౌరవ ప్రధానమైన జీవితం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని, లబ్ధిదా రులు నాణ్యమైన నిర్మాణం చేపట్టేలా అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం గ్రామీణ ప్రజలకు వరంగా మారిందని వారు తెలిపారు.

# కోదాడ మున్సిపాలిటీలో మొదటి రోజు ఒకటే నామినేషన్ దాఖలు




**కోదాడ,జనవరి28 (ప్రజాదర్బార్):**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలవడంతో బుధవారం కోదాడ మున్సిపాలిటీలో నామినేషన్ల పర్వం మొదలైంది. పట్టణంలోని 35 వార్డులకు సంబంధించి కౌన్సిలర్ అభ్యర్థులకు గాను మొదటి రోజు ఇండిపెండెంట్ గా ఒకటే నామినేషన్ నమోదు అయినది.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జనవరి 28 నుండి 30వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. ఫిబ్రవరి 11న పోలింగ్,13న ఓట్ల లెక్కింపు జరగనుంది.నామినేషన్ కేంద్రం వద్ద వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బాన్సువాడ మున్సిపల్ లో తొలిరోజు మూడు నామినేషన్లు



**బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్**

మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మొదటి రోజైన బాన్సువాడ పట్టణంలో మూడు నామినేషన్ దాఖలు అయ్యాయని బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ బీ. శ్రీహరి రాజు తెలిపారు. పట్టణంలోని 19 వార్డులకు గాను, మున్సిపల్ కార్యాలయంలో రెండు నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కాగా పలువురు అభ్యర్థులు పత్రాలను తీసుకెళ్లినప్పటికీ తొలి రోజు 12 వార్డ్ నుండి రెండు, 14 వార్డ్ నుండీ ఒకటి నామినేషన్లు రావడం జరిగిందన్నారు. నామినేషన్ల కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని గడువులోగా అభ్యర్థులు తమ పత్రాలను అందించాలని కమిషనర్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

## నగర అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్‌ని గెలిపించాలి



**ప్రజాదర్బార్, కరీంనగర్ :**

కరీంనగర్ నగరంలోని ఐదవ డివిజన్ బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని బుధవారం రోజున ప్రారంభించి ..రాబోవు నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఐదవ డివిజన్ పార్టీ అభ్యర్థి గాదె రూప- శ్రీనివాస్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని డివిజన్ ప్రజలను వారు కోరారు. పార్టీ డివిజన్ కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగులకు ఐదవ డివిజన్ పార్టీ అభ్యర్థి గాదే రూప- శ్రీనివాస్ లతోపాటు డివిజన్ వాసులు ఘన స్వాగతం పలికారు. మొదటగా పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన వారు. అనంతరం డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కరీంనగర్ అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని.. రాబోవు రోజుల్లో నగరాన్ని అభివృద్ధి చేసేది కూడా బిఆర్ఎస్ పార్టీయే అన్నారు. ఈ రెండేళ్ల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నగరానికి రెండు రూపాయల కూడా తీసుకురాలేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో దుర్శేడ్,గోపాలపూర్, బొమ్మకల్ ఈ ఐదు ఆరు ఏడు డివిజన్లకు సంబంధించి మెజార్టీ ఇచ్చారని... ప్రస్తుత ఎన్నికల్లో కూడా భారీ మెజార్టీ ఇచ్చి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు.. ఐదవ డివిజన్ పార్టీ అభ్యర్థి గాదే రూప- శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నగరశాఖ అధ్యక్షులు చల్లా హరిశంకర్, మాజీ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి, కరీంనగర్ రూరల్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, డివిజన్ నాయకులు సుంకిశాల సంపత్ రావు, మాజీ కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్ రావు, నాయకులు వెంగల్ దాస్ శ్రీనివాస్, తోట కిరణ్, కాల్వ అశోక్, గోనె నరసయ్య, శ్రీకాంత్, కిరణ్ కుమార్, ఈశ్వర్, లచ్చన్న, సందీప్, అజయ్ గౌడ్, సాయి, కృష్ణ, నాగరాజు, డివిజన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి పక్కాగా అమలు చేయాలి



**జగిత్యాల ప్రతినిధి జనవరి 28 (ప్రజాదర్బార్)**

జగిత్యాల జిల్లాలోని మెట్ పెల్లి కోరుట్ల మున్సిపాలిటీల్లో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరుగుతోందా లేదా అనే విషయాన్ని స్వయంగా పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద అన్నిరకాల ఫామ్స్ అందుబాటులో ఉండేల చూసుకోవాలని ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, శాంతియుత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి, కోరుట్ల ఆర్డీఓలు శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ముత్తారం గ్రామంలో కోతుల సమస్యకు పరిష్కారం



**ముత్తారం,జనవరి28(ప్రజాదర్బార్)**

ముత్తారం గ్రామంలో కొంతకాలంగా కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇళ్లపై దాడులు, పంటలకు నష్టం,చిన్నపిల్లలు-వృద్ధులకు భయం వంటి సమస్యలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు స్పందించి కోతుల నుంచి గ్రామానికి విముక్తి కల్పించే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రజల సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించిన సర్పంచ్ రవీందర్ రావు,బుధవారం రోజున ప్రత్యేకంగా ఇనుప బోనుల ద్వారా కోతులను పట్టే నిపుణుల బృందాన్ని గ్రామానికి పిలిపించి పట్టివేత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో బోనులు ఏర్పాటు చేసి కోతులను సురక్షితంగా పట్టే చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,మొదటి దశలోనే సుమారు 300 కోతులను పట్టినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి వార్డును పూర్తిగా పరిశీలించి,ఎక్కడా కోతుల బెడద లేకుండా చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా,మానవతా దృక్పథంతోనే కోతుల పట్టివేత చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.గ్రామస్తులు ఈ చర్యపై హర్షం వ్యక్తం చేస్తూ,తమ సమస్యను గుర్తించి తక్షణమే పరిష్కార చర్యలు తీసుకున్న సర్పంచ్ సుధాటి రవీందర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.కోతుల బెడద తగ్గడంతో గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొంటుందని,పిల్లలు-వృద్ధులు భయం లేకుండా తిరగగలుగుతారని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల భద్రత,సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని సర్పంచ్ రవీందర్ రావు ఈ సందర్భంగా తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరాలు నిరుపేదలకు గొప్ప వరం

**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, జనవరి,28,**

చింతల్, న్యూ వివేకానందనగర్‌లో ఉన్న విఘ్నాన్ సుధా టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ కె. శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుల సహకారంతో, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు మరియు స్థానిక ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి మరియు ప్రజాప్రతినిధులకు మొదటి ప్రాధాన్యత. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలి అని తెలిపారు.

## నామినేషన్ వేసిన పట్లోళ్ల నర్సింలు



**తాండూర్ జనవరి 28 (ప్రజా దర్బార్ )**

మున్సిపల్ ఎన్నికల నగరా మోగడంతో నామినేషన్ పర్వం మొదలైంది. 10వ వార్డ్ సాయిపూర్ నుండి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పట్లోళ్ల నర్సింలు మొదటి సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి మొదటి నామినేషన్ వేశారు. నామినేషన్ వేసేందుకు మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి శ్రీశైల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, మాజీ లైబ్రరీ చైర్మన్ సుశీల్ కుమార్ గౌడ్ (రాజు గౌడ్), పట్లోళ్ల సావిత్రమ్మ దీపా నర్సింలు,బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల ఇన్చార్జి శ్రీశైల్ రెడ్డి, చైర్మన్ అభ్యర్థి పట్లోళ్ల నర్సింలు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నాయకత్వంలో గతంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని పదో వార్డును తాండూర్ లోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపామని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. తాండూర్ ప్రజల ఆశీస్సులతో తాండూరు మున్సిపల్ పై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## నూతన అధికారులను కలిసిన కార్పొరేటర్

**అల్వాల్, జనవరి 28 (ప్రజాదర్బార్):**

అల్వాల్ సర్కిల్‌కు నూతనంగా వచ్చిన ఇంజినీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) వెంకటేశ్వర్లును, అలాగే సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్ (ఎస్‌డబ్ల్యూఎం) డిప్యూటీ ఇంజినీర్ (డీఈ) సత్యనారాయణను మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కలిశారు. ఈ సందర్భంగా అల్వాల్ సర్కిల్‌లో బాధ్యతలు స్వీకరించినందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేసి, డివిజన్ సమగ్ర అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. అధికారులను శాలువాలతో సత్కరించి, పరస్పర సహకారం, సదభిప్రాయంతో కొత్త ఆరంభానికి ప్రతీకగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, డిఈ ప్రశాంతి, ఏఈ రవలి, ప్రభాకర్ ఎస్ఎస్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు అఫ్రోజ్, మహిందర్, శ్రీశైలం యాదవ్, చౌదరి, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్‌ను సమర్థవంతంగా నిర్వహించాలి



**కామారెడ్డి జిల్లా ప్రజాదర్బార్ ప్రతినిధి జనవరి 28**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ల ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏయే ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో స్పష్టంగా తెలియజేయాలని, ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే వెంటనే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల వివరాలను పరిశీలించారు. మొదటి నామినేషన్ కేంద్రం రెవెన్యూ సెక్షన్‌లో ఏర్పాటు చేయగా, అక్కడ 1 నుండి 15 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. రెండవ నామినేషన్ కేంద్రం కౌన్సిల్ మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేయగా, అక్కడ 16 నుండి 45 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మూడవ నామినేషన్ కేంద్రాన్ని అకౌంట్స్ సెక్షన్‌లో ఏర్పాటు చేసి, అక్కడ 46 నుండి 49 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే అన్ని నామినేషన్ కేంద్రాలలో సీసీ కెమెరాలు, డిజిటల్ వాచ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ బందోబస్తును పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు పరిశీలకులు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థులు చెల్లించవలసిన డిపాజిట్ మున్సిపల్ వార్డు సభ్యుడు ఖిఇ ఖిఖీ ఆఇ అభ్యర్థులు 1,250, ఇతరులు 2,500 ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం నామినేషన్ ప్రక్రియ



**ప్రజాదర్బార్, కరీంనగర్ బ్యూరో :**

ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, నామినేషన్ ఫారాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆయా వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకుని, వెంటవెంటనే రోజు వారీగా టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 30వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని సూచించారు. నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలన జరిపేలా అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

## ఆకట్టుకున్న సామూహిక వందేమాతర గీతాలాపన

**భువనగిరి ప్రజాదర్బార్ జనవరి 28**

వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా భువనగిరి స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వందేమాతర సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సామాజిక వేత్తలు మంత్రి ప్రగడ శ్రీధర్,ఎర్ర నర్సింగ్ లు మాట్లాడుతూ..వందేమాతరం గీతానికి ఉన్న విశిష్టతను వివరించారు.వందేమాతరం గీతం మన సంస్కృతికి, దేశ గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.వందేమాతరం గేయం దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యం కలిగి ఉందని అన్నారు.ప్రతి పౌరుడు తన దేశం పట్ల ఉన్న బాధ్యతను గుర్తించేందుకు ఇలాంటి సామూహిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ బండిరాజుల శంకర్,వివేకానంద సేవా సమితి అధ్యక్షులు బాదం ప్రకాశ్, పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్తలు పసునూరి నాగభూషణం,మార్త వెంకటేశం,గడ్డం చంద్రశేఖర్,తొగిడి భాస్కర్, బెల్ద గణేష్,వివేకానంద సేవా సమితి సభ్యులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి



**నారాయణపేట జిల్లా మద్దూర్ మండల్ జనవరి 28 (ప్రజా దర్బార్) మద్దూరు:**

మద్దూరు మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో రామన్న . బుధవారం. అధ్యక్షతన జరిగిన సమావేశము నందు రాబోవు ఎండాకాలం సీజన్లో వాటర్ సమస్యను రాకుండా అన్ని గ్రామాల సర్పంచులకు మరియు పంచాయతీ కార్యదర్శులకు సమన్వయ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశము నందు గ్రామానికి సరిపోవు వాటర్ సప్లై గురించి మరియు మరమ్మత్తులు ఉన్నటువంటి బోర్స్ రిపేర్లను మరియు లీకేజీలు, ఆన్ ఆఫ్ ట్యాప్ లు బిగించి మరియు 1,11,21 తేదీలలో వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలని ఇట్టి కార్యక్రమం నందు తెలియజేయడం జరిగినది ఇట్టి సమావేశమునకు అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మరియు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చెన్నయ్య, గ్రిడ్డు ఇన్చార్జి సూపర్వైజర్ వెంకటేశ్ పాల్గొనడం జరిగింది.

## ఎన్నికల నేపథ్యంలో పాత నేరస్తుల బైండోవర్

**శామీర్ పేట,జనవరి28(ప్రజాదర్బార్):**

మూడుచింతలపల్లి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మల్కాజ్గిరి డిసిపి శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం శామీర్ పేట పోలీస్ స్టేషన్లో పాత నేరస్తులు, రౌడీ షీటర్లు, పలు కేసులలో నేరస్తులుగా ఉన్న వారితో సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల ఎన్నికలలో ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు. అనంతరం కొంతమంది రౌడీషీటర్లను బైండోవర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో జవహర్ నగర్ ఏసిపి చక్రపాణి, శామీర్ పేట శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తప్పవు



**సంగెం ప్రజాదర్బార్ జనవరి 28**

అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని సంగెం ఎస్సై కే వంశీకృష్ణ హెచ్చరించారు. చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ అనుమతి లేకుండా బుధవారం ఉదయం సంగెం మండలం తిమ్మాపూర్ గ్రామంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఒక జెసిబి ని టిప్పర్ ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టవేరుద్దంగా చేసే పనులకు మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఎటువంటి అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్నారూ అన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా ప్రభుత్వ మట్టిని ఎస్సారెస్పీ కెనాల్ నుండి ఎలాంటి అనుమతి లేకుండా మొరం మట్టిని తరలిస్తున్నట్టుగా నిర్ధారణ కావడంతో ఎస్ఆర్ఎస్పీ కెనాల్ లో అక్రమంగా మట్టి తవ్వుతున్న తరలించడానికి సిద్ధంగా ఉన్న జెసిబి టిప్పర్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించినట్లు ఆయన వెల్లడించారు అనుమతి లేకుండా సరైన పత్రాలు లేకుండా ఎవరు చట్ట విరుద్ధంగా అక్రమ మైనింగ్ పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఆయనతోపాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అతిధి అధ్యాపకుల దరఖాస్తులకు ఆహ్వానం.

**సత్తుపల్లి జనవరి 28 ప్రజాదర్బార్ న్యూస్**

స్థానిక జే వి యర్ ప్రభుత్వ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేపట్టేందుకు గాను అతిధి అధ్యాపకుల నుండి దరఖాస్తులను ఆహ్వానించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ గోపి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషనర్ వారి ఉత్తర్వుల మేరకు 2025-26 సంవత్సరానికి గాను కళాశాలలో ఖాళీగా ఉన్న డైరీ సైన్స్ (01)పోస్టులకు సంబంధించిన అతిథి అధ్యాపకుల నియామకాలు 30-01-2026నాడు డెమో ఇంటర్వ్యూ పద్ధతి ద్వారా చేపట్టనున్నట్లు తెలియజేశారు.అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టు పీజీలో 55శాతం మార్కులు ఎస్సీ ఎస్టీ దివ్యాంగులు 50 శాతం మార్కులు కలిగి ఉండాలని నెట్/ సెట్/ ఇ.జి.ఛీ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.కళాశాల కమిషనర్ నిబంధనలమేరకు నియామక ప్రక్రియ ఉంటుంది.ఆసక్తి గల అభ్యర్థులు 29 -01 -2026 సాయంత్రం నాలుగు గంటల లోపు పూర్తి బయోడేటా తో పాటు జిరాక్స్ సర్టిఫికెట్స్ జతచేసి అప్లికేషన్ జేవియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సత్తుపల్లి నందు సమర్పించగలరు.

## బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌లోకి ఖాజిపల్లి నాయకులు



**పటాన్ చెరు, జనవరి 28, (ప్రజాదర్బార్):**

బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న ఖాజీపల్లి నాయకులు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఒక పార్టీ నుంచి మరో పార్టీకి వలసలు భారీగానే కనిపిస్తున్నాయి. గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని ఖాజిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ వార్డ్ సభ్యుడు రాజేశ్వరి మహేందర్‌తో పాటు కంజర్ల జగన్, కంజర్ల మహేష్, గద్దె ప్రణీత్, నరేందర్, గౌతమ్ మరియు వారి అనుచరులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పార్టీలో చేరిన యువ నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



**కల్వకుర్తి జనవరి 28 (ప్రజాదర్బార్)**

ఊర్కొండ మండలంలోని గుడిగాని పల్లి గ్రామానికి చెందిన కర్రోళ్ల రామచంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 వెల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మృతుడి భార్య సుజాత, కుమారుడు రమేష్ కూతురు బాలమణి సర్పంచ్ రుక్మారెడ్డి ఉప సర్పంచ్ జంగయ్య, మాజీ సర్పంచ్ రజిత కృష్ణయ్య వార్డ్ మెంబెర్స్, నిరంజన్, అలివేలు, ఇద్దయ్య, శ్రీరాములు, ఆంజనేయులు, నాయకులు జంగయ్య, శ్రీశైలు, చంద్రమౌళి, బాలకృష్ణ, బాలస్వామి,రాములు,కృష్ణయ్య,మహేష్, శ్రీకాంత్ ఆంజనేయులు, స్వామి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## 'సీఎంఆర్ ఎఫ్' ను సద్వినియోగం చేసుకోవాలి



**మల్కాజిగిరి, జనవరి 28, (ప్రజాదర్బార్):**

అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు 'సీఎంఆర్ ఎఫ్' ను సద్వినియోగం చేసు కోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి సూచించారు. బుధవారం పలు వురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కు లను పంపిణీ చేశారు. ఇందులో మల్లెపాక యాదగిరి రూ 23,500, తరుణ్ బెనర్జీ రూ54,000, డి. వీరస్వామి, రూ 12,000, అబ్బాని రమాదేవి రూ 34,500, బి. యాద గిరి రూ 51,000,ఎస్. పవన్ కుమార్ రూ 25,000, వి. దాసరథ్ రూ 49,500 మంజూరై నాయి. మొత్తం రూ 2,49,500 విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వినాయక్ నగర్ డివిజన్ కు చెందిన బీఆ ర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువులలో గుర్రపుడెక్క, దోమల బెడద తొలగించండి



**అల్వాల్, జనవరి 28 (ప్రజాదర్బార్):**

చినరాయుని చెరువు, కొత్త చెరువుల్లో విస్తృతంగా పెరిగిన గుర్రపుడెక్కను తక్షణమే తొలగించాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను, తార్నాక కార్యాలయంలో ఎస్ఈ శ్రీనివాస్ ను కలిసి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం ఇచ్చారు. అల్వాల్ డివిజన్ లోని రెండు చెరువుల్లో హైసింత్ అధికంగా పెరగడం వల్ల దోమల తీవ్రత పెరిగి, పరిసర ప్రాంతాల ప్రజలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్పొరేటర్ తెలిపారు. హైసింత్ (గుర్రపుడెక్క) తొలగింపులో జాప్యం జరిగితే ప్రజారోగ్య పరిస్థితి మరింత క్షీణించే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. కావున హైసింత్ తొలగింపు పనులను వేగవంతం చేసి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. దీనికి స్పందించిన అధికారులు, పనులను అత్యంత ప్రాధాన్యతతో త్వరితగతిన పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.

## నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2026 క్యాలెండర్ విడుదల



**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జనవరి 28 (ప్రజా దర్బార్)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్ అసోసియేషన్ 2026 సంవత్సరపు క్యాలెండర్ ,గోడపత్రిక లను వారి సంఘం ఆధ్వర్యంలో బుధవారం నాడు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో డిప్యూటీ సూపర్డెంట్డాక్టర్వి. శేఖర్,చిన్నపిల్లల విభాగ్యపతి డాక్టర్ నరహరి, నర్సింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జానకి దేవి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఆనంద్, కమిటీ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్ మాట్లాడుతూ రోగికి వైద్యుని తర్వాత అత్యంత సేవలందిస్తున్నది నర్సింగ్ అధికారులే అని,ఈ జిల్లాలో ఆసుపత్రులలో రోగులకు మెరుగైన సేవలు,చికిత్సలు అందించుటకు నర్సింగ్ అధికారులతోడ్పాటు ఎంతైనా అవసరమని అన్నారు.2026 సంవత్సరంలో నర్సింగ్ అధికారులు ఐక్యతతో ఉంటూ మరిన్ని ఆరోగ్యసేవలుఈప్రాంతంలో,జిల్లాలోని రోగులకు మెరుగ్గా అందించాలని ప్రత్యేకంగా సూచించారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపర్డెంట్ పెర్సీ సుమన్,హెడ్ నర్సులు నిర్మల, అమూర్త, నర్సింగ్ అధికారుల అసోసియేషన్ సభ్యులు యాదగిరి,మన్మోహన్ రెడ్డి, మరియమ్మ, రాజశేఖర్ కి కేశవ్, అంజి ,కిరణ్,రాజు, మహేష్ , జ్ఞానేశ్వరి,రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ లు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ దశరథం,మినిస్ట్రీయల్ సిబ్బంది రామచంద్రయ్య,రవి, కమిటీ సభ్యులు రూప, సువేద, కవిత,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించి.. గ్రామాభివృద్ధికి సహకరించండి

**యాదాద్రి(తుర్కపల్లి) జనవరి 28(ప్రజాదర్బార్)**

గ్రామంలో ఇంటి పన్నులను సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని తుర్కపల్లి ఎంపీఓ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మాట్లాడారు. మండలంలోని మొత్తం 33 గ్రామ పంచాయతీలకు గాను ములకలపల్లి, కోనాపురం గ్రామాలు నేటి వరకు 90 శాతం పన్నులు వసూలు చేసి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. పన్నుల వసూలులో చొరవ చూపిన ఆయా గ్రామాల సర్పంచులు చాడ భాస్కర్ రెడ్డి, బానోతు బుల్లి, పంచాయతీ కార్యదర్శులు కె.నాగరాజు, కె.సందీప్ రెడ్డి, కారోబార్ శ్రీశైలంలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మండలంలోని మిగతా 31 గ్రామ పంచాయతీలు కూడా ఈ రెండు గ్రామాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. మండల వ్యాప్తంగా ఇప్పటివరకు కేవలం 52 శాతం మాత్రమే పన్నులు వసూలయ్యాయని ఎంపీడీఓ తెలిపారు.

## కాంగ్రెస్‌లో బిజెపి నాయకుడు



**తాండూర్ జనవరి 28( ప్రజా దర్బార్)**

తాండూర్ మున్సిపల్ పరిధిలో వార్డ్ నెంబర్19 బిజెపి పార్టీకి చెందిన జుంటుపల్లి వెంకట్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. జుంటుపల్లి వెంకట్ తో పాటు 19వ వార్డుకు చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తామని పేర్కొన్నారు. అనంతరం జుంటుపల్లి వెంకట మాట్లాడుతూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితుడినై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ధారా సింగ్, పట్టణ అధ్యక్షులు హబీబ్ లాల తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను సాధించాలి




**గద్వాల జిల్లా ప్రతినిధి జనవరి 28( ప్రజా దర్బార్):**

ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో నిర్దేశించిన సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను వంద శాతం చేరుకునేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ పిలుపునిచ్చారు.నీతి అయోగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం లో భాగంగా బుధవారం ఢిల్లీ నుంచి నీతి అయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కు ఎంపికైన దేశంలోని 112 జిల్లాలలోని 513 బ్లాక్ లకు చెందిన ఆయా జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఈవో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమం ఈనెల 28 నుంచి ఏప్రిల్ 14 వరకు మొత్తం 77 రోజులపాటు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు ఆయా బ్లాక్ లకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ఇందుకుగాను అధికారులు గ్రామస్థాయి సర్పంచుల నుంచి రాష్ట్ర స్థాయి ప్రజాప్రతినిధుల వరకు అందరి సహకారం తీసుకొని ముందుకెళ్లాలన్నారు.జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కు ఎంపికవడంతో ఐడీఓసీలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్నారు. వీసీ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఐసిడిఎస్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల్లో 6 నెలల నుంచి ఆరేళ్లలోపు చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేసేలా సంబంధిత అధికారులు తరచూ కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. మరుగు దొడ్లు లేని అంగన్వాడి కేంద్రాల్లో నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## డీ కన్వెన్షన్ హాల్ లో పెయింటింగ్ ఎగ్జిబిషన్



**హన్మకొండ ప్రజాదర్బార్ జనవరి28:**

వరంగల్ హంటర్ రోడ్డు లోని డీ కన్వెన్షన్ హాల్ లో మంగళవారం రాత్రి వరంగల్ మాజీ ఎంపీ పసునూరి దయాకర్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని జేఎన్టీయూ 1990 - 91 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు పెయింటింగ్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. వివిధ దేశాలకు చెందిన వారు అద్భుతమైన పెయింటింగ్స్ తో ఊహాచిత్రాలు వేస్తూ వందలాది మందిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ మాజీ ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది డిసెంబర్ మాసంలో పెయింటింగ్ ఎగ్జిబిషన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రియేటివ్ ఆర్ట్ అసోసియేషన్ సలహాదారు సరిగొమ్ముల దీన్ దయాల్ మాట్లాడుతూ వరంగల్ ప్రాంతం కళలకు నిలయమని, ఈప్రాంతం నుండి ఎంతోమంది చిత్రకారులు ఉన్నారని, వారందరి పెయింటింగ్ తో మెగా చిత్రకళ ఎగ్జిబిషన్ పెట్టాలని అసోసియేషన్ లో చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. శివ ఆర్ట ప్రతినిధి శివ, అధ్యక్షుడు మధు మాట్లాడుతూ డిసెంబర్ మాసంలో వరంగల్ లో జరిగే మెగా పెయింటింగ్ ఎగ్జిబిషన్ లో చిత్రకళాకారులు భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం క్రియేటివ్ ఆర్ట అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ పసునూరి దయాకర్ తో పాటు ఎగ్జిబిషన్లో పాల్గొన్న కళాకారులందరినీ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శ్రీను, విజయ్, శ్రీధర్, ధనరాజ్, హేమ, మధు, జగదీశ్వర్, సాగర్, చందర్, తదితరులు పాల్గొన్నారు.

## యువతలో ఐక్యతను పెంపొందించడమే లక్ష్యం

**నర్సంపేట (ప్రజాదర్బార్)28 జనవరి :**

ఐక్యత మరియు క్రమశిక్షణ ఎన్సిసి ప్రధాన లక్ష్యమని, దేశవ్యాప్తంగా యువతలో ఐక్యతను పెంపొందించడం మరియు వారికి క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సాహస స్ఫూర్తిని నేర్పించడం, నిస్వార్థ సేవను పెంపొందించడం, దేశానికి సేవ చేయడానికి సిద్ధంగా ఉండేలా ప్రేరేపించడమే ఎన్సీసీ ప్రధాన ఉద్దేశ్యాలని 10(టీ) వరంగల్, బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రామ్ మధురై పేర్కొన్నారు. ఏ సర్టిఫికెట్ కొరకు విజ్ డమ్ హైస్కూల్ లో పరీక్షలు నిర్వహించగా డివిజన్లోని వివిధ పాఠశాలకు చెందిన 220 మంది క్యాడెట్లు హాజరయ్యారు. వీరందరికీ 10 (టీ) బెటాలియన్, వరంగల్ వారి ఆధ్వర్యంలో డ్రిల్ మరియు రాత పరీక్షలు నిర్వహించినట్లు ఎన్సిసి సిఈఓ తెలిపారు. తదనంతరం నిర్వహించిన కార్యక్రమంలో విజ్ డమ్ హైస్కూల్ కు చెందిన ఎన్సిసి థర్డ్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్ కు సెకండ్ ఆఫీసర్ గా పదోన్నతి కల్పిస్తూ ఎన్సిసి సీఈవో బ్యాడ్జిని అందజేశారు.

## ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరికలు

**ప్రజాదర్బార్, ఆదిలాబాద్ ప్రతినిధి 28:**

పట్టణంలోని 48వ వార్డు, ద్వారకానగర్ మోచిగల్లి, పలు కాలనీల నుంచి మున్సిపల్ ఎన్నికలలో భాగంగా స్వచ్ఛందంగా ఆఖి, ఆబ్క పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రంగినేని మనీషా ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద ఆయా పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీలో చేరడంతో వారికి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పార్టీ కండువా వేసి ఆహ్వానించి స్వాగతం పలికారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆయా వార్డుల నుంచి పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని వారి గెలుపే లక్ష్యంగా మనమంతా కలిసి ఐక్యమత్యంగా ముందడుగు వేయాలని ఆమె కోరారు.

## మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి




**ప్రజాదర్బార్, ఆదిలాబాద్ ప్రతినిధి జనవరి 28:**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం స్థానిక టిటిడిసి (ఖీఖీఈఇ) కేంద్రంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సహాయ కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నామినేషన్ల స్వీకరణకు చేపట్టిన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగినన్ని కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేలా అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనలు, అవసరమైన పత్రాల సమర్పణపై అభ్యర్థులకు స్పష్టమైన అవగాహన కల్పించేందుకు సహాయ కేంద్రాలు నిరంతరం పనిచేయాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ అధికారులకు సూచించారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఎన్నికల విభాగం సిబ్బంది, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికలు శాంతియుతంగా జరుపుకోవాలి




**ఆమనగల్ ప్రతినిధి జనవరి 28 ప్రజా దర్బార్:**

ఆమనగల్ పట్టణ ఎన్నికలు నామినేషన్లు 28 నుండి ప్రారంభమైన నేపథ్యంలో ఆమనగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ జానకిరామ్ రెడ్డి ఎలక్షన్ అధికారులకు పలు సూచనలు పోలింగ్ స్టేషన్లో అభ్యర్థి ప్రపోజల్ ఇద్దరే ఉండాలని నామినేషన్లు తప్పులు లేకుండా చూసి నామినేషన్లు తీసుకోవాలని అభ్యర్థులకు తగిన సూచనలు ఇవ్వాలని శాంతిభద్ర దృష్ట్యా ఇలాంటి అవాంతర సంఘటనలు జరగకుండా శాంతి దుష్ట పోలీస్ బలగాలు ఉన్నావని పి ఓ లు తగు జాగ్రత్తలు తీసుకొని వారికి సూచనలు ఇచ్చారు భద్రత నేపథ్యంలో అభ్యర్థులకు హెల్ప్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగినదని ఫారంలో చేసుకొని నామినేషన్లు వేసుకోవాలని అభ్యర్థులు ఎన్నికల నియమావళి ప్రకారం గా సమంత అధికారులకు సహకరించి నామినేషన్లు దాఖలు చేయవలెనని వారన్నారు శాంతిభద్ర దృష్ట స్పెషల్ పోలీసు వర్గాలు సంబంధిత అధికారులు ఎన్నికల అధికారులు పోలింగ్ మున్సిపల్ కమిషనర్ ఆఫీస్ నందు ఏర్పాటు చేయడం జరిగినది వారన్నారు

## నామినేషన్ కేంద్రాల తనిఖీ



ఎన్నికల అధికారి శ్యామ్ ప్రసాద్ లాల్ ఐఏఎస్ స్టేట్ అబ్జర్వర్ రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రం లోని నామినేషన్ కేంద్రాలను వారు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పరిశీలించరు, ఈ సందర్భంగా కేంద్రాల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్, త్రాగునీటి వసతి, విద్యుత్ సరఫరా తదితర అంశాలను అధికారులు సమీక్షించారు. అభ్యర్థులు మరియు వారి ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. నిబంధనల ప్రకారం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా, క్రమబద్ధంగా జరగాలని ఆదేశించారు. మొదటి రోజున మరిపెడ మున్సిపల్ కేంద్రంలో జనసేన పార్టీ అభ్యర్థి బోడ స్వాతి దామోదర్ 6 వ వార్డు నుండి నామినేషన్ దాకలు చేసారు, కాంగ్రెస్ పార్టీ నుండి బర్మావత్ దేవి రాంసింగ్ 9వ వార్డు నుండి నామినేషన్ దాకలు చేసారు, ఈ కార్యక్రమంలో మరిపెడ తహసీల్దార్ కృషవేణి, మునిసిపల్ కమిషనర్ విజయనంద్, పురపాలక సంఘం ఎన్నికల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి ఖాజిపల్లి బీఆర్ఎస్ నాయకులు



**జిన్నారం, జనవరి 28(ప్రజాదర్బార్):**

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని ఖాజిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆ పార్టీకి రాజీనామా చేసి పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ మాజీ వార్డ్ సభ్యురాలు రాజేశ్వరి మహేందర్‌తో పాటు కంజర్ల జగన్, కంజర్ల మహేష్, గద్దె ప్రణీత్, నరేందర్, గౌతమ్ మరియు వారి అనుచరులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి పార్టీలో చేరుతున్నారని ఆయన తెలిపారు. యువత శక్తితో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తామని, పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్రారెడ్డి జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, రవి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోథ్‌లో ఉత్సాహంగా జిల్లా స్థాయి బాలికల క్రీడలు



**ప్రజాదర్బార్, ఆదిలాబాద్ ప్రతినిధి జనవరి 28:**

ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల క్రీడా ప్రాంగణం బుధవారం ఉత్సాహంతో కళకళలాడింది. జిల్లా స్థాయి బాలికల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్స్2026ను జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్, గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మల్లెపూల నర్సయ్య, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వేడుకల ప్రారంభ సందర్భంగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. శాంతి, ఐక్యతకు ప్రతీకగా ఆకాశంలోకి హైడ్రోజన్ బెలూన్లను ఎగురవేయడంతో క్రీడాకారిణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపడం గర్వకారణమన్నారు. క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి విద్యార్థిని క్రీడా స్ఫూర్తితో పాల్గొని తన ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి దశలో చదువుతో పాటు క్రీడలు మానసిక, శారీరక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించే గుణం, లక్ష్య సాధనకు కష్టపడే తత్వం క్రీడల ద్వారానే అలవడుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని బాలికలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, ఈ పోటీలను తమ ప్రతిభను చాటుకునే మంచి అవకాశంగా మలచుకోవాలని ఆకాంక్షించారు. సంక్షేమ పాఠశాలల విద్యార్థినుల ప్రతిభను ప్రశంసిస్తూ, క్రీడల్లో గెలుపోటములకంటే భాగస్వామ్యమే ముఖ్యమని తెలిపారు. జిల్లా స్థాయి బాలికల ఈ క్రీడా, సాంస్కృతిక పోటీలు మూడు రోజుల పాటు కొనసాగనున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, క్రీడలు క్రమశిక్షణకు నిలువెత్తు ఉదాహరణలని అన్నారు. మైదానంలో చూపే పట్టుదల, ఆత్మవిశ్వాసం జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే శక్తిని ఇస్తుందని, బాలికలు ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్య అతిథులను అధికారులు శాలువాలతో సన్మానించారు. అలాగే క్రీడాజ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించారు. పరుగు పందెంలో గెలుపొందిన క్రీడాకారులకు పథకాలను అందించారు. ప్రారంభోత్సవంలో విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జాతీయ క్రీడాకారిణి నందిని, అదనపు కలెక్టర్లు శ్యామలదేవి, రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత




**కల్వకుర్తి జనవరి 28 (ప్రజాదర్బార్) ఊర్కొండ:**

మండలంలోని రాచాల పల్లి గ్రామానికి చెందిన మాడుగుల ఎర్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ యువ నాయకుల ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.కార్యక్రమంలో సర్పంచ్ మాడ్గుల మహేష్, ఉప సర్పంచ్ వెంకట స్వామి, వార్డు మెంబర్స్ మాడుగుల రాజు, మాడుగుల మధు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మధుసూదన్ రెడ్డి, అంజి, జంషీద్, గణేష్, హరీష్, మాడుగుల కృష్ణ, మాడుగుల బంగారి, ప్రేమ్ తదితరులు ఉన్నారు.

# మరకత శ్రీలక్ష్మీగణపతి దేవస్థానంలో విశేష అభిషేకాలు



**అల్వాల్, జనవరి 28 (ప్రజాదర్బార్):**

అల్వాల్ పట్టణం కనజిగూడాలో వెలసిన ప్రపంచంలోనే అరుదైన, విశిష్టమైన మరకతంతో మలచబడిన శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో బుధవారం విశేష అభిషేకాలను ఆలయ నిర్వాహకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే శనివారం శని త్రయోదశి పురస్కరించుకొని శని దోష నివారణ కోసం భక్తులు ముందుగా తమ గోత్రనామాలతో ఆలయంలో సంప్రదించాలని సూచించారు. అలాగే సుమారు 200 కోట్ల రూపాయల వ్యయంతో ఆలయ అభివృద్ధికి సంబంధించి స్థల సేకరణ ప్రక్రియ కొనసాగుతున్నదని తెలిపారు. ఇందులో భాగంగా నిత్య కల్యాణోత్సవాలు నిర్వహించేందుకు ప్రత్యేక మండపం, అన్న ప్రసాద వితరణకు సత్రము, కోనేరును ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ మహత్తర కార్యక్రమాలకు భక్తుల సహకారం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. బుధ, శుక్ర, ఆదివారాల్లో నిర్వహించే దర్బార్ సేవలో అన్న ప్రసాద వితరణకు, భూదానం కోసం విరాళాలు అందజేసిన భక్తుల గోత్రనామాలను స్వామివారికి నివేదించి ఆశీర్వాదాలు అందించడం ఆలయ సంప్రదాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రైవింగ్ లో హెల్మెట్ సీట్ బెల్ట్ తప్పని సరి




**గంభీరావుపేట( ప్రజా దర్బార్ )**

జనవరి 29 గంభీరావుపేట్ మండలం లింగన్నపేట గ్రామంలో, రోడ్డు భద్రతా మాసుత్సవం సందర్భంగా, గ్రామానికి చెందిన ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు లింగన్నపేట బస్టాండ్ ఆవరణలో, రోడ్డు భద్రత గురించి పాటల ద్వారా, డ్యాన్స్ ద్వారా,మంచి విన్యాసం చేసి డ్రైవింగ్ పై నిర్లక్ష్యం ఉండవద్దని డాన్స్ ద్వారా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమం ప్రజలందరూ తిలకించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి వి లక్ష్మణ్ ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించి, ద్విచక్ర వాహనం నడుపునప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అదేవిధంగా కారు ఇతర వాహనములు నడుపు సమయంలో తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని,మరియు మద్యం తాగి వాహనం నడపద్దని, మొబైల్ ఫోను మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని, సరుకు రవాణా వాహనములను అధికలోడు వేయొద్దని, సీట్లకు మించి ప్రయాణికులు ప్రయాణం చేయొద్దని తెలిపారు. మన ప్రాణాలు మన చేతుల్లో ఉండాలని డ్రైవింగ్ చేసే సమయంలో జాగ్రత్త వహించాలని మన అజాగ్రత్త వలన ఎదురుగా వచ్చే వాహనంపై కూడా ఉంటుందని, ఇంటి పెద్ద లేకపోతే ఇంట్లో నివసించే వారి పరిస్థితి ఆర్థికంగా మానసికంగా చాలా బాధాకరంగా ఉంటుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సహాయక మోటారు వాహనముల తనిఖీ అధికారి రజిని, పిల్లలచే బస్టాండ్ ఆవరణలో ఉన్న పెద్దవారితో,వాహనము నడుపు సమయములో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మెలకువలు తప్పనిసరిగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ మెంబర్ సంగీతం శ్రీనాథ్, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల కరస్పాండెంట్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అదుపు తప్పిన మేరీ మదర్ స్కూల్ బస్సు

**నాగారం, ప్రజాదర్బార్: (జనవరి 28)**

నాగారం మండలం మేరీ మదర్ స్కూల్ బస్సు బుధవారం పేరబోయిన గూడెం,నర్సింహుల గూడెం నుండి విద్యార్థులను పాఠశాలకు తీసుకెళ్తుండగా అదుపు తప్పి గుంటలోకి దూసుకెళ్లింది.అదృష్ట వశాత్తు తృటిలో ప్రమాదం తప్పింది.ఒక్క సారిగా విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు.ఆయా గ్రామస్థులు,విద్యార్థులు తల్లి తండ్రులు మాట్లాడుతూ రోడ్డు గుంటలుగా ఉన్నప్పటికి డ్రైవర్ నిత్యం బస్సును అతివేగంగా నడుపుతుంటాడని అందువల్లే బస్సు అదుపు తప్పిందని తెలిపారు. పేరబోయిన గూడెం, నర్సింహుల గూడెం గ్రామాలకు వ్వె దారి ఇదివరకు ఇసుక లారీలు నిత్యం నడవడం వలన రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని,గర్భిణి స్త్రీలు,విద్యార్థులు ఆయా గ్రామ ప్రజలు ఆ దారి వెంట ప్రయాణించాలంటే సవాలుగా మారిందని స్థానికులు వాపోతున్నారు.కాబట్టి అధికారులు,స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి రోడ్డు వేయించాలని కోరారు.

# మమత మెడికల్ కళాశాలకు నేత్ర , అవయవ దానం.

**ప్రజా దర్బార్ చింతకాని జనవరి 28...**

చింతకాని మండల ఈనాడు రిపోర్టర్ చావా అరుణ్ కుమార్ గారి మామగారైన బొల్లేపల్లి ఆదినారాయణ (85) ఖమ్మం నగరం బురహాన్‌పురంలో ఈరోజు ఉదయం గుండెపోటుతో కన్నుమూయడం అత్యంత విషాదకరం.వారి మరణ వార్త కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు,పరిచయస్తులను తీవ్రంగా కలచివేసింది.మరణానంతరం కూడా మానవ సేవే మాధవ సేవే లక్ష్యంగా, బొల్లేపల్లి ఆదినారాయణ కుటుంబ సభ్యులు ఆదినారాయణ కళ్లను ఖమ్మం నేత్ర నిధికి దానం చేయడం అలాగే వారి పార్థివ దేహాన్ని మమతా కళాశాల వైద్య విద్యార్థుల విద్యా ప్రయోజనార్థం అందజేయడం అభినందనీయం, ఆదర్శప్రాయమైన నిర్ణయం.ఈ మహోన్నత సేవ ద్వారా ఇరువురికి కంటి(చూపు) వెలుగు కలిగించడంతో పాటు, మమత వైద్య కళాశాల విద్యార్థులకు విజ్ఞానం అందనుంది.బొల్లేపల్లి ఆదినారాయణ గారు ధన్యజీవి. వారి ఆత్మకు శాంతి చేకూరాలి.

# బూర్గంపాడు సీహెచ్‌సీలో సురక్షిత ప్రసవం




**బూర్గంపాడు ప్రజాదర్బార్, జనవరి 28:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడులోని సామాజిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ సి లో వైద్యులు సమయస్ఫూర్తితో వ్యవహరించి ఒక గిరిజన మహిళకు విజయవంతంగా ప్రసవం చేశారు. వ. ముల్కలపల్లి మండలం, ఉటాచెరువు గ్రామానికి చెందిన మడకం జోగి భర్త విజయ్) బుధవారం తెల్లవారుజామున పురిటి నొప్పులు అధికం కావడంతో 108 అత్యవసరం అంబులెన్స్ కు ఫోన్ చేశారు వెంటనే స్పందించిన అంబులెన్స్ సిబ్బంది. హుటాహుటిగా అక్కడకు చేరుకున్నారు .సదరు మహిళను వెంటనే. బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. పరిస్థితిని గమనించిన డ్యూటీ డాక్టర్ మరియు నర్సింగ్ సిబ్బంది వెనువెంటనే స్పందించి ఆమెకు వైద్యం అందించారు. సురక్షితమైన ప్రసవం అనంతరం ఆమె ఇద్దరు చిన్నారులకు జన్మనిచ్చారు. ప్రస్తుతం తల్లి మరియు ఇద్దరు బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.అత్యవసర సమయంలో మెరుగైన వైద్యం అందించి, సురక్షితంగా డెలివరీ చేసిన వైద్య బృందాన్ని బాధితురాలి కుటుంబ సభ్యులు మరియు స్థానికులు అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందనడానికి ఈ ఘటన ఏ నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు

# దుమ్ముగూడెం ముత్యాలమ్మ దేవస్థానం చైర్మన్ గా బైరెడ్డి సతీష్

**(ప్రజాదర్బార్) /దుమ్ముగూడెం:**

దుమ్ముగూడెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ గా బైరెడ్డి సతీష్ ను గ్రామస్తుల సమక్షంలో ఆలయ స్టీరింగ్ కమిటీ ప్రకటించింది. కొంతకాలంగా ఈ చైర్మన్ పదవికి మరో వర్గం కూడా ప్రయత్నించగా బుధవారం ఉదయం 11 గంటలకు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమంలో ఇరు వర్గాలతో ఆలయ స్టీరింగ్ కమిటీ సుదీర్ఘ చర్చలు జరిపి ఎట్టకేలకు బైరెడ్డి సతీష్ ను అధ్యక్షునిగా, అల్లాడి వెంకటేశ్వరరావుని కార్యదర్శిగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ దేవస్థానమును అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించేందుకు తమ వంతు కృషి చేస్తామని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దిం చిన్నక్క ను గ్రామస్తులు సత్కరించారు. అదేవిధంగా తమ ఎన్నికకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన స్టీరింగ్ కమిటీ సభ్యుల ను ఆలయ చైర్మన్ బైరెడ్డి సతీష్ సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు యలమంచి రవికుమార్, కొత్తూరు సీతారామారావు, ముసలి రాంబాబు, కెల్లా వేణు, దల్లి అప్పల రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమల్లోకి



**ప్రజాదర్బార్, ఆదిలాబాద్ ప్రతినిధి 28:**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2026 సంవత్సరానికి గాను మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల 2వ సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుముదిని జారీ చేసిన నోటిఫికేషన్‌తో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైందని చెప్పారు. జనవరి 28 నుండి ఉదయం 10:30 గంటల నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై, జనవరి 30 సాయంత్రం 5:00 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. నామినేషన్ల పరిశీలన జనవరి 31న, అప్పీళ్లకు ఫిబ్రవరి 1 వరకు అవకాశం ఉందని, ఉపసంహరణకు ఫిబ్రవరి 3 మధ్యాహ్నం 3:00 గంటల వరకు గడువు విధించామని వివరించారు. పోలింగ్ ఫిబ్రవరి 11న ఉదయం 7:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతుందని, ఓట్ల లెక్కింపు ఫిబ్రవరి 13న చేపడతామని తెలిపారు. ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, డిపిఆర్ఓ ఇ. విష్ణువర్ధన్, మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థిని జశ్విని కి సర్టిఫికెట్లు

**ప్రజాదర్బార్ / జవహర్ నగర్ :**

జవహర్ నగర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల లోని విద్యార్థిని భూంఫాగు జశ్విని టైక్వాండో అంతర్జాతీయ కుక్కిహన్ లో బ్లాక్ బెల్ట్ సాధించడం అభినందనీయమని జవహర్ నగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ ఆజామోహియుద్దీన్ అన్నారు బుధవారం జవహర్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో తైక్వాండో లో అంతర్జాతీయ బహుమతి సాధించిన జశ్విని కి మాస్టర్ రమేష్ తో కలిసి బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ ను అందజేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు మాస్టర్ రమేష్ పర్యవేక్షణలో విద్యార్థులు కరాటే లో రాణించి భవిష్యత్తులో దేశానికి స్కూల్ కు మంచి పేరు తీసుకురావాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మినీ సమ్మక్క సారక్క జాతర ప్రారంభం...




వైరా/కారేపల్లి ప్రజాదర్బార్ జనవరి 28

సింగరేణి మండలం పేరేపల్లి గ్రామ పంచాయతీలోని జమాలపల్లి గ్రామ శివారులోని ఎల్లబొడు వద్ద ఆదివాసీల ఆరాధ్యదైవాలైన సమ్మక్క, సారక్కల- జాతర మినీ జాతర ఘనంగా బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. నాలుగు రోజుల పాటు జాతర జరుగనుంది. సాధారణంగా ప్రతి రెండేళ్లకు ఒకసారి ఆదివాసిలు సమ్మక్క-సారలమ్మల మినీ జాతర నిర్వహిస్తారు.బుధవారం మండమెలిగె పండుగతో జాతర ప్రారంభిస్తారు. గద్దెలను శుద్ధి చేసి గ్రామంలోకి దుష్టశక్తులు రాకుండా ఆలయ పూజారులు తొలిరోజు దిష్టి తోరణాలు కడుతారు. భక్తుల మొక్కుల చెల్లింపు,చేస్తారు.ఈ జాతరకు మండలం నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. భక్తులు స్నానాలు ఆచరించి తర్వాత వనదేవతలను దర్శించుకుంటున్నారు. గద్దెల వద్దకు చేరుకొని పసుపు, కుంకుమ, ఎత్తు బంగారం సమర్పించారు. దీంతో ఎల్లబొడు ప్రాంతం లో భక్తులతో కళకళలాడుతున్నాయి.

# వార్డులో ప్రధాన సమస్యలను పరిష్కరిస్తా..!

**హుస్నాబాద్ జనవరి 28 ప్రజా దర్బార్**

హుస్నాబాద్ మున్సిపల్ పరిదిలోని ఆరవ వార్డులో నెలకొని ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేసేందుకు ఎప్పటికీ అందుబాటులో ఉంటానని ఆశీర్వదించి నన్ను కౌన్సిలర్ గా గెలిపించాలని బిఆర్ఎస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి భూక్య లక్ష్మణ్ నాయక్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆరవ వార్డులో ప్రధాన సమస్యలపై దృష్టి స్థారిస్తానని, ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ ఇంటింటికి నీటి సరఫరా, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు,ఇండ్లు రేషన్ కార్డులు పింఛన్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు ఆరవ వార్డు ఓటర్లు ఆశీర్వదించి కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డును మరింత అభివృద్ధి చేస్తానని లక్ష్మణ్ నాయక్ అన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం కుమారుల సేవా కార్యక్రమం..!



**హుస్నాబాద్ జనవరి 28 ప్రజాదర్బార్**

హుస్నాబాద్ మండలం పొట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో రిటైర్డ్ టీచర్ కొమ్మెర శ్రీరాంరెడ్డి జ్ఞాపకార్థం అతని కుమారులు కొమ్మెర నరసింహారెడ్డి, వీరారెడ్డి,రామకృష్ణారెడ్డి సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పాఠశాలలో చదివే 45 మంది విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ డ్రెస్ లను అందించారు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రాచపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ మా తండ్రి జ్ఞాపకార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఇలా చేయడం ద్వారా సమాజంలో మా నాన్నకు ఉన్న మంచి పేరు గుర్తుండిపోతుందని అతని కుమారులు గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సాగుల స్వరూప, ఉపాధ్యాయులు లావుడ్య బిక్షపతి, వేణుమాధవ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మరువలేని నాయకుడు.... సదాస్మరామి..కొత్తపల్లి వెంకట్ రామ్ రెడ్డి ప్రథమ వర్ధంతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి,జనవరి 28,ప్రజా దర్బార్:**

కొత్తపల్లి వెంకట్ రామ్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం మరికల్ మండలంలోని వెంకటపూర్ గ్రామంలో నిర్వహించారు.జిల్లా నాయకులు,అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని కొత్తపల్లి వెంకట్ రామ్ రెడ్డికి నివాళులు అర్పించారు.వెంకట్ రామ్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెంది ఏడాది అయినా ఇంకా జనం గుండెల్లో గూడుకట్టుకుని ఉన్నారన్నారు.మరువలేని నాయకుడిని.. మరోసారి స్మరించుకునేందుకు అభిమానులు వర్ధంతి కార్యక్రమానికి తరలివచ్చారు.ఇందుకు తగ్గట్టుగానే తనయుడు కొత్తపల్లి రాజేందర్ రెడ్డి విస్తృత ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని పలువురు నాయకులు,మండల అఖిలపక్ష నాయకులు,అభిమానులు వర్ధంతి కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## 30వ తేదీన తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ ఎన్నికలు



**చందానగర్ జనవరి 29 , ( ప్రజా దర్బార్) :**

ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో రంగనాథ్.ఆర్ సభ్యుడిగా పోటీ చేస్తున్నారు. ఈయన 1998లో సీనియర్ న్యాయవాది, సంగారెడ్డి, వికారాబాద్, హైకోర్టులో రంగారెడ్డి జిల్లాలో ప్రాక్టీస్ చేశారు. న్యాయవాదుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, బార్ కౌన్సిల్ అభివృద్ధి కోసం పనిచేసే అవకాశం ఇవ్వాలని, మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేసి, తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకోవాలని అభ్యర్థించారు.

## కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే తిరుగులేని విజయం



**ప్రజాదర్బార్, కరీంనగర్ :**

కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయం సాధిస్తుందని మేయర్ పీఠం దక్కించుకొని చరిత్ర సృష్టిస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో కాంగ్రెస్ నుంచి దుగ్గ హారిక మహేందర్ 35వ డివిజన్ చాడగొండ కవిత బుచ్చిరెడ్డి 44 డివిజన్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు.ఈ నామినేషన్ కార్యక్రమంలో రాజేందర్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలంతా నమ్ముతున్నారని పేర్కొన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని పెద్ద మెజార్టీతో అభ్యర్థులను గెలిపిస్తారని తెలిపారు. నగరపాలక సంస్థపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిందం శ్రీనివాస్ అనంతుల రమేష్ వజీరు తోపాటు ఆయా డివిజన్లో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ




**చౌదర్ గూడ జనవరి 29 (ప్రజాదర్బార్):**

జిల్లెడ్ చౌదరిగూడ మండల పరిధిలోని రావిర్యాల గ్రామంలో తేదీ 30/1/2026 న భ్రమరాంబ మల్లికార్జున మారుతీ దేవాలయంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం మరియు ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ జరుగును కావున శివ భక్తులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పడిపూజను వీక్షిస్తూ ఆ భగవంతునికి దర్శించుకోవాలని అందె మహేశ్వర్ అందె కుటుంబ సభ్యుల తరుపున పేరుపేరునా ప్రతి ఒక్కరికి ఇదే మా ఆహ్వానం

# జనసద్రం అయిన మినీ మేడారం



**ఆత్మకూరు ప్రజాదర్బార్ జనవరి28:**

మేడారం జాతర తర్వాత రెండో మేడారం గా విరాజిల్లుతున్న అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తుల తాకిడి ఎక్కువ అయ్యింది.జాతరలో మొదటి రోజు బుదవారం గద్దె పైకి సారలమ్మ రావాదంతో భక్తులు పులకించిపోయారు. అగ్రంపహాడ్ లో వనదేవతలైన సమ్మక్క- సారలమ్మజాతరకు పెద్దఎత్తున భక్తులు తరలిరావడంతో గద్దెల ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. హనమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ సమ్మక్క- సారలమ్మ జాతరకు లక్షల్లో భక్తులు తరలివస్తారు.మేడారం లో జరిగినలుగానే ప్రతి రెండు సంవత్సరాలకు ఒకమారు జాతరను ఘనంగా నిర్వహిస్తారు. వనదేవతలకు మేడారంలో పూజ తంతు ఏ విధంగా జరుగుతుందో అదే విధంగా నిర్వహిస్తూ ఉంటారు.దీంతో అగ్రం పహాడ్ జాతరకు భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది.గత ఏడాది 60 లక్షల పై చిలుకు భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు.

**అగ్రంపహాడ్ లో గద్దె పై కొలువైన సారలమ్మ**

మొదటి ప్రారంభ ఘట్టం లో భాగంగా సారలమ్మ ను డప్పుచప్పుళ్ళు, మేళతాళాలు, శివసత్తుల పూనకాలు భారీపోలీసు బందోబస్తు మధ్య పసుపు, కుంకుమ గద్దెల పైకి తీసుకురావడంతో జాతర ప్రారంభం అయ్యింది. ముందుగా గుండ్లపెల్లి సాంబశివరావు ఇంటి వద్ద పసుపు కుంకుమ కు పూజలు నిర్వహించి గుండెబోయిన రాజన్నగౌడ్ ఇంటి నుంచి గటంకుండను తీసుకున్న పూజారులు తర్వాత గోనెల రవీందర్ ఇంటి నుంచే వరాలకుండలను గద్దెల వరకు తీసుకవచ్చి వనదేవతలకు మొక్కులు చెల్లించిన అనంతరం సాయంత్రం గోనెల వెంకన్న ఇంటి నుంచి భారీ పోలీసు బందోబస్తు మధ్యసారలమ్మను గద్దె మీదకు తీసుకు వచ్చి ప్రతిష్టించారు.గద్దపైన కొలువుతీరిన సారలమ్మకు భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.గురువారం రెండో ఘట్టం ప్రధాన ఘట్టం సమ్మక్కను గద్దె పైన ప్రతిష్టించడం తో జాతర పరిపూర్ణం అవుతుంది.

## ఖేడ్ మున్సిపాలిటీలో 10 నామినేషన్లు దాఖలు



నారాయణఖేడ్ మున్సిపాలిటీలో మొదటిరోజు బుధవారం పదిమంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ ల ప్రక్రియ కొనసాగింది. నామినేషన్ సెంటర్ల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏర్పాట్లను తహసిల్దార్ హసీనా బేగం పర్యవేక్షించారు. పోలీసుల భద్రతను డీఎస్పీ వెంకటరెడ్డి , సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై శ్రీశైలం ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. నామినేషన్ల దాఖలు కొరకు మున్సిపల్ కార్యాలయం బయట హెల్ప్ సెంటర్, పన్నుల వసూలు డెస్క్ ఏర్పాటు చేశారు. 1వ వార్డు నుండి ర్యాకల అంజలి, మేటి సంగొండ మాధవి, పత్రి లలిత, నిఖిత, మూడవ వార్డు నుండి స్వప్న అభిషేక్ శెట్కర్, 9వ వార్డు నుండి బానపురం రాజు, ఆవుసలి జ్యోతి చారి, 8వ వార్డు నుండి నర్సింలు, 11వ వార్డు నుండి రుక్మిణి , 13వ వార్డు నుండి మహా రుద్రప్ప నామినేషన్లు దాఖలు చేశారు.

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం



**జిన్నారం, జనవరి 28 (ప్రజాదర్బార్):**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. మొదటి రోజున జిన్నారం మున్సిపల్ పరిధిలో మూడు నామినేషన్లు దాఖలయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలిపారు. అలాగే గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో మూడు నామినేషన్లు, గుమ్మడిదల మున్సిపల్ పరిధిలో ఆరు నామినేషన్లు స్వీకరించినట్లు అధికారులు వెల్లడించారు. నామినేషన్ ప్రక్రియ ఎన్నికల నిబంధనల మేరకు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని తెలిపారు.అభ్యర్థులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు.

## సందర్శించిన నూతన జూనియర్ సివిల్ జడ్జిలు



**హైదరాబాద్, ప్రజాదర్బార్ జనవరి 28:**

నూతనంగా నియమితులైన 11 మంది జూనియర్ సివిల్ జడ్జిలు, జ్యూడిషియల్ అకాడమీలో శిక్షణలో భాగంగా ఈ రోజు ఉదయం ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీను సందర్శించారు. నేర న్యాయ వ్యవస్థలో కీలక భాగస్వాములైన పోలీస్, ప్రాసిక్యూషన్, కరెక్షన్ విభాగాల పాత్రపై అవగాహన పెంపొందించుకునే ఉద్దేశంతో ఈ స్టడీ టూర్ నిర్వహించబడింది. సందర్శనలో భాగంగా ట్రైనీ జూనియర్ సివిల్ జడ్జిలు ముందుగా అకాడమీ ఉన్నతాధికారులతో సెమినార్ హాలులో ప్యానెల్ డిస్కషన్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ (ఇన్-సర్వీస్) శ్రీమతి జి. కవిత, అసిస్టెంట్ డైరెక్టర్లు ఘంటా వెంకట్రావ్, శ్రీనివాసరెడ్డి, నరహరి, ఫోరెన్సిక్ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ధనజ, లా ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ రవికుమార్, వరలక్ష్మి, అవుట్‌డోర్ అసిస్టెంట్ డైరెక్టర్ వి.వి. శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ జి. కవిత మాట్లాడుతూ, అకాడమీలో ఇండక్షన్ మరియు ఇన్-సర్వీస్ ట్రైనీలకు అందిస్తున్న ఇండోర్, అవుట్‌డోర్ శిక్షణ విధానం, అలాగే తెలంగాణ పోలీస్ అకాడమీ సాధించిన జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవార్డులు మరియు ఐఎస్‌ఓ సర్టిఫికేషన్ల గురించి వివరించారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఘంటా వెంకట్రావ్, ఇండోర్ సబ్జెక్టుల ప్రాముఖ్యతను వివరిస్తూ, క్రిమినల్ జస్టిస్ సిస్టంలో భాగమైన వివిధ విభాగాలు చట్టబద్ధంగా పరస్పరం ఎలా సమన్వయంతో పనిచేయాలి అనే అంశాలపై చర్చించారు. క్రిమినల్ కేసుల దర్యాప్తు విధానాలపై జడ్జిలు అడిగిన ప్రశ్నలకు అసిస్టెంట్ డైరెక్టర్లు సమగ్ర సమాధానాలు అందించారు. లా ఫ్యాకల్టీ సభ్యులు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఫిజికల్ ఫిట్‌నెస్ శిక్షణ అంశాలపై అవుట్‌డోర్ అసిస్టెంట్ డైరెక్టర్ వి.వి. శ్రీనివాసరావు వివరించారు. తదుపరి, ట్రైనీ జడ్జిలు అకాడమీ ప్రాంగణంలో ఉన్న ఆచార్య నాగార్జున గ్రంథాలయం, డాక్టర్ హాంకిన్స్ మ్యూజియం, ఫోరెన్సిక్ ల్యాబ్, ఫైరింగ్ రేంజ్‌లు, ఇంటర్నేషనల్ మరియు సీనియర్ ఆఫీసర్స్ మెస్, కె.ఎస్. వ్యాస్ జూనియర్ ఆఫీసర్స్ మెస్, పలు ఆడిటోరియంలను సందర్శించారు. అలాగే శిక్షణా గ్రౌండ్స్, క్రీడాభవనం, జిమ్‌లు, కోర్టులను పరిశీలించి అక్కడి సౌకర్యాల పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అకాడమీలో ఉన్న జాతీయ స్థాయి శిక్షణా మౌలిక సదుపాయాలపై జూనియర్ సివిల్ జడ్జిలు ప్రత్యేక ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం మొత్తం డి.ఎస్.పీ. సతీష్ లైజన్ ఆఫీసర్‌గా వ్యవహరించి, ట్రైనీ జడ్జిలకు అకాడమీలోని వివిధ విభాగాలను పరిచయం చేశారు.ఈ కార్యక్రమం లో వివిధ విభాగాల ఇంచార్జి లు ఐటీ ఎస్ ఐ శేఖర్,అడ్మిన్ ఇన్స్పెక్టర్ మహేష్, క్యూ ఏం శ్రీనివాస్, ఇతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

# మద్యం వ్యాపారుల కాసుల వేట



**పాలేరు జనవరి 28 ప్రజా దర్బార్ న్యూస్**

కూసుమంచి మండలంలో ఇదో దందా.. ప్రజల రక్తమాంసాలపై కాసులు ఎరుకునే కొత్త పంథా. పట్ట ణం, పల్లెల్లో బెల్టు దుకాణాల దందాలో ఎక్సైజ్ అధి కారులు తెరవెనుక భాగస్వామ్య పాత్ర పోషిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. బెల్టు దుకాణాల్లో గతంలో క్వాటరుకు రూ. 10 ఎక్కువ చేసి విక్రయించేవా రు. ప్రస్తుతం దానికి రూ. 15 నుండి 20కి పెంచారు. ప ట్టణం, పల్లె అనే తేడా లేకుండా బెల్టు దుకాణాలు ఎర్పా టు చేయడం వాటికి మద్యం వ్యాపారులు పెద్ద ఎత్తున మద్యం సరఫరా చేయడంతో పాటు బెల్టు దుకాణాల దగ్గరికి ఎవరైన వస్తే మా షాపు పేరు చెప్పండి అంత మే మే చూసుకుంటామని బెల్టు దుకాణాదారులను ప్రోత్స హిస్తున్నారు. బెల్టు దుకాణాల దందాతో కోట్లు వెనకేసు కోవాలని మద్యం వ్యాపారుల దోరణిని తేటతెల్లం చేస్తుంది. అధికారులు బెల్టు దుకాణాలను ప్రోత్సహిస్తున్న మద్యం వ్యాపారులకే అండదండగా ఉంటున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. మారుమూల పల్లెలకు సైతం మద్యం సరఫరా చేస్తూ ఎవరైన అధికారులు తనిఖీలకు వస్తే బెల్టు నిర్వాహకులకు చెబుతున్నారంటే ఇందులో ఎక్సైజ్ అధికారుల వాటా కూడా ఉన్నట్లు అర్థం అవుతుంది.

అధిక ధరలకు విక్రయాలు..

మండల కేంద్రంతో పాటు మండల పరిదిలోని వివిధ గ్రామా ల్లో కిరాణ కోట్టు, టీకొట్టు, చిన్న డబ్బాలలో కోట్టు పెట్టుకున్న చిరు వ్యాపారులందరు బెల్టు దుకాణాలే లక్ష్యంగా చేసుకోని షాపులు ఎర్పాటు చేసుకోని ఎమ్మార్పీ పై క్వాటరుకు రూ. 15 ఒక్క బీరుకు రూ. 15 నుండి 20 వరకు అదనంగా డబ్బులు తీసుకొని అమ్ముతున్నారని ఆయా గ్రామాల వారు పేర్కొంటున్నారు . దీనికి ప్రధాన కారణం మద్యం దుకాణాల వ్యాపారులకు ఎక్సైజ్ శాఖలో పని చేస్తున్న ఒ అధికారి అండ దండలు ఉండడమేనని పలువురు పెర్కోంటున్నారు. ఎక్సైజ్ అధికారులు మద్యం వ్యాపారుల నుండి నెల,నెల మామూళ్లు వసూలు చేస్తూ బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్నారని జిల్లాలో పలు మహిళ సంఘాల నేతలు ఆరోపిస్తున్నా రు. అధికారుల అండదండలతోనే మద్యం వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ బెల్టు దుకాణాలకు విచ్చల విడిగా మద్యం అమ్ముతున్నట్లు విమర్శలు వినిపిస్తు న్నాయి. మండల కేంద్రంలో దాదాపు 5 బెల్టు దుకాణాలు ఉన్నాయని మండలవాసులు పేర్కోంటున్నారు. అలాగే ప్రతి పల్లెలో గల్లికో బెల్టు దుకాణాలు ఉన్నాయి. ఇదంత అధికారులకు తెలిసిన పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. మండల కేంద్రంలో మద్యం దుకాణాలు ఉన్న బెల్టుషాపులు కూడ జోరుగానే నడుస్తున్నాయి. అర్ధరాత్రి వరకు బెల్టుషాపుల్లో మద్యం విక్రయిస్తుండడంతో పల్లెల్లో పట్టణంలోని పలు కాలనీల్లో గోడవలు జరుగుతున్నాయి. బెల్టు దుకాణాల దగ్గర మద్యం సేవిస్తూ అటు నుండి వచ్చి పోయె వారి పట్లు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైన ఉన్నత స్థాయి అధికారులు స్పందించి బెల్టు దందాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు..

## గ్రంథాలయాలే విజ్ఞాన నిలయాలు



**భువనగిరి ప్రజాదర్బార్ జనవరి 28**

గ్రంథాలయాలే విజ్ఞాన నిలయాలని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ అన్నారు. బుధవారం భువనగిరి పట్టణంలోని బీచ్ మహల్లా ప్రభుత్వ పాఠశాలలో మరో గ్రంథాలయ ఉద్యమం బస్సు యాత్ర గోడ ప్రతులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘ సంస్కర్త,రచయిత కందుకూరి వీరేశలింగం పంతులు చెప్పినట్లు “చిరిగిన చొక్కా అయినా తొడుక్కో-ఓ మంచి పుస్తకం మాత్రం కొనుక్కో”అన్న సూక్తిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని ఆయన కోరారు.బడి ఈడు పిల్లలకు ఇవ్వాల్సిన అత్యంత విలువైన బహుమతి ఒక మంచి పుస్తకమే అని తెలియజేశారు. ఈ సమావేశంలో హైదరాబాద్ టు అమరావతి మరో గ్రంథాలయ ఉద్యమ బస్సు యాత్ర నిర్వాహకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ..గ్రంథాలయాలను బలోపేతం చేయాలని,గ్రంథాలయ నిర్వాహకులను నియమించాలని, గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## ఎన్నికల పరిశీలకులుగా కోర్ర లక్ష్మి, సునయన చౌహాన్

**మేడ్చల్ జిల్లా,కలెక్టరేట్,జనవరి28(ప్రజాదర్బార్):**

మున్సిపాలిటిలు,మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఆలియాబాదు, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నందున ఎన్నికల సాధారణ పరిశీలకులుగా కొర్ర లక్ష్మి ఐఎఎస్, వ్యయ పరిశీలకులుగా సునయన చౌహాన్లు నియమితులయ్యారు.ఈ సందర్భంగా బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తో కలిసి సాధారణ ఎన్నికల పరిశీలకులు కొర్ర లక్ష్మి ఆలియాబాదు మున్సిపాలిటిలోని పోలింగ్ బూతులను పరిశీలించి కావలసిన మౌలిక సదుపాయాలను, రేలింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఏర్పాటు చేయనున్న జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అంతకు ముందు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన సాధారణ ఎన్నికల పరిశీలకులు కొర్రలక్ష్మిని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పూల మొక్క అందంచి ఆహ్వానం పలికారు.

## ”చర్చా కార్యక్రమం”లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్, ప్రజాదర్బార్: జనవరి 28**

ఎల్బీనగర్ నియోజకవర్గం, వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తమ కాలనీ సమస్యలపై బుధవారం చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కాలనీలోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీనిలో భాగంగా కాలనీలో డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ సమస్యలతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చిట్టా రాజశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్, మధుగౌడ్, నవీద్, కాలనీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ శ్రీనివాసరావు, కోశాధికారి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, సయ్యద్ జాహిద్, ఆలీ మల్లేష్, రఘుపతి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



**లోకేశ్వరం జనవరి 28 (ప్రజాదర్బార్)**

అంగన్వాడి ఉపాధ్యాయురాలిగా ఉత్తమ సేవలందించినందుకు గాను ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నందు లోకేశ్వరం మండలం భామ్ని (కె)గ్రామ అంగన్వాడి టీచర్ ఫరానా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎస్సారెస్ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయురాలిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, కరస్పాండెంట్ తో పాటు టీచర్లు పల్లవి, సునీత, శృతి, రచన, మౌనిక, సౌజన్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో మున్సిపల్ అవినీతి



**జగిత్యాల, జనవరి 28,(ప్రజాదర్భార్)**

జగిత్యాల పట్టణం లోని స్థానిక ఇందిరా భవన్ లో జీవన్ రెడ్డి ప్రెస్ మీట్ లో భాగంగా విలేకరులతో మాట్లాడుతూ సంజయ్ చేసిన అవినీతి పై ఉన్నది మాట్లాడితే ఉలిక్కి పడ్డట్టు. జగిత్యాల మున్సిపల్ అవినీతి 16 మంది మున్సిపల్ కమిషనర్ లు మారారు 5 సంవత్సరాల కాలంలో 16 మంది మారటం దేశంలో ఎక్కడ జరగలేదు. 8 మంది మున్సిపల్ కమిషనర్ లు జైలు పాలు అయింద్రు. మీరు ఎన్నుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ కూడా మీ వేధింపులు తట్టుకోలేక తన పదవికి రాజీనామా చేశారు. కేవలం కౌన్సిలర్ స్థానం బలహీన వర్గాలకు మహిళలకు స్థానం ఉండాలని చూస్తే మీరు ఆ స్థానంలో వారు ఉండకుండా చూశారు. వైస్ చైర్మన్ ను మహిళలకు , బలహీన వర్గాలకు ఎన్నుకోబడ్డ స్థానంలో వల్ల హక్కులను కలారస్తు మీరు ఎల్ ఎల్ గార్డెన్ 60 ఫీట్స్ రోడ్ నిర్మాణం నేను గత కొన్ని సంవత్సరాలుగా అందరూ కలెక్టర్ లతో చర్చించిన. నేను రోడ్ అడ్డుకుంటున్న అని నా మీద ఆరోపణ చేస్తున్నాడు. 10 సంవత్సరాల కాలం నుండి కూడా నువ్వే రాజ్యం చేస్తున్నావు నీకు ఎవరు అడ్డువచ్చారు. రాజకీయంగా మాట్లాడితే వాస్తవానికి అనుగుణంగా ఉండాలి. యావర్ రోడ్ ను నేను అందరిని ఒప్పించి మెప్పించి రోడ్ వెడల్పును విస్తరణ చూపించిన. కొన్ని చేయగల్గిన కొన్ని చేయలేకపోయినా. ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను ప్రారంబోచవం చేసి 2 సంవత్సరాలు గడుస్తుంది ఇప్పటికీ దాన్ని వినియోగంలోకి రాలేదు దానికి కాంట్రాక్ట్ బిల్లు రాలేదు అని దానిని సిమెంట్ గోదాం గా మారుస్తారా..బిల్లు లు రాకుంటే వారు నిర్మాణం చేసిన దానిని కబ్జా చేసుకుంటారా. గుత్తేదార్ నీకు చట్టం ఎందుకు అతడిని వెనుక ఏసుకుని వస్తున్నావు మరి చిన్న కాంట్రాక్టర్ లు ఎంతో మందికి బిల్లు లు రాలేదు వారి గూర్చి ఎందుకు ఆలోచిస్తలేవు. యావర్ రోడ్ పై అక్రమ నిర్మాణాలు అనుమతులకు బిన్నంగా ఉన్న నిర్మాణాలు తొలగించాలని కలెక్టర్ కు వినతి ఇచ్చిన. ప్రజాస్వామ్య వ్యవస్థలో నా వంతు బాధ్యత నిర్వర్తించాలి. సీఎం కు వినతి పత్రం ఇస్తే వెంటనే కలెక్టర్ గారు 100 కోట్లు నిధులు కేటాయించాలని ఇవేదిక ఇచ్చారు. జగిత్యాల పట్టణం లో త్రాగు నీటి కోసం 2004 లో ఉమ్మడి రాష్ట్రం లో జగిత్యాల ప్రజలకు 25 కోట్ల తో త్రాగు నీటి సరఫరా విషయంలో ప్రభుత్వం నిధులు మంజూరు చూపించిన. కేసీఆర్ వంతెన నిర్మాణానికి 70 కోట్లు ఇచ్చారు. 5 సంవత్సరాల కాలంలో మున్సిపల్ నీ భ్రస్టు పట్టించాడు. ఉమ్మడి రాష్ట్ర లో జె ఎన్ టీ యు నీ జగిత్యాల లో పెట్టించిన. వ్యవసాయ క్షేత్ర కళాశాల, న్యాక్ సెంటర్ ఇలా చాలా అభివృద్ధి కార్యక్రమము చేశాము. 200 రూపాయలకు నల్ల కనెక్షన్ పెట్టించిన రాష్ట్రం లో ఎక్కడ లేదు. మార్కెట్ ను గోదాం గా మారుస్తారా జిల్లా అధికారులు ఏం చేస్తున్నారు మున్సిపల్ కమిషనర్ ఎం చేస్తుంది. కాంగ్రెస్ జండా మోసిన వారికి టికెట్ రావాలి..తినే కాడి కంచం ఎత్తుకెళ్లినట్లు మా కాంగ్రెస్ కార్యకర్తల శ్రమను దోచుకుంటున్నారు. నేను అడ్డుకుంటున్న అని చెబుతున్నావు నువ్వు మీది మీది పాలిష్ లు చేయకు. మున్సిపల్ లో జరుగుతూ అవినీతి మేము పట్టించినాము అని అన్నారు.

# బీఆరెస్ పార్టీలోకి కాంగ్రెస్ నాయకుల చేరికలు...



**చేవెళ్ల,జనవరి 28 (ప్రజాదర్బార్):**

చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు ఊరెళ్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం. లక్ష్మయ్య, ఎం. రామచంద్రయ్య, ఎం. రాములు గురువారం బీఆరెస్ పార్టీలో చేరారు. చేవెళ్లలోని అట్లాస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో బీఆరెస్ నేత పట్లొల్ల కార్తీక్ రెడ్డి గారి సమక్షంలో వీరు అధికారికంగా పార్టీలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా పట్లొల్ల కార్తీక్ రెడ్డి నూతనంగా చేరిన నాయకులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆరెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఊరెళ్ల వార్డుకు చెందిన బీఆరెస్ అభ్యర్థులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం కప్-2026 ఏర్పాట్లపై అధికారుల సమీక్ష



**చేవెళ్ల,జనవరి 28 (ప్రజాదర్బార్):**

రానున్న సీఎం కప్2026 నిర్వహణకు సంబంధించి సన్నాహక సమావేశం సోమవారం చేవెళ్ల మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో నిర్వహించారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి, స్థానిక ఎస్ఐ, పీడీ, పీఈటీలు పాల్గొన్నారు. సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, క్రీడా మైదానాల సిద్ధత, భద్రతా చర్యలు, విద్యార్థులు మరియు క్రీడాకారుల పాల్గొనడం వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. అన్ని శాఖల సమన్వయంతో పోటీలను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. క్రీడల ద్వారా యువతలో శారీరక దృఢత్వం, క్రీడాస్ఫూర్తి పెంపొందుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. సీఎం కప్2026ను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా మూడు నామినేషన్లు



**ఆమనగల్ ప్రతినిధి జనవరి 28 ప్రజా దర్బార్**

పట్టణ మున్సిపాలిటీలో ఈరోజు నామినేషన్లు దాఖలు చేసే రోజున ఆమనగల్ కు చెందినటువంటి 12వ వార్డుకు అప్పం శీను ఆరవ వార్డు వార్డుకు ప త్య నాయక్ ఎనిమిదో వార్డుకు యనమల రమేష్ ఎన్నికల అధికారులకు నామినేషన్ దాఖలు చేశారు ఎంతో ప్రతిష్టపఖంగా ఆమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ జర్నల్ కావడం వలన ఎంతో రసవత్రంగా కొనసాగుతున్న జనరల్ గా ఉన్నటువంటి వార్డులలో రాజకీయ నాయకులు ప్రచార ఓరు సాగిస్తూ సాగిస్తూ టిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ అభ్యర్థులు సెలెక్ట్ చేసే పనిలో నిమగ్నులై ఉన్నారు ఎవరికి వివరిస్తుందో కానీ ఈ మున్సిపల్ ఎన్నికల్లో రెబల్స్ అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులు ఎక్కువ పోటీలో ఉండే ఆస్కారం ఎక్కువగా ఉన్నది పనిచేసే అభ్యర్థులకు ఓటు వేసే ఆలోచనలో మెండుగా స్థానిక ఓటర్లు ఆలోచనలో ఉన్నారు గతంలో పదవులు ఇచ్చినను ఆమనగలు అభివృద్ధికి ప్రజలకు ఇలాంటి సౌకర్యాలు కల్పించలేదని సమస్యలు పరిష్కరించలేదని ఎన్నో సమస్యలతో ప్రజలు పార్టీల అభ్యర్థులకే కాకుండా స్వతంత్రంగా





పనులు స్థానికంగా ఉండే అభ్యర్థులకే ఎక్కువ మొగ్గు చూపే చూపే ఆస్కారం ఉన్నది వ్యాపార రీత్యా జీవనోపాధికి గతంలో ఎన్నికల్లో ఎన్నో వాగ్దానాలు చేసినటువంటి నాయకులు వాగ్దానాలు పక్కన పెట్టి కాలయాపన చేసి ప్రజల సమస్యలు పరిష్కరించలేదని పట్ట నగర ఓటర్లు ఎవరికి మొగ్గు చూపుతారు వేచి చూడాల్సిందే అభివృద్ధిక అప్పటి అవసరాలకు మద్యానిక ఇలాంటి వాటికి లొంగుతారో ప్రజల్లో నాయకుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాయి

# 29 నుండి సీఎం కప్ సెలక్షన్స్

**పాలకీడు, ప్రజాదర్బార్ జనవరి:**

28 పాలకీడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ 2025 - 26 క్రీడా పోటీలకు సంబంధించి మండల స్థాయి సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు సీఎం కప్ 2025-26 పాలకీడు మండల కన్వీనర్, మండల ఎంపీడీవో జి. లక్ష్మి, , సీఎం కప్ సభ్యుడు, మండల విద్యాధికారి ఈ. కాటయ్య ఒక ప్రకటనలో తెలిపారు,ఈనెల 29న మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్, ఫుట్ బాల్ క్రీడల సెలక్షన్స్. అలాగే 31న ఖో-ఖో, యోగ, అథ్లెటిక్స్ క్రీడల సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు,ఎంపికైన క్రీడాకారులు హుజూర్నగర్ నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు,గ్రామ పంచాయతీ స్థాయిలో సీఎం కప్ 2025 - 26 వెబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులకే ఈ సెలక్షన్స్ లో పాల్గొనే అర్హత ఉంటుందని అన్నారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం



**జనవరి28(ప్రజాదర్బార్)**

అభివృద్ధనేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని,రాబోవు మున్సిపల్ ఎన్నికల లో అన్ని వార్డులలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి, మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగిరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ముఖ్య అతిథిగా జూపల్లి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు. రాబోవు మున్సిపాలిటీ ఎన్నికల లో బాగంగా కాంగ్రెస్ అభ్యర్థులకు,పార్టీ కార్యకర్తలకు దిశ,నిర్దేశాలు చేశారు. మున్సిపాలిటీ లోని 22 వార్డులలో పోటీ చేస్తున్న అభ్యర్థులను బారి మెజారిటీ తో గెలిపించి మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని,వార్డు సమస్యల పరిష్కారం కోసం కష్టపడే వారికే వార్డు అభ్యర్థులను కౌన్సిలర్లగా గెలిపించాలని, ప్రజలకు కూడా ఇదే మంచి అవకాశం అని, నీతి,నిజాయితీ,నిబద్ధత కలిగిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలనిబాయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని,ప్రజల సంక్షేమ కార్యక్రమాలకే పార్టీ అదిక ప్రాధాన్యత ఇస్తుందని,ప్రజలలో మమేకమైనవారినే ప్రజానాయకులుగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ రెడ్డి, కోర్ కమిటీ సభ్యులు,వార్డుకౌన్సిలర్ ఆశావహులు, మద్దతు దారులు పాల్గొన్నారు.

# అన్ని వార్డుల్లో సీపీఐ పోటీ

**రామకృష్ణాపూర్, జనవరి 28 (ప్రజాదర్బార్)**

రామకృష్ణాపూర్ సీపీఐ పార్టీ కార్యాలయంలో బుధవారం పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో పొత్తు ఉన్నప్పటికీ, స్థానిక ఎన్నికల్లో మిత్రధర్మాన్ని తప్పనిసరిగా పాటించాలని వారు సూచించారు. మిత్రధర్మాన్ని విస్మరిస్తే, సెక్యులర్ పార్టీలతో కలిసి ముందుకు వ్లెందుకు సీపీఐ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల నుంచి సీపీఐ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాలని పిలుపునిచ్చారు. గతంలో ఈ ప్రాంత ప్రజలు సీపీఐ పార్టీకి ఆదరణ చూపి అన్ని ఎన్నికల్లో గెలిపించారని గుర్తుచేశారు. ఈ ఎన్నికల్లో కూడా ప్రజలు సీపీఐ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించిసీపీఐ సత్తా ఏమిటో మరోసారి చాటాలని కోరారు.

# ప్రతిభ యూత్ నూతన అధ్యక్షుడిగా బోడ కళ్యాణ్ ఎన్నిక



**నాగారం, ప్రజాదర్బార్: (జనవరి 28)**

మండల పరిధిలోని ఈటూరు గ్రామం ప్రతిభ యూత్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా బోడ కళ్యాణ్ ఎన్నికయ్యారు. బుధవారం పూలే అంబేద్కర్ అధ్యయన కేంద్రంలో జరిగిన యూత్ సర్వ సభ్య సమావేశంలో అయన ఎన్నికయ్యారు. ఆయనతో పాటు గౌరవ అధ్యక్షులుగా బోడ నాగన్న,ఉపాధ్యక్షులుగా పేరాల దయానంద్, ప్రధాన కార్యదర్శిగా వంగూరి వంశీ,కోశాధికారిగా బోడ దిలీప్,సహాయ కార్యదర్శిగా పేరాల రాకేష్, సాంస్కృతిక కార్యదర్శిగా బోడ మధు,క్రీడల కార్యదర్శిగా పేరాల సుభాష్ మొత్తం ఎనిమిది మందితో నూతన కార్యవర్గం ఏర్పడింది. ఈ కమిటీని తాజా మాజీ అధ్యక్షులు పేరాల గోపి ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బోడ కళ్యాణ్ మాట్లాడుతూ గ్రామాల్లో మూఢ నమ్మకాల పట్ల అవగాహనా సేవ శిబిరాలు మరియు శాస్త్రీయ విద్య విధానం కొరకై మా ప్రతిభ యూత్ ప్రయాణం ఉంటుందని అన్నారు. పూలే అంబేద్కర్, భగత్ సింగ్ లాంటి ఎందరో మహనీయుల జీవిత చరిత్రలని ప్రజలకి, విద్యార్థులకి చెప్పటం వారి ఆశయ సాధనకి కృషి చేయటమే మా లక్ష్యం అని ప్రతిభ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలియజేశారు.

# నామినేషన్ సెంటర్ వద్ద పటిష్ట బందోబస్తు



**శామీర్ పేట,జనవరి28(ప్రజాదర్బార్):** ఎన్నికల నేపథ్యంలో బుధవారం మల్కాజ్గిరి మూడుచింతలపల్లి మున్సిపల్ డిసిపి శ్రీధర్ ఇతర అధికారులతో కలిసి మూడుచింతలపల్లి లోని నామినేషన్ సెంటర్ జిల్లా పరిషత్ స్కూల్ లో పరిశీలించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాంబినేషన్ సెంటర్ ల వద్ద ఎన్నికల నియమావళి ప్రకారం నడుచుకోవాలని నామినేషన్ వేసే వారికి లోపలికి అనుమతించాలన్నారు. ప్రతి చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల సంఘం ఆదేశాలను తప్పక పాటించాలని ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల తరఫున నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో జవహర్ నగర్ ఏసీబీ చక్రపాణి, సిఐ శ్రీనాథ్, కమిషనర్ పవన్ కుమార్, డిఐ రాజు,ఎస్ ఐ లు సోమిరెడ్డి,శశి వర్ధన్,రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ 65వ వార్షికోత్సవం



**కుల్కచర్ల,జనవరి 28(పరిగి, ప్రజాదర్బార్)**

ఆధ్యాత్మిక తోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ముజాహిద్ పూర్ సర్పంచ్ చంద్రభూపాల్,కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు అన్నారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ 65వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పల్లకి ఊరేగింపు కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చంద్రభూపాల్,కుల్కచర్ల ఎఎంసి చైర్మన్ బిఎస్ ఆంజనేయులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు,మహిళలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీనియర్ సీజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**అల్వాల్, జనవరి 28 (ప్రజాదర్బార్):**

అల్వాల్ సర్కిల్ గోపాల్ నగర్లో బుధవారం అల్వాల్ సీనియర్ సీజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి చెందిన మెడికల్ టీం, డాక్టర్ సిఫారి, ఓజోన్ హాస్పిటల్ వైద్య సిబ్బంది ఈ శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం గోపాల్ నగర్‌లో రెండవసారి నిర్వహించబడిందని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు రాజ సింహారెడ్డి, పద్మాచారి, బిక్షపతి రామచంద్రయ్య, సౌందరేశ్వర్ (ప్రెసిడెంట్), పెద్ది రమేష్, వైద్య సిబ్బంది, స్థానిక బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ నామినేషన్ కేంద్రాలను పరిశీలన

**ప్రతినిధి జనవరి 28 (ప్రజాదర్బార్)**

మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్లు ప్రారంభమైన నేపథ్యంలో కోరుట్ల,రాయికల్ పట్టణాల్లో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ నామినేషన్ స్వీకరణ కేంద్రాలను, పలు పోలింగ్ కేంద్రాల ను అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి పరిశీలించారు. అక్కడ కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియ, నిర్వహణ తీరు, భద్రతా ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని అన్నారు.

# శుభకార్యాలలో పాల్గొన్న సరళ శ్రీనివాస్ రెడ్డి



**తాండూర్ జనవరి 28 (ప్రజా దర్బార్)**

ఆత్మీయులు,సన్నిహితుల ఆహ్వానం మేరకు తాండూరు పట్టణంలో జరిగిన పలు శుభ కార్యక్రమాలలో ఆర్ బి ఓఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి హాజరై ఆశీర్వదించి శుభాభివందనములు తెలిపారు.

Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad-39
Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com